11-3Pg1exHMNWJQE.qxd:11-3Pg1exHMNWJQE.qxd 01/01/01 9:32 AM Page 1

వసంత్ ... 
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 38 పేజీలు: 12 వెల: 6.50

సిరియాలో ముదిరిన అంతర్యుద్ధం

9లో

లలిత్ మోడీకి వనౌతు పౌరసత్వం రద్దు

# ఫిర్యాదులు రాని పాలన

## ప్రభుత్వ సేవల్లో 100% నాణ్యత కనిపించాలి

## అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

## ప్రతివారం నాలుగు శాఖల చొప్పున సమీక్ష: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మార్చి 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికా రులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షిం చారు. ప్రతివారం నాలుగుశాఖలపై సమీక్ష చేస్తా మని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాల యాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సిఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సె లింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచా లని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని ఆదేశాలు ఇచ్చారు. కరెప్షన్‌అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు.

**మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలు**

ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతం మంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్‌లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసు కుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా.. దీన్ని మరింత మెరుగుపరుచు కోవాలి సిఎం సూచించారు.

గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సుల భంగా ఉపయోగించుకునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వాట్సాప్ ద్వారా తమకు కావాల్సిన సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు. దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నె న్స్‌ను విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్‌గవర్నెన్స్‌ను పెద్దఎత్తున ఉపయో >>2



రాజధాని అమరావతిలో భూకేటాయింపుల అంశంపై మంత్రుల కమిటీ సమావేశ దృశ్యం

# అమరావతి అభివృద్ధి సిఆర్‌డిఏ బాధ్యత

## వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ భేటీ

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల అంశంపై మంత్రుల కమిటీ సమావేశమైంది. పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రిపొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, టీజీ భరత్‌లు హాజరయ్యారు. గతంలో రాజధానిలో స్థలాలు కావాలని 130 సంస్థలు సంప్రదించాయి. ఆ సంస్థల్లో 31 సంస్థ లకు యథావిధిగా స్థలాలు కేటాయించేందుకు మంత్రివర్గం నిర్ణయించింది. 16 సంస్థలకు వేరే ప్రాంతాల్లో భూ కేటాయింపులు చేస్తూ అలాగే వారు కోరినంత కాకుండా కొంతమేర కుదిస్తున్నా మనిఅన్నారు. మరో 2సంస్థలకు ఇతర ప్రాంతాల్లో భూ కేటాయింపు చేయాలని మంత్రులు నిర్ణయించారు. గత టిడిపి ప్రభుత్వం >>2

# సముద్ర ఆధారిత పర్యాటకం

## • బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు కేంద్రం అనుకూలం • 25 థీమాటెక్ సర్క్యూట్‌ల ఏర్పాటు • వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి కూడా చర్యలు: మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర తీర ప్రాంతంలో సముద్ర ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎపి టూరిజంశాఖా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ చాలా పెద్దఎత్తున చేపట్టేందుకు ప్రభుత్వం అందుకు అవసరమైన వనరులను గుర్తించడం జరిగిందన్నారు. ప్రధానంగా సముద్ర ఆధారిత పర్యాటకం యొక్క అభివృద్ధికి ప్రభుత్వం సవివరమైన బృహత్తర ప్రణాళికను రూపొందిస్తున్న దన్నారు. బీచ్‌లు, క్రూజింగ్ బోటింగ్, ఫిషింగ్, సర్ఫింగ్ మరియు పాడిల్ బోర్డింగ్, వాటర్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ మొదలైన వాటి అభివృద్ధి ఇందులో చేరి ఉంటుంది. టూరిజం పాలసీ 2024 -29 తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

టూరిజం సెక్టార్‌కు ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుంద న్నారు. దానిప్రకారం రాష్ట్రంలో 7యాంకర్ హబ్స్, 25 థీమాటిక్ సర్క్యూట్‌లను గుర్తించామన్నారు. అందులో బీచ్ సర్క్యూట్‌లు 5 వున్నాయన్నారు. అవి విశాఖపట్టణం, శ్రీకాకుళం, కాకినాడ, నెల్లూరు, మచిలీపట్నం. ఈ 5 ప్రాంతాలను తీర ప్రాంత పర్యాటక అభివృద్ధి క్రింద తీసుకురావడా నికి ప్రయత్నం చేస్తున్నాం. రివర్ క్రూయిజ్ సర్క్యూట్ క్రింద 4 ప్రాంతాలను సెలెక్ట్ చేశాం. గోదావరి, కృష్ణా, కోనసీమ, బ్యాక్ వాటర్. ఈ రకంగా సముద్ర తీర, నదీ తీర ప్రాంతం వీటన్నిం టిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం. జర్మనీ పర్యటనలో యూరోపి యన్‌లు బీచ్ టూరిజం, వెల్ నెస్ టూరిజంను ఇష్టపడుతున్నారని గుర్తించాను. సంబంధిత పర్యాటకంలో పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలో 974 కి.మీల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, సంబంధిత ప్రాంతాన్ని తాము పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించాను. వెల్ నెస్ టూరిజం డెవలప్ మెంట్‌ను కూడా తాము అభివృద్ధి చేస్తామని చెప్పాను.

ఈ విషయంలో పెట్టుబడులకు ముందుకు వస్తే ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సంపూర్ణ సహకారం అందిస్తారని చెప్పాను. రాబోయే రోజుల్లో నాలుగు సీ సర్క్యూట్ లు అభివృద్ధి చేస్తాం. ఆ పక్కనే యోగా, ఆయుర్వేద తదితర వెల్ నెస్ సెంటర్లు, టూరిజం అట్రా క్షన్స్ అభివృద్ధి చేస్తాం. బీచ్ రిసార్ట్స్ తో పాటు బీచ్ వాలీబాల్ తదితర బీచ్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తాం. పరిశుభ్రతకు పెద్దపీట వేసేందుకు ప్రాధాన్యం ఇస్తాం. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం కుంటుపడిపోయింది. పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నాం.

రాబోయే నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కోరిన విధంగా రాష్ట్రంలో 50,000 గదులను అందుబాటులోకి తీసుకువస్తాం. రాష్ట్రా నికి గొప్ప తీర ప్రాంతంఉంది. అందులో భాగంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు అత్యధిక తీర ప్రాంతం ఉంది. ఆ తర్వాత నెల్లూరు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత తూర్పుగోదావరి జిల్లాకు ఉంది. ఈ ప్రాంతాల్లో సముద్ర ఆధారిత పర్యాటక అభి వృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టేందుకు అవ కాశం ఉంది. అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ దుర్మార్గపు విధానాల అవశేషాలతో పర్యాటక రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది, స్పీకర్ అయ్యన పాత్రుడు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు చెప్పినట్లుగా కోస్టల్ రెగ్యు >>2

# పాఠశాల స్థాయిలో సెమిస్టర్ విధానం

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పాఠశాల విద్యా స్థాయిలో సెమిస్టర్ విధానం అమలులోకి తీసుకుని వచ్చింది.ఆ మేరకు విద్యా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యా ర్థులకు పుస్తకాల సంచి బరువును తగ్గించేందుకు విద్యాశాఖ సెమిస్టర్ విధానాన్ని తీసుకొచ్చింది, ఇకపై 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సెమి స్టర్ల వారీగా టెక్స్ట్‌బుక్స్ అందించనుంది. మొదటి సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను జూన్‌లో బడులు తెరిచిన సమయంలో ఇవ్వనున్నారు. ఆ తర్వాత రెండో సెమిస్టర్‌వి అందజేస్తారు. ఒకటి నుంచి రెండో తరగతి వరకు రెండు చొప్పున పుస్తకాలే ఉంటాయి. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్‌లు కలిపి ఆరు ఉండగా వాటిని రెండు చేశారు. తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ టెక్స్ట్‌బుక్స్ కలిపి ఒకే పుస్తకంగా వీటికి సంబంధించిన వర్క్‌బుక్‌లు మరొకటి ఉంటాయి. వీటిని రెండు సెమిస్టర్లుగా విద్యార్థులకు అందిస్తారు. మూడు, నాలుగు, ఐదుతరగతులకు నాలుగు పాఠ్య >>2

# 18 నుంచి 3 రోజులు ఎమ్మెల్యేల క్రీడా పోటీలు

**సచివాలయం,మార్చి 10,ప్రభాతవార్త :** బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులకు మార్చి 18,19,20 తేదీల్లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, పాత సాంప్రదాయాన్ని పునరుద్ధరించడం పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పట్ల క్రీడా మంత్రి, డిప్యూటీస్పీకర్ రఘురామ కృష్ణరాజు, మంత్రులు ఎమ్మెల్యేలతో సీ ్రకర్ అయ్యన ్న పాత్రుడు అసెంబ్లీల్లో సమావేశం ఏర్పాటు చేసి పలుసూచనలు చేశారు. రాజకీయ నాయకు లకూ రిలీఫ్‌ఉండే విధంగా పురుష ఎమ్మెల్యే లకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి వాటిలోపోటీలు, మహిళా ఎమ్మెల్యేకు బ్యాడ్మిం టన్, త్రోబాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వందమీటర్లు పరుగుపందెం వంటివి పాటలు, నాటకాలు, సి ్కట్లు, నృత్యం, సోలో అభి నయం తదితర సాంస ్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. 20న రాత్రి సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో బహుమతి ప్రధానో త్సవం ఉంటుందన్నారు.

# పోసాని క్వాష్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ చలనచిత్ర, బుల్లితెర, నాటక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు పోసాని కృష్ణమురళి ఒక కేసులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసు విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నమోదైన కేసులో పిటి వారెంట్ అమలు చేసామని రాష్ట్రప్రభుత్వం న్యాయస్థానానికి వివరించింది. దీంతో ఈ కేసు క్వాష్ చేయా లన్న పోసాని కృష్ణమురళి పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది . హైకోర్టు ఇక విజయనగరం, గుంటూరు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీ సులు నమోదు చేసిన కేసుల్లో 34 బిఎన్ఎస్ ప్రకారం నోటీసు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు విశాఖలో నమోదైన కేసు క్వాష్ చేయాలన్న పోసాని కృష్ణమురళి పిటిషన్‌పై విచా >>2

# కొల్లేరులో కాంటూరు సరిహద్దుల గుర్తింపు

**విజయవాడ మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు అభయారణ్యం పరిధిలో కాంటూరు సరి హద్దులను గుర్తించి ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని అటవీశాఖ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ నాయక్ తెలిపారు. కొల్లేరు అభయారణ్యాన్ని సర్వే చేసి సరిహద్దు లను గుర్తిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. అటవీశాఖ అధికారులతో కలిసి ఆయన కొల్లేరు పరిధిలోని గ్రామాల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం పరిధిలో 18వేల ఎకరాల్లో అక్రమంగా తవ్విన చేపల చెరువులకు గండ్లు పెట్టే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ భూమిలోని 10వేల ఎకరాల్లోని చెరువులకు గండ్లు కొట్టామని తెలిపారు. మిగతా వాటికీ గండ్లు కొడతామన్నారు. పిసి >>2

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

## రాష్ట్ర హోంమంత్రి అనిత హెచ్చరిక

**నక్కపల్లి, మార్చి 10,ప్రభాతవార్త:** మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి వెంటనే కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర హోం, విప త్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవ వారోత్సవాల్లో భాగంగా నక్కపల్లిలో జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, ఎస్‌బిడిఎస్‌పి అప్పా రావు పర్యవేక్షణలోలో సీఐ కే. కుమార్ స్వామి సారాథ్యంలో పోలీస్‌శాఖ ఏర్పాటుచేసిన మహిళ లకు మెగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన డానికి వచ్చిన హోం మంత్రి అనిత, విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీతుహిన్ సిన్హాలకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగానక్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి జూనియర్ కళాశాల వరకు ర్యాలీ హోం మంత్రి జండా ఊపి ప్రారంభించారు . అక్కడ నుంచి జూనియర్ కళాశాల వరకు హోం మంత్రి వంగలపూడి అనిత నడిచారు. జిల్లా లో మహిళలకు అవగాహన కల్పించుటకుగాను ప్రచార రథం ప్రారంభించి, 39 శక్తి వాహ నాలు, 11 డ్రోన్లను పోలీస్ శాఖ వారికి అందిం చారు. ఈ కార్యక్రమంలో మంత్రిఅనిత మాట్లా డుతూ మహిళల రక్షణ కొరకు ప్రభుత్వం శక్తి యాప్ ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు, ఆడపిల్లలు 112 ఫోన్ చేసి పోలీసు వారి సహాయాన్ని పొందువచ్చునని తెలిపారు. శక్తి టీములు పట్టణాల్లో ఐదు నుండి పది నిమి షాలలో, గ్రామీణ ప్రాంతంలో 10 నుండి 15 నిమిషాలలో ఫోన్ వచ్చిన ప్రాంతానికి చేరుకొని సహాయం అందిస్తాయని చెప్పారు. ఆడ పిల్లలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటు వంటి కేసులపై విచారణ వేగవంతం చేసి మూడు నెలల లోపునే శిక్ష పడేలా >>2

# ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

## టిడిపి నుంచి ముగ్గురు, బిజెపి నుంచి సోము వీర్రాజు



బీద రవిచంద్ర



కావలి గ్రీష్మ



బిటి నాయుడు



సోము వీర్రాజు (బిజెపి)

**విజయవాడ మార్చి 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటిం చబడిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన ముగ్గురుట టిడిపి అభ్యర్థులు, ఒక బిజెపి అభ్యర్థి చివరి రోజైన సోమవారం నామి నేషన్లు దాఖలు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిలోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేసారు. టిడిపికి చెందిన ముగ్గురు అభ్యర్థులు, బీజేపికి చెందిన సోము వీర్రాజు అభ్యర్థి నేడు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టిడిపికి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేసారు. అనంతరం బిజెపికి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు.

ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామి నేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణ ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయిం చారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్ర >>2

# 'మోడల్ టౌన్'గా తిరుమల అభివృద్ధి



## కొండపై గోవింద నామస్మరణే వినిపించాలి

## వారసత్వ పరిరక్షణపై దృష్టి

**తిరుమల,మార్చి 10 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను 'మోడల్ టౌన్'గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించేందుకు 'తిరుమల విజన్ -2047' టిటిడి అమలుచేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 'స్వర్ణాంధ్ర విజన్-2047'కి అనుగుణంగా పుణ్యక్షేత్రం తిరుమలను అన్ని విధాలా మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు అమలుచేయనున్నారు. ఇప్పటికే కొండపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించ కూడదని ఆదేశాలిచ్చారు. అంతేగాక రాజకీయనాయకు లకు ప్రత్యేక ప్రోటోకాల్, హంగు ఆర్భాటం ఉండకూ డదని, తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ఇప్పటికే స్పష్టంగా తెలిపారు.

తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని చంద్రబాబు తెలియజేశారు. తిరుమల ఆధ్యాత్మికం,పవిత్రత, సాంస్కృ తిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు,వసతి, దర్శనాలను మెరుగుపరచాలని ముఖ్య మంత్రి టిటిడికి పిలుపునిచ్చారు. ఇదే లక్ష్యాలను అమలు చేయడానికి గతనెలలో కొలువైన టిటిడి ధర్మ కర్తల మండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ >>2

# వల్లభనేని బెయిలు విచారణ వాయిదా

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్‌సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉంటున్న బ్యారక్ మార్చాలని దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం న్యాయ స్థానం విచారణజరిపింది. దీనిపై ఇరువైపుల వాదో పవాదనలు జరిగాయి. ఇతర ఖైదీలు ఉంటున్న బ్యారక్‌లోకి వంశీని మార్చడం కుదరదని జైలు అధికారులు చెప్పారు. భద్రత రీత్యా బ్యారక్ మార్చలేమని కోర్టుకు తేల్చి చెప్పారు. అయితే మెత్తటి దిండు, దుప్పటి కావాలని వంశీ కోరారు. ఆ కోరికను జైలు అధికారులు అంగీకరిం చారు. ఇదే సమయంలో వంశీ బెయిల్ >>2

11-3pg2exHMNWJQE.qxd:11-3pg2exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1





సోమవారం హర్యానాలోని హిస్సార్‌లో గురు జంభేశ్వర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# త్వరలో ఆర్యవైశ్య, క్షత్రియ, కమ్మ, రెడ్డి సహకార క్రెడిట్ సొసైటీలు

## అసెంబ్లీలో వెల్లడించిన బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలే శ్వాస... వారి సంక్షేమమే ధ్యాస... వారి అభివృద్ధే ఆశ.. ఇదే చంద్రబాబునాయుడు అభిలాష అని రాష్ట్ర బీసీ, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. సోమవారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి సవిత మాట్లాడారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వమన్నారు. బీసీల అభివృద్ధికి కోసం గతంలో ఎన్నడూలేనంతగా ప్రస్తుత బడ్జెట్ లో అత్యధికంగా రూ.33,878.45 కోట్ల నిధులు కేటాయించినందుకు సిఎం చంద్రబాబునాయుడికి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. చేపలు ఇవ్వడం కాదు.. చేపలు ఎలా పట్టాలో నేర్పాలన్నది సిఎం చంద్రబాబునాయుడు ఉద్దేశమన్నారు.బిసి కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. స్వయం ఉపాధి పథకాల అమలు చేస్తున్నామన్నారు. మినీ డెయిరీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓబీఎంఎంఎస్ ద్వారా మేదర, కుమ్మరి/శాలివాహన కుల వృత్తులకు చెందిన వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సముద్రంలో చేపల వేట విరామ సమయంలో రూ.20, 000 లు ఆర్థిక సహాయం అందజేయబోతున్నామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.బీసీలకు టీడీపీతోనే రాజకీయ ప్రాధాన్యం... సమాజానికి బీసీలు వెన్నెముకలాంటి వారని సిఎం చంద్రబాబునాయుడు భావన అని అన్నారు. వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ, పెద్దపీట వేస్తున్నారన్నారు. తన కేబినెట్ 8 మంది బీసీలను మంత్రులుగా నియమించారన్నారు. సీఎస్ సహా పలు కీలక పోస్టుల్లోనూ బీసీలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు సిఫార్సు చేశామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీ బిడ్డల విద్యకు ప్రాధాన్యంబీసీ బిడ్డల విద్య కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి సన్న బియ్యం వినియోగించనున్నామన్నారు. బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది 25 ఎంజేపీ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఎంజేపీ స్కూల్లో విద్యనందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన డైట్ ఛార్జీలను (రూ.76.38 కోట్లను) మా ప్రభుత్వం చెల్లించింది. వసతి గృహాల్లో ఎఫ్.ఆర్.ఎస్.(ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టామన్నారు.

# ఫిర్యాదులు రాని పాలన

>> గింపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 3508 చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

**చెత్త సేకరణపై దృష్టిపెట్టాలి**

అదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశంపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

**నేడు పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్‌కు హాజరు కానున్న చంద్రబాబు**

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్మెంట్ అనే వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. ఎస్ ఆర్ఎం యూనివర్సిటీలో ఉదయం 10 గంటల నుంచి ఈ వర్క్‌షాప్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సాయంత్రం 4.30 గంటలకు హాజరవుతారు. ఏపీ ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పాపులేషన్ మేనేజ్మెంట్‌పై అంతర్జాతీయ, జాతీయ నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో భాగస్వాములవుతారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్మించిన సీవీ.రామన్ బ్లాక్, గంగ హాస్టల్ భవనాలను ప్రారంభిస్తారు.

# పాఠశాల స్థాయిలో సెమిస్టర్ విధానం

>> పుస్తకాల చొప్పున ఉంటాయి. తెలుగు, ఇంగ్లీష్ కలిపి ఒకటి. గణితం, ఈవీఎస్ మరొకటి. వీటి వర్క్‌బుక్‌లను మరో రెండుగా తీసుకొచ్చారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ ఒకే పుస్తకంగా ఉంటాయి. మిగతావి విడివిడిగా ఇస్తారు. సెమిస్టర్ పాఠాలే ఉన్నందున పుస్తకాల సైజు బాగా తగ్గింది. ఉన్నత తరగతుల్లో భాష పుస్తకాలన్నీ ఒకే పుస్తకంగా ఉండటంతో బరువు చాలావరకు తగ్గింది. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాలతో అధికారులు సెమిస్టర్ విధానాన్ని తీసుకొచ్చారు.ఏపీ మోడల్ విద్యను ప్రవేశపెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పిల్లల ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకొస్తోంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో రాజకీయ నాయకులు, ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు లేకుండా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయుల బదిలీలకు చట్టం తీసుకొస్తోంది. ఉపాధ్యాయుల సర్వీసు వివరాలను ఆన్‌లైన్ చేసింది. దీనిపై అభ్యంతరాలను స్వీకరిస్తూ తుది సీనియారిటీ జాబితాను రూపొందించనుంది. భవిష్యత్‌లో పదోన్నతులు, బదిలీలకు ఇదే ప్రామాణికంగా ఉంటుంది. ఉన్నత పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో 10,000ల వరకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయనుంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో వచ్చే ఏడాది నుంచి ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను తీసుకొస్తోంది. విద్యార్థులు అటు ఇంజినీరింగ్ ఇటు వైద్య విద్యకు అర్హత సాధించేలా ఎంబైపీసీని ప్రవేశ పెట్టబోతోంది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

# పోసాని క్వాష్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

>> రణ వచ్చే వారానికి వాయిదా వేసింది హైకోర్టు. కాగా పోసాని కృష్ణ మురళి కడప మొబైల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం వదితమే. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ పోసానిపై నమోదైన కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది కోర్టు. పోసానిపై ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో గత నెల 24వ తేదీన కేసు నమోదు కాగా ఈ కేసులో గత నెల 28వ తేదీన ఓబువారిపల్లె పోలీసులు పోసాని కృష్ణమురళి ని అరెస్టు చేశారు. 29న రైల్వే కోడూరు హాజరుపర్చగా పోసానికి 14 రోజుల రిమాండ్ విధించింది కోర్ట్ల అయితే కడప మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసినా మిగతా కేసుల్లో బెయిల్ రాకపోవడంతో ఆయన జైలులోనే ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఇక పోసాని బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు కర్నూలు జేఎఫ్‌సీఎం కోర్టు విచారణ చేపట్టనుంది. మరోవైపు పోసాని కస్టడీ పిటిషన్‌పై ఇప్పటికే తీర్పు రిజర్వు చేసింది కోర్టు. ఏపీసీఎం చంద్రబాబు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను గతంలో దూషించారనే ఫిర్యాదు మేరకు ఆదోని త్రీ టౌన్ లో కేసు నమోదు అయిన విషయ విదితమే కాగా పోసానిని అరెస్ట్ చేసి విచారించిన తర్వాత కోర్టులో ప్రవేశపెట్టి ఆ తర్వాత కర్నూలు జైలుకు తరలించారు.

# కాంటూరు సరిహద్దుల గుర్తింపు

>> సిఎఫ్ వెంట రాజమహేంద్రవరం చీఫ్ కన్జర్వేటర్ మూర్తి, అభయారణ్యం డిఎఫ్‌వో విజయ, టెరిటోరియల్ డిఎఫ్‌వో శ్రీశుభమ్, అభయారణ్యం రేంజర్ మోహిని విజయలక్ష్మి, డిఆర్‌వో సోమరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సర్వేబృందం ఏలూరు గ్రామీణ మండలం కలకుర్రు మాధవాపురం, గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, కైకలూరు మండలం పులపర్రు గ్రామాల్లో పర్యటించి కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను పరిశీలించారు. డ్రోన్‌తో సర్వే చేపట్టారు. సరిహద్దుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.



సోమవారం డాక్టర్ నోరీ రచించిన 'మంటాడ టూ మ్యాన్‌హ్యాటన్'ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# కేన్సర్ నిర్మూలనలో డా. నోరి సేవలు అపూర్వం

## 'మంటాడ టు మ్యాన్‌హట్టన్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** జీవనలోతులను అధ్యయనం చేసి, తద్వారా గుర్తించిన సమస్యలు పరిష్కరించే దిశలో తెలుగు విజ్ఞాన వేత్తల ఆలోచన ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅన్నారు. వైద్యరంగంలో తెలుగువారు సాధించిన విజయాలు ముఖ్యంగా క్యాన్సర్ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొనే ఆత్మనిబ్బరాన్ని విశ్వవ్యాప్తంగా ప్రజలకు అందించారన్నారు. విజయవాడలోని ఓ హోటల్‌లో ప్రఖ్యాత క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ నోరీ రచించిన 'మంటాడ టూ మ్యాన్‌హ్యాటన్' పేరుతో రాసుకున్న తన ఆటో బయోగ్రఫీ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ క్యాన్సర్ రంగంలో డాక్టర్ నోరీ చేసిన సేవలు మరపురానివన్నారు. మారుమూల గ్రామమైన మంటాడలో పుట్టి ప్రపంచాన్నే మెప్పించి, ప్రపంచానికే సేవలందించిన దత్తాత్రేయుడు మన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన అదృష్టంతోపైకి రాలేదు. ప్రగాఢమైన సంకల్పంతో అంచంచలమైన విశ్వాసంతో ముందుకెళ్లారు. ఎన్టీఆర్ ఇదే జిల్లాలో సాధారణ కుటుంబంలో పుట్టి ఇలాంటి వ్యక్తి మళ్లీ పుడుతారా అనే స్థాయికి వచ్చారంటే అదొక చరిత్ర. ఒక్కోసారి ఒక్కొక్కరి జీవితంలో మలుపు తిరుగుతుంది..దాన్ని అందిపుచ్చుకుంటే ఏ స్థాయికైనా వెళ్తారు. వైద్య రంగంలో ఎన్నో అవార్డులు పొందారు. 50 ఏళ్ల పాటు క్యాన్సర్ వ్యాధికి సుధీర్ఘంగా సేవలందించారు. మా అత్త బసవతారకం క్యాన్సర్ బారిన పడితే మా కుటుంబం అంతా బాధలో ఉన్నాం. అప్పట్లో దేశంలో రెండు ఆసుపత్రులు మాత్రమే ఉన్నాయి. అప్పటికే అమెరికాలో చికిత్స అందిస్తున్న దత్తాత్రేయుడు వద్దకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. సీఎం భార్యగా డబ్బులు పెట్టుకుని వైద్యం కోసం అమెరికా వచ్చాను, ఇలా ఎంతమందని ఇక్కడికి రాగలగుతారు అని బసవతారకం అన్నారు. ప్రజలకు అవసరమైన ఒక క్యాన్సర్ ఆసుపత్రి పెడితే బాగుంటుందని అన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ దత్తాత్రేయుడితో మాట్లాడి 7 ఎకరాలు భూమి కేటాయించారు. బసవతారకం చనిపోయాక ఆసుపత్రి పనులు నిలిచిపోయాయి. మళ్లీ నేను ముఖ్యమంత్రి అయ్యా పనులు చేపట్టి బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించాం. హైదరాబాద్‌లో ఉన్న ఆసుపత్రి బాగుంది..అమరావతిలో కూడా పెట్టండని దత్తాత్రేయుడు సంకల్పించారు. అమరావతిలో కూడా బసవతారకం ఆసుపత్రికి స్థలం కేటాయించాం. దత్తాత్రేయుడుకు చికిత్స అందించడం వల్ల వచ్చిన అవార్డులు కంటే వైద్యం తీసుకున్న పేషెంట్ల నుంచి వచ్చిన అభినందనలే పెద్ద అవార్డుగా భావిస్తారు అని అన్నారు. క్యాన్సర్ వచ్చిందంటే పేషెంట్లు సగం చనిపోతారు. ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వస్తుంది. క్యాన్సర్‌లో ఇండియా 3వ స్థానంలో ఉంది. దేశంలో ఏటా 13 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా 9 లక్షల మంది వరకు చనిపోతున్నారు. ఏపీలో ఏటా 70 వేలమంది క్యాన్సర్ బారిన పడి 40 వేల మంది చనిపోతున్నారు. అందుకే రెగ్యులర్ స్క్రీనింగ్ పరీక్షలు ఇంటింటికీ వెళ్లి చేస్తున్నాం. దీని కోసం రూ.624 కోట్లు కేటాయించాం. 4.09 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1.49 మందికి పూర్తి చేశాం. ఇందులో 56,851 మంది క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించాం. 2 కోట్ల మందికి బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు టార్గెట్ పెట్టుకోగా ఇప్పటి వరకు 77.53 లక్షల మందికి పరీక్షలు పూర్తి చేశాం. వీరిలో వీరిలో 33 వేల మంది అనుమానితులుగా ఉన్నారు. వ్యాధి నిర్ధారతను ముందుగా తెలుసుకుంటే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు. దత్తాత్రేయుడు వద్దకు ఎన్నో పెద్ద యూనివర్సిటీల వారు వచ్చి వైద్యం గురించి నేర్చుకునే పరిస్థితికి వచ్చారు. జన్మభూమిని చూసిన తర్వాత పులకించి ఇక్కడే ఆయన రాసిన గ్రంథం విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. దత్తాత్రేయుడుని క్యాన్సర్‌పై ప్రభుత్వ సలహాదారుగా తీసుకుంటున్నాం, అని సభలో ప్రకటించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, మంటాడ టూ మ్యాన్‌హ్యాటన్ పుస్తక రచయిత డాక్టర్ నోరి దత్తాత్రేయ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా.. అబివృద్దిలో ముందు ఉండాలనిఆకాంక్షిస్తుంటారని తెలిపారు. సీఎం చంద్రబాబుతో తనకు ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్,సైబరాబాద్ అభివృద్ధి.. చంద్రబాబు పాలన,పట్టుదలకు అద్దం పడుతుందన్నారు. అమరావతిలో సైతం అద్భుతమైన భవనాలు ఎన్నో వస్తాయని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# నామినేషన్లు దాఖలు

>> తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు.

మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బిజెపికి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్య దర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# అమరావతి అభివృద్ధి సిఆర్‌డిఏ బాధ్యత

>> 2014- 19 మధ్య రాజధాని అమరావతి నిర్మాణం కోసం దాదాపు 34 వేల ఎకరాలు సేకరించిందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ భూముల్లో రాజధాని నిర్మించేందుకు రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు సైతం పిలిచినట్లు గుర్తు చేశారు. దాదాపు రూ.9 వేల కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ తర్వాత అధికారం చేపట్టిన వైఎస్సార్సీ సర్కార్.. రాజధానితో ఆటలాడిందని, ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని మంత్రి ధ్వజమెత్తారు. కక్ష సాధించడమే లక్ష్యంగా రాజధానిని మూడు ముక్కలు చేసే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. వారి దుష్టపాలనలో రాజధాని అభివృద్ధి ఒక్క అడుగూ ముందుకు సాగలేదని చెప్పుకొచ్చారు. తాజాగా కూటమి అధికారం చేపట్టడంతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుందని అన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో తాజాగా రూ.48 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు. వాటిని ఓపెన్ చేశామని, మరో రెండ్రోజుల్లో అగ్రిమెంట్ ప్రక్రియ కూడా పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ వెంటనే పనులు సైతం ప్రారంభం అవుతాయని తెలిపారు అమరావతి కోసం ఖర్చు చేసే డబ్బు ఎక్కడికో పోతుందని ఎపి ప్రజలు బాధ పడాల్సి న అవసరం లేదు. అమరావతి సెల్ఫ్ సస్టేయినింగ్ ప్రాజెక్ట్. రాజధానిలో పెట్టే ప్రతి రూపాయి మళ్లీ తిరిగి వస్తుంది. గత ప్రభుత్వం మూడు ముక్కలాటతో అమరావతిని సర్వ నాశనం చేసిందని మంత్రులు మండిపడ్డారు. న్యాయపరమైన చిక్కుల అనంతరం ఇప్పుడు రూ. 48 వేల కోట్ల మేర టెండర్లు తెరిచామని వెల్లడించారు. త్వరలోనే కాంట్రాక్టు సంస్థలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లను జారీ చేస్తామని తెలిపారు. ఆ వెంటనే రాజధాని పనులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేసారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనులకు సంబంధించిన లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లు జారీ చేయనున్నారు. గతంలో అమలు చేసిన భూకేటాయింపు విధానాలే ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. రాజధాని పరిధిలో భూకేటాయింపు విధానంపై ఎలాంటి మార్పు లేదని తెలిపారు. రాజధాని అమరా వతి స్వయంచోదక ప్రాజెక్టు అని గతంలోనే సీఎం చంద్రబాబు చెప్పారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రాజధాని నగరం తన నిర్మాణానికి కావాల్సి న నిధుల్ని తానే సమకూర్చుకుంటోంది అని వెల్లడించారు. ఎక్స టర్నల్ ఎయిడెడ్ రుణాలను ఆ సంస్థే తీర్చుకునేలా కార్యాచరణ చేశారని అన్నారు. నగరం అభివృద్ధి చెందిన తర్వాత తనకు తానే రుణాలు తీర్చుకునేందుకు అనుగుణంగా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.

రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు కావాలని జగన్ ప్రజల్ని మభ్యపెట్టారని మంత్రి మండిపడ్డారు. పోలవరం, అమరావతి లాంటి ప్రధాన ప్రాజెక్టులు పూర్తి అయితే ఇప్పుడు జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు అస్కారం ఉండేదని వ్యాఖ్యానించారు. రాజధానిలో నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్నవారందరికీ స్థలాలు కేటాయిస్తున్నామని స్పష్టం చేసారు. అయితే భూములు తీసుకున్న అనంతరం ప్రాజెక్టు ఎన్నిరోజుల్లో పూర్తి కావాలన్న అంశంపై షరతు విధిస్తున్నామని వివరించారు. భూమి తీసుకుని ఆయా సంస్థలు కాలయాపన చేసి తర్వాత వ్యాపారం చేసుకుంటామంటే అనుమతించేది లేదని మంత్రి పయ్యావుల తెలిపారు.

# సముద్ర ఆధారిత పర్యాటకం

>> లేషన్ జోన్ (సీఆర్‌జెడ్) అనేది పర్యాటక అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి సడలింపు తీసుకురావాల్సి న అవసరం ఉంది. బీచ్‌లో ఆక్రమణలు తొలగించడం, పరిశుభ్రత పాటించడం, ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్‌ను పెంపొందించడం వంటి అంశాలపై దృష్టిసారించామన్నారు. నెల్లూరు సమీపంలోని కోడూరు బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రుషికొండ బీచ్ విషయంలో గత ప్రభుత్వ తాలూకు ఆక్రమణల కారణంగా బ్లూఫ్లాగ్ ను తాత్కాలికంగా కోల్పోవాల్సి వచ్చింది. టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్, అటవీ శాఖ మంత్రిత్వశాఖలను చూస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి పర్యాటక శాఖ మంత్రిగా నేను ఆ కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నాం. ఈ కమిటీలో జలవనరుల శాఖామాత్యులను చేర్చమని అడిగామన్నారు. పెట్టుబడుల కోసం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌ను ప్రభుత్వం ప్రమోట్ చేస్తుంది. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్టణం, న్యూఢిల్లీలో ఇన్వెస్టర్ల సమ్మిట్ నిర్వహించాం. పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారు. నెల్లూరు జిల్లా కోడూరులో వేళాంగిణిమాత పరిసర ప్రాంతాల అభివృద్ధికి సీనియర్ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రతిపాదించారు. వాస్తవానికి పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రదేశం కోడూరు బీచ్ ప్రాంతం. సంబంధిత ప్రదేశానికి సమీపంలో రిసార్ట్స్ లు కూడా ఏర్పాటయ్యాయి. ఈ ప్రదేశానికి ప్రాచుర్యం కల్పించాల్సి న అవసరం ఉంది. కోడూరు బీచ్ ను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నాం .

## వారం - వర్జ్యం

తేది : 11-03-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ద్వాదశి ఉ.8.15
ఆశ్లేష రా.2.14
వర్జ్యం మ.2.23-4.05
దు.ఉ.8.51-9.39, 2) రా.11.10-11.58
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** అనుకోని విధంగా ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. పుణ్య క్షేత్రాల సందర్శనం.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు ఎదురైన పట్టుదలతో పరిష్కరించు కుంటారు.ఇంటా బయట అనుకూలం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కన్య:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. సన్ని హితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరట చెందుతారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తులాభం.

**కుంభం:** పనులలో విజయం సాధిస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మీనం:** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వల్లభనేని బెయిలు విచారణ వాయిదా

>> పిటిషన్‌పై విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేసేందుకు రెండు రోజుల సమయం కావాలని సత్యవర్ధన్ తరుపు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో తదుపరి విచారణ న్యాయస్థానం వాయిదా వేసింది. వల్లభనేని వంశీని మరోసారి విచేరించేందుకు పది రోజులు కస్టడీకి ఇవ్వాలంటు పోలీసులు వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం తదుపరి విచారణ వాయిదా వేసింది.

వంశీని మరో పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో తెలిపారు. అంతేకాకుండా సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల వ్యవహారం మొత్తం కూడా వంశీ కనుసన్నల్లోనే జరిగిందని, మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు సాక్షాలు సేకరించారు. ఈ క్రమంలో వంశీని మరోసారి కస్టడీకి ఇస్తే అన్ని రకాల ఆధారాలను సేకరించే అవకాశం ఉందని పిటిషన్‌లో తెలిపారు. ఈరోజు వంశీ కస్టడీపై విచారణ జరిపిన న్యాయస్థానం మరోసారి వాయిదా వేసింది.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

>> చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు యువత చెడిపోవుటకు మూల కారణమైన గంజాయి, డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొని చాలావరకు అరికట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడే నాటికి 11వేల ఎకరాలు సాగు గల గంజాయి పంటను కఠిన చర్యలు అనంతరం 90 ఎకరాలకు పరిమితం చేయగలిగినట్లు తెలిపారు. గంజాయి పంట సాగు పై నిరంతర నిఘా కొరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 39 చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించడం ద్వారా గత ఆరు నెలలలో ఎనిమిది వేల కేజీల గంజాయిని, 490 మందిని పట్టుకున్నామని తెలిపారు, దీనికి సంబంధించి 19 వాహనాలు సీజ్ చేశామని చెప్పారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, సమాజం నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మగ పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూసుకోవాలన్నారు. డ్రగ్స్ వాడిన, పండించిన, రవాణా చేసిన, వ్యాపారం చేసినా కఠిన శిక్షలు పడుతున్నాయని హెచ్చరించారు.

# 'మోడల్ టౌన్'గా తిరుమల అభివృద్ధి

>> నాయుడు ఆధ్వర్యంలోని పాలకమండలి తిరుమలలో జరిగిన సమావేశంలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ,వారసత్వపరిరక్షణకు టిటిడి ధర్మకర్తలమండలి తీర్మానించిన విషయం తెలిసిందే.

**విజన్‌డాక్యుమెంట్ -2047 లక్ష్యాలు**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం, ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది.

**ప్రణాళిక లక్ష్యాలు:**

తిరుమల విజన్ -2047 ప్రణాళిక లక్ష్యాలను మోడల్ టౌన్‌తో మిళితం చేసి ఒక బృహత్తరమైన భవిష్య ప్రణాళికలను రూపొందించడం, తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా నిర్దేశించారు.


ఇప్పటికే తిరుమల పట్టణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టిన టిటిడి విజన్ డాక్యుమెంట్ అవసరాన్ని గుర్తించింది. టిటిడిలో ప్రత్యేకంగా అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటుచేసింది. తిరుమలలో నిర్మితమవుతున్న భవనాలను టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం నిర్మించేలా చూస్తున్నారు. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధంచేయడంలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు. వివరణ్మాతక నివేదికలు(డిపిఆర్‌లు),ప్రాముఖ్యత కలిగిన మౌలిక సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయడం జరగనుంది,టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు.

## నిర్ణీతకాలంలో ఫైళ్లు క్లియర్ చేయాలి

### మంత్రి సత్యకుమార్‌యాదవ్

**సచివాలయం,మార్చి 10,ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖలో వివిధ స్థాయిలో దస్త్రాలపై అభిప్రాయాలు,ఆదేశాలు నిర్ణయాలు వెల్లడించడానికి నిర్ధిష్టకాల పరిమితులను విధించాలని వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.జాప్యం లేకుండా ఫైళ్ళ క్లియరెన్స్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపధ్యంలో మంత్రి ఈ ఆదేశం ఇచ్చారు.గత ప్రభుత్వం ఒక వైద్యాధికారి కి పోస్టింగ్ ఇవ్వడానికి సుదీర ్ఘమైన 14నెలల సమయాన్ని తీసుకోవడాన్ని మంత్రి ఉదహరించారు.అంతకాలం పాటు విధులు నిర్వహించకుండా పోస్టింగ్ కోసం ఆడాక్టరు ఖాళీగా ఉండడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వెలిబుచ్చారు.అలాంటి ఫరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే ఫైళ్ళలో వచ్చె పప్రతిపాదనలు కాల వ్యవది అధికారులు నిర్ణయాలు ఉండాలన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నేతలు



సీఎం చంద్రబాబుతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తదితర బిజెపినేతలు

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ బిజెపి నేతలు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి తమ పార్టీకి ఎంఎల్‌సీ సీటు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీలు వేరుగా ఉన్న మనమంతా కూటిలో భాగస్వాములమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కలసికట్టుగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేతృత్వంలో బిజెపి నేతలు చంద్రబాబును కలిసారు. తనను ఎంఎల్‌సీ అభ్యర్థిత్వానికి బలపరి చినందుకు సోము వీర్రాజు సీఎం చంద్రబాబు ధన్య వాదాలు తెలిపారు. చంద్ర బాబును కలిసిన అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ శాసన సభ కోటా లో 5స్థానాల ఎమ్మెల్సీ ల్లో టీడీపీ 3,జనసేన 1,బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చంద్ర బాబు సహకారం ఆశీర్వాదం కోరడం జరిగిం దన్నారు. బీజేపీ సిద్ధాంతం తో పార్టీ విస్తరణ కొరకు నిరంతరం సోము వీర్రాజు సేవలు అందిస్తున్నారు ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థిగా సోము వీర్రాజు ని ఎన్నుకోవడం జరుగుతుందిగతం లో శాసన మండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసారు విశేష అనుభవం తో శాసన మండలి లో బీజేపీ అడుగు పెడుతుంది సంఖ్య బలం మండలి లో ఉందని వైసీపీ సభ్యులు వస్తున్నారు మండలిలో వారు చేస్తున్న అసత్య ప్రచారం పై మేము ఎండకడుతున్నాము అలాగే సీనియర్ నాయకులు అయిన సోము వీర్రాజు మాతో పాటు గళం విప్పుతారు స్వర్ణంధ్ర ప్రదేశ్ ని తీర్చిదిద్దెందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది చంద్రబాబు ఆధ్వర్యంలో మేము కలిసి పనిచేస్తాంరెండోసారి కౌన్సిల్ సభ్యుడిగా ప్రవేశిస్తున్న కేంద్ర పార్టీ ప్రతిపాదన మేరకు సీఎం చంద్రబాబు అమోదించారు వారికీ నా ధన్యవాదాలు తెలిచేస్తున్న ఇక్కడున్న ప్రత్యేక పరిస్తుతుల దృష్ట్యా రాష్ట్రం అడిగిన వెను వెంటనే కేంద్రం సహకారం అందిస్తుంది అభివృద్ధికరమైన కార్యక్రమాలకి కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

# తిరుమల సమాచారం

## తెప్పపై రుక్మిణీసమేత శ్రీకృష్ణభగవానుడు



**తిరుమల,మార్చి 10ప్రభాత వార్తప్రతినిధి:** కొండలలో నెలకొన్న కోనేట ఉత్సవ మూర్తి మలయప్పస్వామి సోమ వారం రాత్రి రెండోరోజు సాలకట్ల తెప్పోత్స వాల్లో రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామిగా భక్తులకు తెప్పపై దర్శనమిచ్చారు. శ్రీవారి పవిత్రపుష్కరిణిలో సాలకట్ల తెప్పోత్స వం రుక్మిణ శ్రీకృష్ణుడుగా అలంకారంలో మాఢవీధుల్లో ఊరేగుతూ పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ ఉత్స వమూర్తులను తెప్పపై కొలువుదీర్చారు. పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బోర్డు సభ్యులు పనబాకలక్ష్మి, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్ కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. పుష్కరిణిలో నిరీక్షిస్తున్న భక్తులు, టిటిడి ఉద్యోగులు, గృహస్థభక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. రాత్రి 7గంటలకు మొదలైన తెప్ప మూడుచుట్లు ప్రదక్షణ చేసింది. అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు.పుష్కరిణి గోవిందనామాలతో పులకించింది.

# మంగళగిరిలో ఉచిత బస్సుసేవలకు శ్రీకారం

### - బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,మార్చి 10,ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్రవిద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి లోని నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు.సుదూర ప్రాంతాల నుండి ఎయిమ్స్ హాస్పటల్,పానకాల లక్ష్మీనారసింహ స్వామి ఆలయానికి వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది.సిఎస్ఆర్ నిధుల నుండి బసు ్సలను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమి టెడ్(ఎంఈఐఎల్) ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు.మంత్రి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎంఈఐఎల్ రూ.2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది.అందులో ఒకటి మంగళగిరి బస్టాండ్ నుంచి ఎన్నారై జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్‌కు నడుస్తుంది .మరొకటి మంగళగిరి ఎ బసా ్టండ్ నుంచి ఎన్నారై జంక్షన్ మీదుగా పానకాల స్వామి గుడి వరకు నడుస్తుంది.ఎయిమ్స్‌కు వెళే ్ళ బస్సు ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకు,పానకాల ఆలయానికి వెళ్ళే ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిసు ్తంది. ప్రతి బస్సు 18మంది ప్రయాణీకుల సామర ్ధంతో ఒకచార్జితో 150కిమీ వరకు నడపగలదు.ఈ బస్సుల్లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట ్ల ప్యానెళ్ళు,ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్,రియల ్‌టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్,రివర్ ్స పార్కు అసిస్ట్ సిస్టమ్ ్స వంటి అత్యాదునిక భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి.కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ప్రదీప్,ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్,డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్ ,లక్ష్మీ ్మనారాయణ స్వామి ఆలయ కార్యనిర్వా హణాధికారి ఎ.కోటిరెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ తమ్మివెట్టి జానకీదేవి,పద్మశాల కార్పొరేషన్ చైర్మన్ నంబం అబద్దయ్య,దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత,తాడేపల్లి మండల పార్టీ అద్యక్షుడు అమరా సుబ్బారావు,తాడేపల్లి పట ్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు,టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు,కొల్లి శేషు,షేక్ రియాజ్,తాళ్ళ అశోక్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



**ఇంద్రకీలాద్రి, మార్చి 10, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మవారిని సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకట నారాయణ భట్టి దంపతులు దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మ వారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ వారి ఆలయాభివృద్ధి పనులకు సోమవారం విజయవాడకు చెందిన బెజవాడ రాఘవులు రు.1లక్షను విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు రాష్ట్ర అప్పుల పరిమితిలోకి రావు

### కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి అభివృద్ధి వేగవంతం రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టం చేసింది. లోక్‌సభలో తిరుపతి వైఎస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఈ రుణాలను ఏపీ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంటులో స్పష్టం చేసింది. ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్టంగా రూ.1,500 కోట్లను ప్రత్యేక సాయం గ్రాంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు కౌంటర్ పార్ట్ ఫండింగ్ సమకూర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగ పర్యవేక్షణ జరుగుతుందని కేంద్రమంత్రి వెల్లడించారు. ఏపీ రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలేవీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణాన్ని ఆమోదించడం, సంతకం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిందని వెల్లడించింది. ఏపీ ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతి ప్రభుత్వ సముదాయంలో ముఖ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ రుణంతోపాటు, ఇతర అంశాలు ఉపయోగపడతాయని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయన్న కేంద్ర ఆర్థిక శాఖ, ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదంది.

## ఆహారశుద్ధి రంగం ద్వారా రూ.30 వేల కోట్ల పెట్టుబడులు

### - సభలో వెల్లడించిన పరిశ్రమల మంత్రి టిజి భరత్



**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధ:**ఆహార శుద్ది రంగం ద్వారా రూ.30 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు వీలుగా ఫుడ్ ప్రాసెసింగ్ విధానం తీసుకువచ్చామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ శాసనసభలో తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం శాఖల వారీ బడ్జెట్ పై శాసనసభలో చర్చ జరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ లో ఉపాధి కల్పన కూడా పెద్దఎత్తున జరుగుతుందని ఆయన వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఫుడ్ ప్రాసెసింగ్ అంశంపై మంత్రి సమాధానం ఇచ్చారు. అన్ని జిల్లా కేంద్రాలు, జోన్లలోనూ పరిశ్రమకు ఇస్తున్న ప్రోత్సాహకాలపై ప్రచారం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. ఆర్గానిక్ ఫార్మింగ్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. బీజేపీ శాసనసభా పక్షనేత విష్ణుకుమార్ రాజు సహా ఇతర సభ్యులు అడిగిన అంశాలకు మంత్రి వివరణ ఇచ్చారు. మూడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు, 10 క్లస్టర్లు ఏర్పాటు అయ్యా యని మంత్రి తెలిపారు. ఆక్వా, ష్రింప్ ఎగుమతుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని అన్నారు. వెయ్యి ఎకరాల్లో పారిశ్రామిక పార్కు: కృష్ణపట్నం పోర్టు సమీపంలో రిలయన్స్ సంస్థకు ఇచ్చిన భూములకు సంబంధించి గతంలో కేటాయించిన భూముల్లో వెయ్యి ఎకరాలను పారిశ్రామిక పార్కుగా తీర్చిదిద్దుతామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. 2008లో అల్ట్రామెగా పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చిన రిలయలన్స్ పవర్ కు అప్పట్లో 2603 ఎకరాలను కేటాయించారని, అయితే ఇండోనేషియా కోకింగ్ కగ్ కోల్ కు సంబంధించిన విధానాలు మార్చుకోవటంతో ప్రాజెక్టు వయబుల్ కాదని సంస్థ స్పష్టం చేసిందన్నారు. తదుపరి గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పినా తదుపరి వయబులిటీ లేదని ఇప్పుడు సౌర ఫలకాల తయారీకి డీపీఆర్ సమర్పించిందని వెల్లడించారు. దీనిపై రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సా హక బోర్డులో నిర్ణయం తీసుకుని ఆమోదిస్తామని వెల్లడించారు. దీనిపై సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నపై మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది: ముందు ఆలోచన లేకుండా నూతన జిల్లాలను విభజించటం ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని ఆముదాలవలస శాసన సభ్యుడు కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. జిల్లాల విభజనకు ప్రెసిడెన్షియల్ నోటిఫికేషన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. అసలు ఈ విభజన ప్రక్రియకు చట్టబద్ధత ఉందా అని ఆయన వ్యాఖ్యానించారు. స్థానికత, స్థానికేతర అంశాలు ప్రజలను ఇబ్బందులు పెడతాయని వెల్లడించారు. జ్యుడీషియరీ, స్థానిక సంస్థలు ఇప్పటి వరకూ విభజన కాలేదని అన్నారు. 26 జిల్లాలకూ కలెక్టర్ కార్యాలయాలు లేకపోవటం శోచనీయం అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు కూన రవికుమార్ సహా వివిధ సభ్యులు ప్రశ్నలు అడిగారు. దీనికి సమాధానం ఇస్తూ 2022 ఏప్రిల్ 3 తేదీన 26 జిల్లాలుగా అశాస్త్రీయమైన విభజన జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని స్పష్టం చేశారు.

## అలిపిరి కాలినడకమార్గం 'హైఅలర్ట్ జోన్'!

### -చిరుతలు,ఏనుగుల సంచారంతో టిటిడి మరింత భద్రతా చర్యలు

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలవాడ గోవిందా అంటూ ప్రతిరోజూ తిరుమలకు కాలినడకన అలిపిరి మెట్లమార్గంలో వచ్చే భక్తులకు టిటిడి అధికారులు "హైఅలర్ట్ జోన్"గా ప్రకటించారు. ఇటీవల కాలంలో వరుసగా చిరుతపులి సంచారం...తాజాగా గత మూడురోజులుగా మొదటిఘాట్‌లో ఏడోమైలు, ఏనుగుల ఆర్చి ప్రాంతాల్లో గజరాజులు బీభత్స ంతో భక్తుల భద్రతకు అప్రమత్త మయ్యారు. కాలినడక మార్గంలో ఏడోమైలు ప్రాంతంలోనే చిరుతపులి కూడా మెట్లమార్గంలో సంచరించడం భక్తుల్లో మరింత భయం గొల్పిస్తోంది. చిరుతపులి అటవీప్రాంతం నుండి మెట్లమార్గంలో వస్తున్నట్లు టిటిడి అటవీ అధికారులు సిసికెమెరా ఫుటేజీల్లో గుర్తించారు. ఆహారంకోసం ఇటుగా దారితప్పి కాలినడక మార్గంలోకి వచ్చేస్తున్నట్లు తెలుసుకుని ఆయా ప్రాంతాల్లో భక్తులను అలర్టు చేస్తూ 50,60మందిని గుంపుగా తిరుమలకు అనుమతినిస్తున్నారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే 12ఏళ్ళలోపు పిల్లలను అనుమతిస్తుండగా రాత్రి 9.30గంటలకు భక్తులను పూర్తిగా నిలుపుదలచేస్తున్నారు. ఇప్పటికే చిరుత సంచారంపై అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులను హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో వేసవి ఆరంభంతో తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో గజరాజుల భయం వెంటాడుతోంది. ఘాట్ రోడ్డు దాటుతూ భక్తులకు, వాహన దారులకు కనిపించడంతో వణికిపోతున్నారు. ఏనుగులు పదివరకు గుంపుగా హల్‌చల్ చేస్తుండటం, సాయంత్రం వేళ వాహనదారులు, భక్తులు రోడ్డుపై ప్రయాణిస్తుండటంతో ఎప్పుడు ఏనుగులు ఎలా దాడిచేస్తాయనే భయంపట్టుకుంది. ఇక్కడ ఏడోమైలువద్ద వెదురుపొదలపై దాడిచేస్తున్నాయి. దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీ అధికారుల సమాచారం. గత రెండేళ్ళక్రిందట అలిపిరి నుండి తిరుమలకు వచ్చే కాలినడక మార్గంలో ఆరేళ్ళ చిన్నారిపై చిరుతపులి దాడి చేసి చంపిన విషయం విదితమే. చిరుతపులులు, ఏనుగుల సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే హైఅలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించింది. అలిపిరి నుండి గాలిగోపురం వరకు, గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీనరసింహస్వామి ఆలయం మార్గంలో, రెండోఘాట్‌రోడ్డు 38వ మలుపువద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాల పుటేజీని నిరంతరం కనిపెట్టి భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. అటవీప్రాంతంలో చిరుతల సంచారం ఉండటంతో కాలినడక భక్తుల భద్రతలో భాగంగా చిన్నారుల భద్రతపై మరింతగా ప్రత్యేకమైన ఫోకస్‌పెట్టారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12ఏళ్ళలోపు చిన్నపిల్లలున్న తల్లిదండ్రులను అలిపిరి నడకమార్గం, శ్రీవారిమెట్టుమార్గాల్లో అనుమతిస్తారు. ఆ తరువాత రాత్రి 9.30 గంటల వరకు నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతిస్తున్నారు. ప్రతిరోజూ తిరుమలకు 25వేలమంది వరకు భక్తులు కాలినడక మార్గాల్లో చేరుకుంటుండగా వారాంతంలో 40వేలమంది వరకు ఉంటున్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించండి

### - శాసనసభలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త** శాసనసభ సమావేశాల్లో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి సమస్యలపై తన వాణి వినిపిస్తున్నారు. సోమవారం జీరో అవర్‌లో శ్రీకాళహస్తికి సంబంధించిన ప్రధాన స మస్యల గురించి ప్రస్తావిస్తున్నారు.ఈ నేపధ్యంలో రెవెన్యూ కార్యాలయాల దుస్థితి గురించి వివరించారు.'అధ్యాక్షా' శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం దుస్థితి గురించి సభ దృష్టికి తెచ్చారు.ఈ రెవెన్యూ కార్యాలయం పరిధిలో శ్రీకాళహస్తి మున్సిపాలిటికి సంబంధించి లక్ష, రూరల్‌లో 85వేల మందికి సంబంధించి పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇది పెద్ద పనులకు సంబంధించిన కార్యాలయం. ఇక్కడకు నిత్యం వేలాది మంది పనుల కోసం వస్తుంటారు. అయితే ఈ భవనాలు ఎప్పుడు కూలుతాయో తెలియని స్థితి చోటు చేసుకుందని వివరించారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి వారి భద్రతకు కొత్త రెవెన్యూ కార్యాలయ నిర్మాణానికి ప్రత్యేక నిధులు అందించాలని కోరారు. అంతేకాక ఇంత పెద్ద మండలం 35 వార్డుల పరిధిలోని కార్యాలయం పరిపాలనా సాధ్యమేనా? అని ప్రశ్నించారు.ఈ మండలరెవెన్యూ కార్యాలయాన్ని విభజించాలని కోరారు.ఈ ప్రతిపాదన సుమారు 30 సంవత్సరాలుగా నలుగుతుందని సభ దృష్టికి తెచ్చారు. కాగా రేణిగుంట రెవెన్యూ కార్యాలయం పరిస్థితి పరిశీలిస్తే జాలేస్తుందన్నారు. అక్కడ ఉద్యోగులు కిటికీల్లేక సిబ్బంది ఇంటి నుంచి బెడ్‌షీట్లు తెచ్చి కిటికీలకు కట్టుకుంటున్నారన్నారు. శ్రీకాళహస్తికి ఆర్‌డిఓ కార్యాలయం ఐదేళ్ళ క్రితం మంజూరు చేసారు.అయితే తాత్కాలికంగా మార్కెటింగ్ కమిటి ఆవరణలో తలదాచుకుంటున్నారు. శాశ్వత భవనాల్లేదు.కనీసం ఈ కార్యాలయానికి వెళితే కూర్చొటానికి కనీస సదుపాయాల్లేదన్నారు. ఐదేళ్లుగా ఇదే పరిస్థితి చోటు చేసుకుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. అలాగే మున్సిపాలిటి పరిస్తితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ మున్సిపాలిటికి సరైన నిధుల్లేదన్నారు. ఇక్కడ భూగర్భ డ్రైనేజ్ సిస్టంకు తాను విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తో చర్చించామన్నారు. ఇవిశాశ్వత పనులని సభ దృష్టికి తెచ్చారు.గత పాలకులు రెవెన్యూ సేవలను తమ సొంతానికి ఉపయోగించుకున్నారు తప్ప అక్కడ కనీసం సదుపాయాలు కల్పించాలనే దిశగా ప్రయత్నించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీకాళహస్తి మండల రెవెన్యూ కార్యాలయం విభజన మున్సిపాలిటికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు.

# పంటల సాగులో సాంకేతిక బదలాయింపు ప్రక్రియకు ప్రాధాన్యత

### - రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ,మార్చి 10,ప్రభాతవార్తప్రతినిధి:** పంటల సాగులో సాంకేతికన బదలాయింపు ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చ్చా దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు.సోమవారం ఆముదం పంట సాగులో నూతన మేలైన సాంకేతిక పద్ధతులు, అధిక దిగుబడులు ప్రాతిపదికగా పాటించవలసిన యాజమాన్య పద్ధతులు పై జరిగిన కార్యశాలలో పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ తో పాటు డిల్లీ రావు పాల్గొన్నారు,ఈ సందర్భంగా డిల్లీ రావు మాట్లాడుతూ గత నెలలో ముఖ్యమంత్రి ప్రాథమిక రంగ మిషన్ సమీక్షలో ఆదేశాల మేరకు పంటలవారీగా వర్క్ షాప్ లను జరుపుతున్నామని తెలిపారు .వినియోగ దారుల అవసరాల ప్రాధాన్యత సంతరించుకున్న పంట రకాల సాగు ఎంపిక ,ఎగుమతుల కొరకు ప్రాంతీయంగా మరియు ఇతర ప్రాంతాలకు మార్కెట్ డిమాండ్ వున్న రకాల ఎంపిక ,పంటల సాగులో ఉత్తమ మేలైన యాజమాన్య పద్ధతులు ,నూతన సాంకేతిక ఆవిష్కరణలు ,రైతులు ,ఇతర భాగస్వామ్యులు పంట సాగులో తమ అనుభవాలను పంచుకునేలా ఈ కార్యశాల లు వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ వేదికలలోని వివిధ భాగస్వాముల ద్వారా జరుపుకున్న చర్చా కార్యక్రమంలలో నిర్మాణాత్మక సూచనలు ,పరస్పర సాంకేతిక పరిజ్ఞాన బదిలీ ప్రక్రియ జరిగిందని తెలిపారు.సాగులో విజయవంతమైన వివిధ యాజమాన్య సాగుపద్ధతుల నమూనా మోడల్ లను సేకరించడం జరిగింది అని తెలిపారు. కార్యశాలల ద్వారా వివిధ పంటలలో సేకరించిన సమాచారానికి ,మేలైన వాటిని క్రోడీకరించి ,ఏప్రిల్ నెలలో జరిపే ప్రాంతీయ వ్యవసాయ సాంకేతిక సదస్సు లలో సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ కార్యశాలను జిల్లాస్థాయిలో కూడా ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు .రాబోవు ఖరీఫ్ సాగు తొలకరి లోపు ఈ ప్రక్రియ ముగుంచుకుని రైతులకు నూతన మార్కెట్ ఆధారిత వ్యవసాయ పరిజ్ఞానమును అందించి వారిని కార్యోన్ముఖులను చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.డాక్టర్ నసరుద్దీన్ మాట్లాడుతూ ఆముదం సాగులో మొక్కల సాంద్రత ముఖ్యమని వరసలు మరియు మొక్కల మధ్య విత్తే దూరం 90- 60 సెంటీమీటర్ల 120- 45 సెంటీమీటర్ల వుండటం ద్వారా 14000 నుండి 18000 ల మొక్కలు ఒక హెక్టార్ లో వుండి,దిగుబడులు ఎక్కువుగా వస్తాయని ,కానీ రైతులు 240- 30 సెంటీమీటర్ల విత్తే దూరం పాటించి దిగుబడులు తగ్గించుకుంటున్నారని తెలిపారు. అనంతపురం పరిశోధన స్థానం మిని ట్రాక్టర్ తో అంతరకృషి చేసుకునే విధముగా హై క్లియరెన్స్ ట్రాక్టర్ టైర్ సాధనాలను ప్రవేశపెట్టిందని ,తద్వారా మొక్కలు ఎక్కువ ఎత్తుకు ఎదిగినా ,అంతరకృషికి ఇబ్బంది ఉండదని,ఆముదం మొక్కలకు ఎటువంటి నష్టం కలగదని తెలిపారు.ఆముదం లో అంతరపంటగా కంది ,వేరుశనగ,సజ్జ లాభదాయకంగా వున్నాయని తెలిపారు.

## ఏఎన్యూ బిఇడి పరీక్ష రద్దు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి 10,ప్రభాతవార్త :** వర్సిటీలో పరిధిలో జరుగుతున్న బిఈడి మొదటి సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా ఈనెల 7వ తేదిన జరిగిన పర్సెపెక్టివ్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ అనే పరీక్షను రద్దు చేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధకారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు.ఈ మేరకుఇన్‌చార్జీ విసి గంగాధర రావు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.రద్దయిన పరీక్షను ఈనెల 12వ తేది ఉదయం 10నుంచి 1గంట వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు.12వ తేదీ షెడ్యూల్ ప్రకారం జరగాల్సి న పరీక్ష 3నుంచి 4.30 ంటల వరకు నిర్వహిస్తామని పేర్కొ న్నారు. కాగా బిఈడి ప్రశ్నా పత్రం లీకేజి వ్యవహారంలో పెదకాకాని పోలీసులు విచారణను వేగవంతం చేశారు.దాదాపు పదిమందిని అదుపులోనికి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్

### రాజ్యసభలో ఎంపి మేడా రఘునాథరెడ్డి డిమాండ్

**రాజంపేట అర్బన్, మార్చి10 ప్రభాతవార్త** తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్ని, విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను, అన్నమయ్య జిల్లా నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వైసిపి ఎంపి మేడా రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభ లో రైల్వే బడ్జెట్ పై యం.పి మాట్లాడుతూ రైళ్ళు ,స్టేషన్‌లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత , పరిశుభ్రత గురించి ప్రయాణికుల ఫిర్యాదులు చాలా వరకు పెరిగాయన్నారు. సాధారణ ప్రజలను పరిగణనలోకి తీసుకోని ప్రీమియం రైళ్లతో సహా ప్రతి రైలుకు "ఆమ్ జనతా" కోసం కనీసం 5 ప్రత్యేక సాధారణ కోచ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను పూర్తి స్థాయిలో విలీనం చేసి దానిలో పూర్తి స్థాయిలో వాల్తేరు డివిజన్‌ను విలీనం చేయాలని కోరారు. అలాగే శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించే వరకు దాని నిర్వహణకు సరిపడా సిబ్బందిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల, పవిత్ర బాలాజీ ఆలయానికి భారీ సంఖ్యలో తరలి వస్తున్న దృష్ట్యా ప్రయాణికుల రద్దీని విస్తృతం గా అభి వృద్ధి చేసేం దుకు అవకాశం ఉన్నందున, దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఎంపి కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.118-119/EE/R&B/KNG/TO/2024-25 తేది: 03.03.2025
ప్రకాశం జిల్లా కనిగిరిలో 2 అత్యవసర మరమ్మతు పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. అంచనా మొత్తం : 2 పనులకు రూ.10.00 లక్షలు. బిడ్ దాఖలుకు చివరి తేది: 05.03.2025 నుండి 13.03.2025 మ.3.00గం. వరకు. మరిన్ని వివరాలకు దర్శించండి : tender.apeprocurement.gov.in.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, కనిగిరి.
DIPR.NO. 15455/CL/ADVT/1/1/2022-23 తేదీ: 10.03.2025

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.

-వి.జాన్సన్

# దేశాల మధ్య కొత్త స్నేహాలా!

**శక్తివంతమైన దేశంగా కీర్తించబడ్డ ఒకప్పటి అమెరికా ప్రస్తుతం డాలర్‌తో సహా బలహీనపడిందన్న వార్తల నేపథ్యంలో ఆర్థికంగా తనను తాను నిలదొక్కోవటానికి టారిఫ్ వ్యవహారంతోపాటు రాజకీయంగా అమెరికా ఇంకా గట్టిగానే ఉందని ఉక్రెయిన్ వ్యవహారంలో ఎన్నాళ్ల నుంచో ఉన్న సమీకరణాలు మార్చి ఈ విధంగా ప్రవర్తిస్తున్నదా అన్నది తేలాల్సిన విషయం. ఏరోస్పేస్ విషయంలో కూడా అమెరికా పై చేయిగా ఉండటానికి స్పేస్ ఎంగేజిమెంట్ విషయంలో తాము చెప్పినట్లుగా ఉండాలని భావిస్తున్నది. అందుకనే మిగతా అన్ని దేశాలూ క్లైమేట్ మార్పు విషయంలో కానీ, ఏరోస్పేస్ విషయంలో కానీ తాము సంఘటితంగా వ్యవహరించి అమెరికా తెరబాటు నియంతృత్వ ధోరణిని 'అరికట్టడానికి' సమిష్టి చర్యలు తీసుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. విదేశాంగ విధానాలు మారటం ఈ మధ్య అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుల అంచనాలకు భిన్నంగా జరుగుతూనే ఉన్నాయి.**



రావులపాటి సీతారాంరావు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎవరి మాట వినే పరిస్థితి లేదు. సంకేతాలు ఆ విధంగానే ఉన్నాయి. ట్రంప్ రాజకీయాల్లోకి రాకముందు బిజినెస్ మాన్‌గా ఉన్నారని అంటారు. రాజకీయాలను అందుకనే బిజినెస్ తరహా చేస్తున్నారనే అపవాదు కూడా ప్రబలంగా వినపడుతున్నది. ఈ మధ్య ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీతో ట్రంప్ సమావేశం రసాభాసగా మారింది. మీడియా సమక్షంలో వైట్‌హౌస్‌లో గొడవ వీధి పోట్లాటను మరిపించింది. మొత్తానికి మూడవ ప్రపంచ యుద్ధం తెచ్చేట్లు ఉన్నావని జెలెన్‌స్కీని బెదరించి, మేమిచ్చిన డాలర్లు కక్కమని వైస్ ప్రెసిడెంట్‌తోసహా ఒత్తిడితెచ్చి, ఒకదారికి తెచ్చినట్లుంది.జెలెన్‌స్కీ కొన్ని రోజులు హీరోగా ఒక వెలుగు వెలిగాడు కానీ చిచ్చుబుడ్డి ఆరిన తర్వాత మా ఖనిజ సంపద మీకిస్తాం, మీతోనే మా భవిష్యత్తు అని లొంగిపోయాడు. నీవు యుద్ధం తెస్తున్నావ్ అని బెదిరించడం ట్రంప్ నేర్పరితనం అని అనుకోక తప్పదు. యుద్ధం ముసుగుతో సంధికి దిగేట్లు జెలెన్‌స్కీ లాంటి నాయకులను అందునా అప్పటి వరకు అమెరికాతో ఉన్న నాయకులను కూడా లొంగుబాటు దిశగా పయనించేట్లు చేయడం ట్రంప్ యుద్ధం బెదరింపుతో శాంతి నాటకం ఆడుతున్నట్లుగా ఉంది. రష్యా మొదటి నుంచీ అమెరికా శత్రురాజ్యమే. ట్రంప్ రాకతో ప్రస్తుతం అమెరికా మిత్రదేశంగా మారే సూచనలు కనపడుతున్నాయి.జెలెన్‌స్కీ దేశ ఖనిజసంపద ఇద్దరూ పంచుకోవటమా, ఇద్దరుతో ఒకరికే దక్కేతీరులో స్నేహపూర్వక వాతావరణం కల్పించి రాజకీయం చేయటమా? కొన్ని రోజుల్లో తేలే అంశంగా మారింది. ఎలుకపోరు పిల్లి తీర్చినట్లుగా చైనా అదే ఖనిజసంపద కోసం పొంచి వున్న సంగతీ ప్రపంచ దేశాలు గమనిస్తూనే ఉన్నాయి. చూడాలి ఈ మూడు అగ్రరాజ్యాల మూడు ముక్కలాట! ఉక్రెయిన్ దేశం ఈ అగ్రరాజ్యాల ఆటలో పావుగా మారింది. ట్రంప్ రెండవసారి పదవిలోకి రాక మునుపు ప్రెసిడెంట్ జోబైడెన్ జెలెన్‌స్కీకి నాటో దేశాలతో సహా సహాయం చేసాడు. నాటోలో చేరి జెలెన్‌స్కీ తను రష్యాను ఎదిరించడంలో బలంగా మారాలని ఆశించాడు. ఆయుధాలు, మిలటరీ ట్రయినింగ్ సహా అన్ని సదుపాయాలు అమెరికాతోపాటు యూరప్ దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చాయి. ఆ బలంతోనే రష్యాను దీటుగా ఎదురించాడు కానీ పూర్తి విజయాన్ని సాధించలేకపోయాడు. అది కష్టం కూడా. ట్రంప్ రాకతో ఇదివరకటి సదుపాయాలు యుద్ధంలో పైచేయి సాధించటానికి కావల్సిన బలం ఒక్కసారిగా జెలెన్‌స్కీ కోల్పోయాడు. అందుకే వైట్‌హౌస్‌లో మొన్నటి సమావేశంలో బహిరంగంగా ఎదిరించినప్పటికిని, తిరిగి ట్రంప్‌ముందు లొంగిపోక తప్పలేదు. లేకపోతే ఉక్రెయిన్ మనుగడే కష్టసాధ్యమని జెలెన్‌స్కీకి తెలుసు. ఇప్పటి పరిస్థితులలో ఉక్రెయిన్, యూరప్ దేశాలు, అమెరికా చెప్పినట్లు రష్యాతో సహకరించక తప్పదు. అయితే కొన్ని నెలల క్రిందటి వరకు



ఉక్రెయిన్‌ను సపోర్టు చేసిన అమెరికా, ఇప్పుడు ట్రంప్ రాజకీయంతో జెలెన్‌స్కీని వెనక్కు నెట్టేస్తే, అమెరికా దేశానికి అంతర్జాతీయంగా ఉన్న పేరునూ, గౌరవాన్ని తృణప్రాయంగా వదిలేసినట్లవుతుంది. అందుకే జెలెన్‌స్కీ తనను ఛాలెంజ్ చేసే రీతిలో మాట్లాడినా, తనూ మాటకు మాట అన్నా, అవసరమనుకొని జెలెన్‌స్కీ వెనక్కు తగ్గి వస్తే మాట్లాడుతాం అని చెప్పటం అమెరికా దేశ గౌరవానికి భవిష్యత్తులో అంతర్జాతీయంగా 'మాట నిలబెట్టుకోలేని దేశం' అన్న మాట రాకుండా ఉండటానికే! ఇరు దేశాలూ ఈ విషయంలో తగ్గినట్లే అవుతుంది. రష్యాతో శాంతి ఒడంబడిక అమెరికా వల్ల జరుగుతే ట్రంప్‌కు మంచిదే అవుతుంది. పెను మార్పులు అంతర్జాతీయంగా సంభవిస్తున్న వేళ మరొకమార్పు చాప కింద నీరులా ఉండి ఉంటుంది అన్న అనుమానం ఈమధ్య వచ్చిన సంకేతంతో అంతర్జాతీయ వ్యవహార నిపుణులు రాబోయే పరిణామాలను అంచనా వేయడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా, రష్యాలు దగ్గరవుతున్నవేళ,యూరప్‌తో పాటు మెక్సికో కెనడా లాంటి దేశాలు అమెరికా వైఖరిపై కినుకవహిస్తున్న వేళ, చైనా గుట్టుచప్పుడు కాకుండా భారతదేశానికి స్నేహహస్తం చాచి మనం దగ్గరవుదాం అన్న సంకేతాన్ని పంపినట్లు కొన్ని వార్తలు వస్తున్నాయి. ఆ నేపథ్యంలో భారతదేశం పాక్ ఆక్యుపైడ్ కాశ్మీర్ (పి.ఒ.కె) ఇచ్చి తీరాల్సిందే అని పాకిస్థాన్‌ను డిమాండ్ చేస్తున్న వార్తకూడా వెలుగులోకి వచ్చింది. రష్యా కానీ అమెరికా కాని పాకిస్థాన్‌తో అన్ని సందర్భాలలో కాకుండా కొన్ని కొన్ని క్లిష్టమైన సందర్భాలలో భారతదేశాన్ని ఇరుకునపెట్టే అంశంలో దగ్గరయిన మాటనిజం అని భావించినప్పుడు, చైనా ఒకవిధంగా భారతదేశానికి స్నేహహస్తం అందించకపోగా పాకిస్థాన్‌కు దగ్గరయిన సంఘటనలున్నాయి. పి.ఒ.కే సమస్య ఎన్నేళ్ల నుంచో ఉన్నది. ఇప్పుడు రష్యా అమెరికాలు దగ్గరవుతున్న వేళ (ఉక్రెయిన్ విషయాన్ని అడ్డుపెట్టుకొని) చైనా కూడా తన శక్తి సామర్థ్యాలు నిలబెట్టుకోవటమే కాకుండా అందరికీ స్పష్టపర్చడానికి ఇండియాను దగ్గరకు తీసి పి.ఒ.కె సమస్యలో పాకిస్థాన్‌పట్ల ఏవిధంగా అమెరికా, రష్యా ప్రవర్తిస్తాయో చూడటానికి వేసిన ఎత్తుగడా అన్నది తెలియడానికి కొంత సమయం పట్టవచ్చు. కానీ ఆ విధంగా అంచనాలు వేయడంలో తప్పులేదు. ఏ దేశమూ ఏ దేశానికీ శాశ్వతంగా శత్రువు కాదు. మిత్రుడూ కాదు. కాలమాన అవసరాలూ, సమీకరణాలను బట్టి స్నేహసంబంధాలు మారుతూనే ఉంటాయి. అమెరికా ఎత్తుగడలు అర్థం చేసుకోవాల్సిన అవసరం అన్ని దేశాలకూ ఏర్పడుతున్నది. శక్తివంతమైన దేశంగా కీర్తించబడ్డ ఒకప్పటి అమెరికా ప్రస్తుతం డాలర్‌తో సహా బలహీనపడిందన్న వార్తల నేపథ్యంలో ఆర్థికంగా తనను తాను నిలదొక్కోవటానికి టారిఫ్ వ్యవహారంతోపాటు రాజకీయంగా అమెరికా ఇంకా గట్టిగానే ఉందని ఉక్రెయిన్ వ్యవహారంలో ఎన్నాళ్ల నుంచో ఉన్న సమీకరణాలు మార్చి ఈ విధంగా ప్రవర్తిస్తున్నదా అన్నది తేలాల్సిన విషయం. ఏరోస్పేస్ విషయంలో కూడా అమెరికా పై చేయిగా ఉండటానికి స్పేస్ ఎంగేజిమెంట్ విషయంలో తాము చెప్పినట్లుగాఉండాలని భావిస్తున్నది. అందుకనే మిగతా అన్ని దేశాలూ క్లైమేట్ మార్పు విషయంలో కానీ,ఏరోస్పేస్ విషయంలో కానీతాము సంఘటితంగా వ్యవహరించి అమెరికా తెరబాటు నియంతృత్వ ధోరణిని 'అరికట్టడానికి' సమిష్టి చర్యలు తీసుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. విదేశాంగ విధానాలు మారటం ఈ మధ్య అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుల అంచనాలకు భిన్నంగా జరుగుతూనే ఉన్నాయి. ●

# ఛాంపియన్స్ మనమే!


క్రికెట్ ప్రపంచంలో భారత జట్టు అజేయంగా నిలుస్తూ వస్తోంది. సుమారు 12ఏళ్ల తర్వాత మళ్లీ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది.దుబాయిలో న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠను కలిగించింది. ఒకదశలో వరుసవెంబడి వికెట్లు కోల్పోవడంతో అభిమానులకు అసహనం కూడాపెరిగింది. తిరిగి నిలదొక్కుకున్న టీమిండియా చివరివరకూ ఎంతో జాగ్రత్తగా ప్రత్యర్థి ఎత్తులన్నింటినీ చిత్తుచేస్తూ ముందుకు సాగింది. చివరకు ఛాంపియన్స్ మేమే అని నిరూపించింది. నాలుగు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌పై గెలిచిభారత క్రికెట్ సత్తాను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. తొలుత న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు రావడంతో మన స్పిన్నర్లు చెలరేగిపోయారు. కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, రవీంద్ర జడేజా, అక్షకర్ పటేల్ ఇలా ఒకరేమిటి అందరూ సమిష్టిగా వ్యూహాలను అమలుచేసారు. అందువల్లనే ఏడు వికెట్లు నష్టపోయినా చివరివరకూ నెగ్గుకు వస్తామనుకున్న కివీస్ జట్టును 251 పరుగులకే కట్టడి చేయగలిగారు. ఛేదనలో భారత్ ఆటతీరు చూసిన తర్వాత 49వ ఓవర్‌వరకూ వేచిచూడాల్సి వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. కివీస్ బ్యాటర్లను కట్టడిచేసిన అదే పిచ్‌పై రోహిత్ చెలరేగి ఆడాడు. మరోవైపు శుభ్‌మన్‌గిల్‌అండగా నిలిచి ధనాధన్ బ్యాటింగ్‌తో ఇద్దరూ ఆసక్తిని మరింత పెంచారు. 19 ఓవర్లకు వచ్చేసరికి వికెట్ నష్టపోకుండా 105పరుగులు చేసిన టీమిండియా ఒక్కసారిగా ఇన్నింగ్స్ స్వరూపాన్నే మార్చివేసింది. కివీస్ ఫీల్డర్ పిలిప్స్ అందుకున్న అద్భుత క్యాచ్‌కు గిల్ ఔట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. భారత స్పిన్ మాయాజాలాన్నే కివీస్ కూడా అనుసరించింది. రన్‌మెషిన్‌గా పేరుపొందినవిరాట్ కోహ్లీ ఒకేఒక్క పరుగుచేసి క్రీజును వీడటంతో అభిమానుల్లో ఒకింత అసహనం, మరోవైపు ఉత్కంఠ పెరిగిపోయింది. భారత్‌పై ఒత్తిడి పెరుగుతూ వచ్చింది. పరుగులు రావడం కష్టంగా మారింది. రచిన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన రోహిత్ ఏకంగా స్టంపౌట్ కావడంతో టీమిండియా ఛేదన అత్యంత కష్టంగా మారిపోయింది.అలాంటి స్థితిలో భారత్‌ను శ్రేయస్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. కివీస్ స్పిన్ పరీక్షకు ఎదురొడ్డినిలిచి అక్షర్‌తో కలిసి జట్టును ముందుకు నడిపించాడు. ఇద్దరి భాగస్వామ్యం కొంత జట్టును కుదుటపరిచిందని భావిస్తున్న తరుణంలో ఇద్దరూ కొద్దితేడాలో ఔట్ అయ్యారు. దీనితో టీమిండియా ఫాన్స్‌కు మరింతగా నిరాశపెరిగింది. చివరికి హార్దిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌ల భాగస్వామ్యం జట్టును విజయతీరాలకు చేర్చింది. లక్ష్యసాధనలో మొనగాడనిపించిన రాహుల్, కోహ్లీలు కొద్దితేడాలతోనే పెవిలియన్ చేరుకోవడం కివీస్ స్పిన్నర్లకు బలం పెరిగింది. కివీస్ కచ్చితంగా మనమే గెలుస్తామన్న ధీమాతో ఉన్న తరుణంలో వచ్చిన శ్రేయాస్ తడబడినా కివీస్ స్పిన్‌ఉచ్చును తట్టుకుని నిలబడ్డాడు. మరోవైపు అతనికి అక్షర్‌నుంచి పూర్తి సహకారం వచ్చింది. సాధించాల్సిన రన్‌రేట్‌ను క్రమేపీ పెంచుతూపోయారు. కివీస్ బౌలర్ శాంట్నర్ ఓవర్‌లో శ్రేయాస్ ఔట్ కావడంతో మళ్లీ సందిగ్ధంలో పడ్డారు. 42వ ఓవర్‌లో జట్టుస్కోరు 203పరుగుల వద్ద అక్షర్ కూడా నిష్క్రమించడంతో ఇక కష్టమే అనిభావించారు. కాని చివరి ఎనిమిది ఓవర్లలోనే పరుగులు చేయాల్సినస్థితిలో ఒత్తిడిని తట్టుకుంటూ కెఎల్ రాహుల్, హార్దిక్‌పాండ్యాలు అద్భుతంగా బ్యాటింగ్ చేసారు. చివరి రెండుఓవర్లలో 12 పరుగులు అవసరమయ్యాయి. హార్దిక్ ఔట్ అయినా రవీంద్రజడేజాతో కలిసి రాహుల్ జట్టును ధైర్యంగా నడిపించాడు.49వ ఓవర్‌లో చివరిబంతికి జడేజా ఫోర్‌కొట్టడంతో భారత్ లక్ష్యం సులువుగా ఛేదించి విజేతగా నిలిచింది. పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ జట్టుసుముఖత వ్యక్తం చేయకపోవడంతో భారత్‌జట్టు తన మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్‌లోనే ఆడింది. ట్రోఫీ ఆసాంతం భారత్ పక్కా ప్రణాళికలతో ముందుకువెళ్లింది. దుబాయ్‌స్టేడియం పిచ్, వాతావరణ పరిస్థితులపై పూర్తిఅవగాహన ఉన్న టీమిండియా అందుకు తగినట్లుగానే జట్టు కూర్పుతో ముందుకుపోయింది. తొలిరెండు మ్యాచ్‌ల్లో ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లను దించిన భారత్ ఆ తర్వాత నలుగురిని ఆడించింది.ఓవైపు కివీస్‌జట్టు ముగ్గురుపేసర్లతో బౌలింగ్‌కు దించితేమనజట్టు కనీసం స్పెషలిస్టు పేసర్‌నుకూడా ఎంచుకోకపోవడం ఏమిటన్న సందేహాలు ఫ్యాన్స్‌లో వెల్లువెత్తాయి. జట్టు చివరి ఓవర్‌కు చేరుకునేసరికి భారత్ ఎంచుకున్న వ్యూహమే సరైనదని స్పష్టమైంది. డెత్ ఓవర్లలో స్పిన్నర్ కుల్‌దీప్‌తో బౌలింగ్‌చేయించి భారత్ పక్కాఫలితాలు రాబట్టింది. కొన్నాళ్లక్రితం వరకూజట్టులో స్థానమే సందేహంగా మారిన ఆటగాళ్లు శ్రేయాస్ అయ్యర్,అక్షర్‌పటేల్‌లు. కానీఇప్పుడు జట్టులో ఎంతో విలువైన క్రికెటర్లుగా మారారు. ఈ ట్రోఫీ వీరిని ఛాంపియన్లుగా మార్చేసింది. మిడిలార్డర్‌లో శ్రేయాస్ కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇక అక్షర్‌అయితే బంతితోనే కాకుండా బ్యాటుతో కూడా చెలరేగిపోయాడు. పొదుపుగా బౌలింగ్ చేస్తూ ఐదు మ్యాచ్‌ల్లో ఐదువికెట్లు తీసాడు. బ్యాటింగ్‌లో కూడ చివరిమూడు మ్యాచ్‌ల్లో తన సత్తా చూపించాడు. బ్యాటింగ్‌లో కూడా ఎవరు ఏస్థానంలో ఎక్కడ ఎలాఆడాలన్న క్రమంలో కూడా స్పష్టమైన ప్రణాళికతో టీమిండియా కొనసాగింది. మొత్తంగా అటు బ్యాటింగ్‌లోనూ, ఇటుబౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లోను భారత్ ఈ ట్రోఫీలో తామేఛాంపియన్స్ అని మరోసారి రుజువు చేసుకోగలిగింది. భారత్‌కు వరుసగా ఇది రెండో ఐసిసి టైటిల్. గత ఏడాది టి20 ప్రపంచకప్‌ను భారత్‌కు బహుమతిగా ఇచ్చిన టీమిండియా ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీని కానుకగా ఇచ్చింది. జయహో టీమిండియా..జయహోభారత్.

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహ బలం వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## రాష్ట్రమంతా అమలు చేయాలి

**ఆంధ్రప్రదేశ్‌లో** గత అసెంబ్లీ ఎన్నికలు ముందు ప్రచారంలో భాగంగా కూటమి పార్టీలు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగాప్రయాణం అంటూ హామీనిచ్చిఓట్లు వేయించుకొని తీరా గెలిచాక ఇప్పుడు అదే కూటమి ప్రభుత్వం అందుకు కండీషన్ అప్లై అనడం దారుణం. ఇప్పుడు మహిళలకుఉచితబస్సు పథకాన్ని జిల్లాస్థాయి వరకే పరిమితం చేస్తామని చెప్పి చేతులుదులుపుకుంది. ఈమాత్రం దానికి ఇన్ని రోజులు కమిటీల పేరుతో కాలయాపన, రాష్ట్రాల పర్యటనలు ఎందుకో? ప్రభుత్వం ఇంకా ఈ పథకం పై నియమ నిబంధనలు రూపొందించనందున, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలు మాదిరిగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆంధ్ర రాష్ట్రం అంతటా వర్తించేలా అమలు చేయాలి.లేదంటే మహిళాఆగ్రహం చవిచూడక తప్పదేమో.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## వినియోగదారుల హక్కులేంటి?

**అమ్మకపుదారు** ఏదైనా నాసిరకం వస్తువును అమ్మిన సందర్భంలో సరైన ఆధారాలతో వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించి, న్యాయం పొందటం. మోసపూరిత వాణిజ్యం కారణంగా నష్టపోతే పరిహారం కోరే హక్కు వినియోగదారులకి ఉంటుంది. కొన్నవస్తువుకు సంబంధించి సరైన అవగాహన పొందే హక్కు కూడా ఉంటుంది. వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం,స్వచ్ఛత,ధర,మన్నికకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు. సేవాలోపం జరిగితే బ్యాంకింగ్, వైద్యరంగం, విద్యుత్తు,రవాణా, బీమా తదితర సంస్థలపైనా వినియోగదారుల ఫోరమ్‌లో కేసులు వేయవచ్చు.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## ప్రాంతీయ బేధాలు విస్మరించాలి

**హైదరాబాద్‌లో** నిర్మించాలనుకున్న మహిళా విశ్వ విద్యాలయం పేరు తెలంగాణా ఉద్యమ కారిణి, వీరవనిత, చాకలి ఐలమ్మ పేరు పెట్టడం ఏ మాత్రం సరిపోదు. ఈమె విద్యాలయాలకు సంబంధించిన వ్యక్తి కాదు. అత్యంత పెద్ద విద్యాసంస్థకు ఆమె పేరు పెట్టడం న్యాయంగా, శాస్త్రీయంగా ఏమాత్రం లేదు. అలాగే విప్లవ కవి గద్దర్ సినిమా ఫీల్డ్‌కు ఏ మాత్రం సంబంధం, పరిచయం లేకపోయినా ఆయన పేరున నంది అవార్డులు ఇవ్వాలనే నిర్ణయం కూడా ఏమాత్రం సరిపోలేదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఎత్తిపోతల పథకం తప్పనిసరి!

**చంద్రబాబు** నాయుడు గారి ప్రతిపాదిత బనకచర్ల ఎత్తిపోతల నీటిసరఫరా వ్యవస్థపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భిన్నాభిప్రాయాలు కంటే సాధ్యాసాధ్యాలపై ఎవరికీ విశ్వాసం కలగడం లేదు.అయితే వాస్తవాలను నిశితంగా పరిశీలిస్తే, రాయలసీమ ప్రాంతం కృష్ణా బేసిన్ పరిధిలో లేదు.ఏదైనా ఆ ప్రాంతానికి కృష్ణా మిగులు జలాలు తప్పించి వేరే అవకాశం లేదు.ఆ మిగులు జలాల లభ్యత కూడా దైవాధీనం! మరోవైపు తుంగభద్ర పరిస్థితి కూడా ఆందోళనకరమే! కనీసం శిధిలమైన పాతగేట్లు తొలగించి కొత్తగేట్లు పెట్టాలంటే ఏ ప్రభుత్వం కూడా చొరవ చూపడం లేదు! తుంగభద్ర డ్యాం పూడికలతో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది!మరోవైపు తుంగభద్రడ్యామ్‌కి ఎగువన మరోడ్యామ్ నిర్మించాలన్న ఆలో చనలో కర్ణాటక ప్రభుత్వం ఉంది! అదే జరిగితే శ్రీశైలం డ్యాం పరిస్థితి కూడాఆందోళనకరమే! ఆర్థికవనరులకు మాత్రంగట్టి ప్రయత్నం జరగాల్సిందే! ఇందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## రాష్ట్రంలో నూతన విద్యా సంస్కరణలు

**ఏపి** రాష్ట్ర అధికార తెలుగు దేశం పార్టీ వివిధ శాఖల్లో పనితీరు మార్చే విధానాల్లో విద్య విధానంలో అవసరమైన మార్పులకు నిర్ణయం తీసుకున్నారు. వాటిలో అన్నిఅంశాలు చాలా విలువైనవి. అమలులో చాలా ఉన్నత ప్రమాణాలు సాధించవచ్చు. విద్యార్థులపై పుస్తకాల ఒత్తిడి తొలగింపు, మానవతా విలువల బోధన, స్వతంత్ర పోరాట వీరుల చరిత్రలు, ఫ్లాష్ కార్డులు, ఇంటి పనుల్లో పిల్లలతోడు, లింగ సమానత్వం ప్రధానమైనవి. రాజకీయ జోక్యం లేకుండా నూతన విధానంలో బోధనకు అన్ని స్థాయిలలో తృప్తిగా జరిగేటట్లు చేస్తే మన రాష్ట్ర విద్యా స్థాయి దేశంలో మంచి ప్రగతి పథంలో ఉంటుంది. ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు మన బిడ్డలకు అందుతాయి.

- బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## పేట్రేగిపోతున్న అవినీతి

**తెలంగాణరాష్ట్రంలో** ప్రభుత్వశాఖల్లో అవినీతిపెట్రేగి పోతుంది. ఏ కార్యాలయం వెళ్లిన లంచం ఇవ్వనిదే పని కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జనవరి నెలలోనే ఇరవై మంది ఏ.సి.బికి చిక్కడం సంచలనం సృష్టించింది.ప్రజలతో నేరుగా సంబంధం ఉండేశాఖల్లో అవినీతి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రజల్లో అవినీతిమీద అవగాహన పెరిగిన మార్పురావడంలేదు.

-కె. సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

# నీటి పొదుపుపై అవగాహన అవసరం

డాక్టర్ మోటె చిరంజీవి

వేసవికాలం ప్రారంభంలోనే నీటి ఎద్దడి మొదలైంది. నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించకపోతే సంక్షేమం ఎదుర్కోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకుంటుంది.నీటిని నిల్వ చేస్తే భవిష్యత్ తరాలు ఎటువంటి సమస్యలను ఎదుర్కోరు.అందరూ ఆరోగ్య సంతోషంగా ఉంటారు.ఇప్పుడు వృథా అయితే భవిష్యత్తులో నీరు ఉండదు. మనిషి నీరు లేకుండా జీవించలేడు. ఒక చుక్క నీరు మనకు చాలా విలువైనది కాబట్టి మనం నీటిని వృథా చేయకూడదు. మురుగునీటిని కాలువలు, సముద్రాలలోకి విడుదల చేయకూడదు. నీటి ప్రాముఖ్యతను మన పిల్లలకు తెలియజేస్తాం. నీరు లేకపోతే పంట ఉండదు. పంట లేకపోతే మనకు ఆహారం లేదు. కాబట్టి నీటిని సరిగ్గా వాడాలి. మన దేశవ్యవసాయ రైతు జనాభాలో 85 శాతం మంది వీరేన్నారు. చిన్న, మధ్యతరహ వ్యవసాయ రైతుల జీవన విధానంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నా 84శాతం మంది రైతులు తమ భూమిని అమ్ముకోవడానికి గానీ, ఇతర సంపాదన మార్గాల వైపు మళ్లడానికి గానీ ఇష్టపడడం లేదు. గ్రామీణ భారతంలో ఇటువంటి రైతులు 85శాతం మంది తమ జీవన విధానం కోసం భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం వల్ల వచ్చే ప్రమాదాలపై వీరికి అవగాహన ఉండడం లేదు. పంజాబ్ రాష్ట్రంలో 76శాతం, రాజస్థాన్‌లో 63 శాతం, తమిళనాడులో 40శాతం వరకు భూగర్భ జలాలను అత్యధికంగా వాడడం జరుగుతోంది. 2020లో దేశంలో గృహ అవసరాల కోసం 54,000 బిలియన్ లీటర్ల నీరు అవసరమైనట్టు అంచనా. వ్యవసాయ రంగానికి 14 రెట్లు ఎక్కువ అవసరంఅంటే 7,76,000 బిలియన్ లీటర్లనీరు అవసరం. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇ డబ్ల్యు) అంచనా ప్రకారం 2030 నాటికి వ్యవసాయ రంగానికి దేశంలోని జిల్లాలో 87శాతం డిమాండ్ ఉంటుంది.కొన్ని వారాలపాటు ఆహారం లేకుండా ఉండగలం కానీ, నీరు లేకుండా, నీటిని తాగకుండా మనుషులు ఎక్కువ రోజులు జీవించలేరు. ఇంతటి ప్రాధాన్యత కలిగినటువంటి తాగునీరు నేటి పరిస్థితులలో కలుషితమవుతుంది. ముఖ్యంగా భూ కాలుష్యం ద్వారా కలుషితమైన ఆ నీటిని మానవులు తాగినపుడు వారు అనారోగ్యాల బారినపడుతున్నారు. ముఖ్యంగా భూమిలో ఉన్నటువంటి నీటి టిడిఎస్ 50 నుండి 150 పిపిఎంగా ఉండాలి. దాని పీహెచ్ విలువ 7గా ఉండాలి. పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, వ్యవసాయంలో ఉపయోగించే ఎరువులు క్రిమిసంహారక మందులు,డిటర్జెంట్స్, ఇంట్లో ఉన్న ప్లాస్టిక్, చెత్త,మొదలైనవి అన్ని కూడా భూమి లోపలికి చేరి కలుషితం చేసి, నీటిని కూడా కలుషితం చేస్తున్నాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో ఎక్కువ శాతం కలుషితమైన నీటిని తాగడం వల్లనే అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. నీటిలోవ్యాధులను కలుగజేసే సూక్ష్మక్రిములు, వైరస్‌లు, బ్యాక్టీరియా వంటివి చేరడంవల్ల ఆ నీటిని తాగినప్పుడు టైఫాయిడ్, కలరా, అతిసారం, హైపటైటిస్, కాలేయ సంబంధిత, జీర్ణ సంబంధిత, మూత్రపిండానికి సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మందికి పైగా సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడం వల్ల మరణిస్తున్నారని నీతి ఆయోగ్ కంపోజిట్ మేనేజ్మెంట్ ఇండెక్స్ నివేదిక తెలిపింది. 2030 నాటికి దేశ జనాభాలో 40శాతం అనగా 60 కోట్ల మందిప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కోబోతున్నారని నివేదించింది. దీన్ని నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, సంపన్నత లాల తరబడి అక్రమణల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయని, నగరాలు, పట్టణాలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 4294 ప్రదేశాలలో నదులు, సరస్సులు, ట్యాంకులు, చెరువులు, నేషనల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రోగ్రాం కింద ఉపరితల నీరు భూగర్భ జలాల నీటి నాణ్యతను పర్యవేక్షిస్తూ నాణ్యమైన త్రాగునీటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుంది.నీటి పొదుపులో స్వీయ నియంత్రణ అవసరం. ట్యాంకుల్లో నీరు నిండగానే బోరు ఆపాలి. వీలైనంతవరకు వేసవిలో వాహనాలకు వాటర్ సర్వీసింగ్ చేయించకూడదు. శుభకార్యాల్లో తప్పనిసరిగా నీటి పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వాలి. నీరు భూమిలోకి చేరేలా ఇల్లు,పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలి. మురుగువ్యర్థాలను నీటి వనరుల్లోకి విడుదల చేయడానికి ముందు వాటిని శుద్ధి చేయడం మంచిది. సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసే దిశగా ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలి. పరిశ్రమల నుండి వచ్చేటువంటి వ్యర్థాలలో రసాయన పదార్థాల శుద్ధీకరణ చేయాలి. ఇవన్నీ కేవలం ప్రభుత్వాలు చేయలేవు ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండి కంకణం కట్టుకొని పని చేస్తేనే సాధ్యమవుతుంది.అలా చేస్తేనే సురక్షితమైనటువంటి నీటిని భవిష్యత్ తరాలకు అందించవచ్చు. ●

# డీలిమిటేషన్‌తో 'సౌత్'కు అన్యాయమా?

బి. మధుపాళి

ప్రస్తుతం తమిళనాడు సిఎం స్టాలిన్ తమ రాష్ట్ర ప్రజలను, వివాహిత యువతను వెంటనే పిల్లల్ని కనండి, లేదంటే మనకు తక్కువ ఎంపీ సీట్లు కేటాయిస్తారంటూ ప్రకటన చేసే వరకు పరిస్థితులు దిగజారడం గమనార్హం. అదే విధంగా జాతీయ హిందీ భాషను బలవంతంగా దక్షిణ భారత రాష్ట్రాలపై రుద్దడం వల్ల స్థానిక భాషలు అంతరిస్తాయని, హిందీని తప్పనిసరి చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తుండడం చూస్తున్నాం. దీనికి తోడుగా 2026లో చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రయోగం పూర్తి అయితే దక్షిణ భారతంతో పోల్చితే ఉత్తర భారతంలో పార్లమెంట్/అసెంబ్లీ స్థానాలు భారీగా పెరుగుతాయనే ఆందోళనలో దక్షిణ భారత పార్టీలు, పౌరసమాజం మునిగిపోతున్నది. ఎక్కడ చూసినా డీలిమిటేషన్ చర్చ జరుగుతున్నది. డీలిమిటేషన్ అమలు చేస్తే జనాభా ప్రాతిపదిక కుటుంబ నియంత్రణ పాటించని ఉత్తర భారతంలో ఎంపీ సీట్లు అతిగా పెరగడం, కుటుంబ నియంత్రణతో జనాభా పెరుగుదలను అదుపులో పెట్టుకున్న దక్షిణ భారత రాష్ట్రాల్లో ఎంపీ/ఎంఎల్‌ఏ సీట్లు తగ్గడం జరగవచ్చనే అనుమానాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా కొట్టిపారేసినప్పటికీ దక్షిణ భారతం దీని పట్ల పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పదేళ్లకు ఒకసారి జనగనణ తర్వాత జనాభా ప్రాతిపదికన రాష్ట్రాల పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు, నియోజకవర్గ ప్రాంతాలను పునర్విభజన చేసే ప్రక్రియను డీలిమిటేషన్ అని పిలుస్తున్నాం. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలకు అధిక నియోజక వర్గాలు, తక్కువ జనాభా కలిగిన రాష్ట్రాలకు తక్కువ స్థానాలు కేటాయించడం జరుగుతూ వస్తున్నది. డీలిమిటేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ స్థానాలు కూడా పునర్ నిర్వచించబడతాయని తెలుసుకోవాలి. రాజ్యాంగంలోకి ఆర్టికల్ 82,170 ప్రకారం, పార్లమెంట్‌లో చట్టంచేసి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే స్వయం ప్రతిపత్తిగల డీలిమిటేషన్ కమీషన్" ద్వారా ప్రతి జనగణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు 1951, 1961, 1971లలో జనగణన వరుసగా 36.1 కోట్లు,43.9 కోట్లు, 54.8 కోట్ల జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేయడంతో పార్లమెంట్ స్థానాలు 494, 522, 543 వరకు పెంచడం జరిగింది. 1976లో కుటుంబ నియంత్రణ అమలును పెద్ద ఎత్తున చేపట్టిన నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియను 25 ఏండ్ల వరకు పొడిగించడం జరిగింది. జనాభా నియంత్రించని రాష్ట్రాలకు అధిక నియోజకవర్గాలు కేటాయించాల్సి వస్తుందనే కారణంగా 1976లో 42వ రాజ్యాంగ సవరణతో డీలిమిటేషన్ ప్రక్రియను 25 ఏండ్లవరకు, అనగా 2000 వరకు పొడిగించడం జరగడం చూసాం. 2001 సంవత్సరంలో 84వ, 2003లో 87వ రాజ్యాంగ సవరణతో తిరిగి మరోసారి డీలిమిటేషన్ ఎక్సర్‌సైజ్‌ను మరో 25 ఏండ్ల వరకు, అనగా




2026 వరకు పొడిగించారు. అనగా 1971 తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియను 50ఏండ్ల వరకు పొడిగించడం జరిగిందని తెలుసుకోవాలి. 2026లో డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి అయితే 141 కోట్ల జనాభాకు పార్లమెంట్ స్థానాలు 753 వరకు పెరగవచ్చని అర్థం అవుతున్నది. ఇప్పుడు ఉన్నఎంపీ స్థానాల కన్న 210 స్థానాలు పెరుగుతాయని, ఇవికుటుంబ నియంత్రణ పాటించని అధిక జనాభా కలిగిన యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఎంపీస్థానాలు అధికంగా పెరగవచ్చని దక్షిణ భారతం భయపడుతున్నది. కుటుంబ నియంత్రణను పాటించి జనాభాను నియంత్రించిన దక్షిణ భారత రాష్ట్రాలను డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందని సౌత్ ఇండియా గళం పెంచడం సముచితంగా, సమర్థనీయంగా కనిపిస్తున్నది. 2026లో జనగణన చేపడితే2031 వరకు పూర్తి కావడం, ఆ తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియ అమలు చేయడం జరగవచ్చు. దీనితో పాటు మహిళలకు 33శాతం ఎంపీ స్థానాలు కేటాయించడం కూడా డీలిమిటేషన్‌తో పూర్తి అవుతుంది. ప్రస్తుతం దక్షిణ భారతంలో 24 శాతం అనగా 129 ఎంపీ స్థానాలు (543 మొత్తంస్థానాలు) ఉన్నాయి. తెలంగాణలో 17, ఏపీలో 25, కేరళలో 20, తమిళనాడులో 39, కర్ణాటకలో 28 ఏంపీస్థానాలున్నాయి. ప్రతి ఎంపీ స్థానానికి 20 లక్షల జనాభాను నిర్ణయించి 2026లో డీలిమిటేషన్ చేసిన యెడల తెలంగాణలో 20, ఏపికి 28, కేరళలో 19, తమిళనాడులో 41, కర్ణాటకలో 36 సీట్లు మాత్రమే కేటాయించడం జరుగుతుంది. అనగా దక్షిణ భారతంలో ఎంపీ స్థానాలు 129నుంచి 144 వరకు, అనగా 15 సీట్లు మాత్రమే పెరుగుతాయని దక్షిణ భారతం ఆవేశపడుతున్నది. 2026 డీలిమిటేషన్ అమలుతో తెలంగాణలో 03, ఏపీలో 03, తమిళనాడులో 02, కర్ణాటకలో 08 ఏంపీ స్థానాలు పెరగడం, కేరళలో మాత్రం 01 ఏంపీ స్థానం తగ్గవచ్చని తెలుస్తున్నది. దేశవ్యాప్త 753 ఎంపీ స్థానాల్లో 19 శాతం (24 శాతం నుంచి 19 శాతానికి 5 శాతం పడిపోవడం) నియోజకవర్గాలు మాత్రమే దక్షిణాది రాష్ట్రాల్లో పెరగడం జరగవచ్చు. 2026 జనగణన ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ అమలు అయితే యూపీలోఎంపీ స్థానాలు ప్రస్తుత 80 నుంచి 128 వరకు(పెరుగుదల 48), బీహార్‌లో 40 నుంచి 70 వరకు(పెరుగుదల 30), మధ్య ప్రదేశ్‌లో 29నుంచి 47వరకు(పెరుగుదల 18), మహారాష్ట్రంలో 48నుంచి 68వరకు(పెరుగుదల 20), రాజస్థాన్‌లో 25 నుంచి 44వరకు(పెరుగుదల 19) నియోజకవర్గాలు పెరుగుతాయి. జనాభాను నియంత్రించిన పుణ్యానికి బహుమతిగా దక్షిణాదికి ఎంపీ సీట్లు తగ్గడం, జనాభాను అదుపు చేయని ఉత్తర భారతానికి అధిక ఎంపీ సీట్లు కేటాయించడం జరిగితే దక్షిణ ఉత్తర భారతాల మధ్య విభేదాలు పెరగడం, దక్షిణ భారతాన్ని ఒక దేశంగా విభజించాలని ప్రతిపాదనలు కూడా బలపడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశాభివృద్ధిలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న దక్షిణాది మెడపై డీలిమిటేషన్ కత్తిచూపితే రెండు ప్రాంతాల మధ్య ఘర్షణ వాతావరణం మొలకెత్తడం తప్పనిసరి కావచ్చు. దేశ హితం కోరే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ప్రకటించడానికి బదులు డీలిమిటేషన్ వేదికగా అన్యాయం చేయడం విచారకరం, అభ్యంతరకరం కూడా. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పదేళ్ల తర్వాత సిజేరియన్ సేవలు పునరుద్ధరణ

**- ఆధునాతన ఆపరేషన్ థియేటర్‌లో సేవలు - ఫలించిన ఎమ్మెల్యే ఉగ్ర కృషి**

**కనిగిరి, మార్చి 10, ప్రభాతవార్త**



కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో పది సంవత్సరాల విరామం తర్వాత సిజేరియన్ ప్రసవ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యేడాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తర్వాత దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఆధునీకరించిన ఆపరేషన్ థియేటర్‌లో తొలి సిజేరియన్ విజయవంతంగా పూర్తి కావడంతో, ఇకపై సేవలు ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండనున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి ఫలితం కనిగిరి ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిరంతర కృషి చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచనలతో ఆసుపత్రిలో కంగారు మదర్ కేర్ విధానం అమలులోకి వచ్చింది. దాతల సహకారంతో ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంతో సిజేరియన్ సేవలు పునరుద్ధరించగలిగారు.

**ప్రజలకు భరోసా.. ఉచిత వైద్య సేవలు:**

గత 10 ఏళ్లుగా కనిగిరి ప్రజలు సిజేరియన్ ప్రసవాలు కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో చికిత్స పొందాల్సిన పరిస్థితి ఉండేది. కొందరు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల ప్రయాణ ఖర్చులు అసౌకర్యాలు ఎదురయ్యాయి. అయితే ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా ఈ సేవలను అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే:**

సిజేరియన్ సేవల పునరుద్ధరణలో భాగంగా తొలి ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

**భవిష్యత్తులో మరింత అభివృద్ధి:**

కనిగిరి ప్రభుత్వాసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, ఇంకా ఆధునాతన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వ ఆసుపత్రులు కీలక పాత్ర పోషించాలని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. కనిగిరిలో సిజేరియన్ సేవలు పునరుద్ధరణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, వైద్య రంగంలో ఇది ఒక కీలక ముందడుగని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**ఒంగోలు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపగ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వర మాట్లాడుతూ స్త్రీ విద్య ప్రాధాన్యత గుర్తెరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రీబాయిని చదివించి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, ఇరువురు పాఠశాల నెలకొల్పి బడుగు బలహీన వర్గాల జీవితాలలో అక్షర జ్యోతి వెలిగించి అభ్యుదయం వైపు నడిపించారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణమ్మ, ఇమ్మానియేల్, అనిల్, పాఠకులు పాల్గొన్నారు.

**రామ్‌నగర్‌లో...**



సావిత్రీబాయి పూలే విగ్రహానికి ద్రావిడ దేశం అధ్యక్షులు కృష్ణారావు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ పూలే ఆదర్శంగా సావిత్రీబాయి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని, పూజ్య దంపతులను నేటితరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో బంకా చిరంజీవి, అడకా స్వాములు, గోపీకృష్ణ, రాజు, నరసింహారావు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ఘటనపై విహెచ్‌పి ధర్నా

**ఒంగోలు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



రాయచోటిలో వీరభద్రస్వామి ఉత్సవ ఊరేగింపుపై అన్య మతస్తులు రాళ్ళు రువ్వడం, హిందువులపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి జిల్లా కార్యదర్శి ఈమని బలరాం మాట్లాడుతూ ఊరేగింపు సమయంలో మసీద్ వద్ద ముస్లింలు వాదనకు దిగడంతో పోలీసులు సర్ది చెప్పారని, అదే మార్గంలో తిరిగి వస్తుండగా ఊరేగింపుపై రాళ్ళు, చెప్పులు విసిరి ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారన్నారు. హిందువులు ప్రతిఘటిస్తే ఎవరిపై అక్రమ కేసులు బనాయించడం శోచనీయమన్నారు. అరెస్టు చేసిన హిందువులను విడుదల చేయడంతో పాటు ఎస్‌పిని విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించకుంటే ఛలో రాయచోటి చేపట్టడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లిఖార్జునరావు, విభాగ్ విశేష సంపర్క ప్రముఖ్ ఐ.సీతారామయ్య, త్రిపుర భైరవానందస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, హిందూ చైతన్య వేదిక కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి, ఆర్ఎస్ఎస్ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాలి - అసిస్టెంట్ కమీషనర్‌కు పలువురు వినతి

**ఒంగోలు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లో బండారు రామారావు విగ్రహ ప్రాంగణం ఆక్రమణలకు గురైందని శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఉపాధ్యక్షులు వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. 1982లో అప్పటి మున్సిపల్ చైర్మన్ 2 సెంట్లు భూమి కేటాయించగా దివంగత ఎమ్మెల్యే వేమా ఎల్లయ్య చొరవతో బండారు రామారావు విగ్రహం ఏర్పాటు జరిగిందని, కాలక్రమేణా ఫెన్సింగ్ దాటుకుని ఆక్రమణలు జరిగాయని, కళాకారులు మొత్తుకున్నా ఎవరూ వినిపించుకోవడం లేదన్నారు. తెలుగు నాటక రంగానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన మహానటుడు బండారు రామారావు కాంస్య విగ్రహ ఏర్పాటుకు నిశ్చయించామని, ఆక్రమణలు తొలగించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కండే శ్రీనివాసులు, యాదాల రాజశేఖర్, ప్రభుదాస్, పాలేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల నరికివేత నిలిపి వేయాలి - పర్యావరణ పరిరక్షణ సమితి వినతి

**ఒంగోలు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**

రోడ్ల విస్తరణ పేరుతో నగరంలో చెట్లు నరికి వేస్తున్నారని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు జి.వీరభద్రాచారి సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అధికారుల వద్ద ప్రస్తావించారు. రోడ్లు కనబడకుండా ఫ్లెక్సీలు వెలుస్తుంటే పట్టించుకోకుండా జనానికి నీడనిచ్చే చెట్లను నరికివేయడం శోచనీయమన్నారు. మాతా శిశు వైద్యశాల రోడ్డు, హైదరీక్లబ్ రోడ్, కొప్పోలు రోడ్డులో ఏళ్ల నాటి చెట్లు నరకడం బాధాకరమని, పర్యావరణ హితం కోరి చెట్లు నరికివేత నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

## దీపం అంటుకొని వృద్ధురాలికి గాయాలు

**- పరిస్థితి విషమం**

**చీరాల టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



ఇంటిలో పూజ కోసం వెలిగించిన దీపారాధన దీపం ప్రమాదవశాత్తు ఓ వృద్ధురాలికి అంటుకొని తీవ్ర గాయాలైన సంఘటన చీరాల మండలం జాండ్రపేటలో సోమవారం రాత్రి జరిగింది. అందిన వివరాల ప్రకారం చీరాల మడలం జాండ్రపేట మసీదు వద్ద అక్కాయిపాలెం రోడ్డులో నివాసం ఉంటున్న బండారు వెంకట శేషారత్నం అనే వృద్ధురాలు తన ఇంట్లో దీపారాధన కోసం వెలిగించిన దీపంకు ప్రమాదవశాత్తు ఆమె చీర తగలడంతో నిప్పు అంటుకుంది. అయితే ఇంట్లో ఆ సమయంలో ఎవరు లేకపోవటం ఆమె ఒక్క సారిగా పెద్దగా కేకలు వేయడంతో పక్కన కుటుంబ సభ్యులు వచ్చే సరికి ప్రమాద భారిన పడి అపస్మారక స్థితిలో చేరుకోంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో ఆమెను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## కరూర్ వైశ్య బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

**ఒంగోలు, ప్రభాతవార్త**



కరూర్ వైశ్య బ్యాంక్ (కేవీబీ) సోమ వారం ఒంగోలులో తమ నూతన శాఖను ప్రారంభించింది. 35వ వార్డు మంగ మూరు డొంక వద్ద గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ శాఖను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ఈ కొత్త శాఖను ప్రారంభించారు. ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు సహా డిపాజిట్లు, రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని ఈ సందర్భంగా కేవీబీ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. కొత్తశాఖ అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను కూడా తీరుస్తుందన్నారు. రిటైల్, సంస్థాగత, వినియోగదారుల రుణాలను కవర్ చేసే బ్యాంకింగ్ ఉత్పత్తులు, ఆర్థిక సేవల యొక్క మొత్తం సేవలను అందిస్తుందన్నారు.

# నగర పాలన అస్తవ్యస్తం




**ఒంగోలు, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం హయాంలో నగర పాలన అస్తవ్యస్తంగా మారింది. నగర ప్రజలపై దోమలు, కుక్కలు, పశువులు, ముప్పేట దాడి చేస్తున్నాయి. వీటి భారి నుంచి తప్పించుకునేందుకు ప్రజలు పడ రాని పాట్లు పడుతున్నారు. ఇళ్ల మధ్యే ఖాళీ స్థలాలు, లోతట్టు ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతూ ప్రజలకు చుక్కల చూపెడుతున్నాయి. శునకాలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో కనిపించని మనిషిని వెంట పడి కరుస్తున్నాయి. పశువులు రోడ్లపై కనిపిస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు చేసినప్పటికి అవి రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. దోమలు, కుట్టేస్తున్నాయి. ఆరుబయటే కాదు ఇళ్లల్లోనూ గుట్టలుగా మనిషిపై వాలేస్తున్నాయి. దీంతో ప్రజలు దోమల మోతతో నిద్రలేమి అవి కుట్టి రోగాల భారిన బాధపడుతున్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలు, మున్సిపాలిటీలతో పాటు జిల్లా ప్రధాన కేంద్రమైన ఒంగోలు నగరం అపరిశుభ్రతతో రాజ్యమేలుతుంది. సరైన మురుగు కాలువల వ్యవస్థ లేదు. ఫాగింగ్ యంత్రాలు ఉన్నా అలంకార ప్రాయమే వారం రోజులు పని చేస్తే మళ్లీ మరమ్మత్తులకు గురవుతున్నాయి. పట్టణాల్లో ఇళ్లు, దుకాణాల నుంచి వెలువడే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను నేటికి కాలువల్లో ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. ఈ చెత్త కుళ్లి దోమల ఉత్పత్తి పెరిగి వ్యాధుల భారిన పడుతున్నారు. కొన్ని పట్టణాల్లో పందుల సంచారంతో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు ఇళ్లల్లోకి వచ్చి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం చేస్తున్నారు. నగరపాలక చెత్త నిర్వహణకు కోట్లు వెచ్చిస్తున్నా లక్ష్యం నెరవేరడం లేదు. కాలువలు పూడిపోయి పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, వర్షపు నీరు వెళ్లే దారి లేకపోవడం, ఖాళీ స్థలాల్లో మురికి నీటితో నిలిచిపోతున్నాయి. చీకటి పండిందంటే నగరంలో దోమల దండయాత్ర మొదలవుతుంది. పలు ప్రాంతాల ప్రజలు తలుపులు, కిటికీలు మూసి వేసి ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. దోమల నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దోమల వలన వ్యాధులు విజృంభిస్తున్న పరిస్థితులు ఉన్నప్పటికి వైద్య, ఆరోగ్య శాఖ నగర పాలక సంస్థ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో ఫాగింగ్ పిచికారిని మరిచిపోయారని ప్రజలు మండి పడుతున్నారు. ఇళ్లల్లోకి దోమలు వచ్చేస్తున్నాయి. మస్కిటో కాయిల్స్, మస్కిటో బత్తిలు, ఆల్‌అవుట్, గుట్‌నైట్, లిక్విడ్‌లు, చివరికి శరీరానికి ఆయిల్ పూసుకున్నప్పటికి దోమలు తమ పని తాము చేసుకుంటున్నాయి. వీధి కుక్కలను నియంత్రిస్తామని నగర పాలక సంస్థ అధికారులు చెప్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో కార్యరూపం దాల్చడం లేదు. దీంతో కుక్కల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. ఏ వీధిలో చూసిన కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. కుక్కలు తోలుదామని ప్రయత్నిస్తుంటే వాటి అరుపులకు భయపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుమలుపుల వద్ద కుక్కలు గుంపులుగా ఉండటంతో అటు వైపు వెళ్లేందుకు జంకుతున్నారు. కుక్కలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహారిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై పశువులు తిరగకూడదని నగర పాలక సంస్థ పశులు యజమానులకు ఆదేశాలు జారీ చేసినప్పటికి వారు బేఖాతరు చేస్తున్నారు. నగరంలో ప్రధాన కూడలి అయిన లాయర్ పేట, కర్నూలు రోడ్డు, గాంధీ రోడ్డు, ట్రంక్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం సాయంత్రం వేళల్లో పశువుల గుంపులుగా తిరుగుతూ ఉండటం పరిపాటి అయింది. అఆయా ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతూనే ఉంది. కూరగాయలు, పండ్లు తీసుకునేందుకు వచ్చిన వారిని నెట్టుకుంటూ పశువులు వెళ్లడం పరిపాటిగా మారింది. కొన్ని సమయాల్లో పశువులు పరుగులు తీస్తూ ఉండటంతో వాటిని తప్పించుకోవడం ప్రాణాలు పోయినంత పని అవుతుంది. పశువుల వల్ల ప్రాణాలు పోయాయన్న మాట వినిపించకముందే నగర పాలక సంస్థ స్పందించి బహిరంగ ప్రదేశాల్లో పశువులు సంచరించకుండా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రూ.280లు ధర పలికిన పొగాకు

**- పొగాకు వేలం కేంద్రాన్ని ప్రారంభించిన ఐఏఎస్ అధికారి పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ శ్రీధర్‌బాబు**

**సంతనూతలపాడు, మార్చి 10, ప్రభాతవార్త**



2024-25 పొగాకు ఆక్షన్ ప్రారంభంలో సంతనూతలపాడు మండల పరిధిలోని ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు కిలో ఒక్కంటికి రూ.280లు ధర పలికింది. వేలం కేంద్రాన్ని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్, ఐఏఎస్ అధికారి అద్దంకి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. మొదట వేలం కేంద్రంలో జరిగిన ప్రారంభ పూజల్లో పొగాకు బోర్డు ఈడి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. చిలంకూరుకు చెందిన 18 పొగాకు బేళ్లను మొదటి రోజు వేలానికి బోర్డు వారు అనుమతించారు. 18 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగాయి. అన్ని పొగాకు చెక్కులకు పొగాకు కిలో ఒక్కంటికి అత్యధిక ధర రూ.280లు లభించాయి. ఈ సందర్భంగా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత ఏడాది పొగాకు వేలంప్రారంభంలో పొగాకు కిలో ఒక్కంటికి రూ.230లు ప్రారంభ దశ గా నిర్ణయించగా నేడు దీనిని 280రూపాయలకు పెంచినట్లు తెలిపారు. పొగాకు డిమాండ్‌ను బట్టి ధరలు వస్తాయన్నారు. గతంలో కరోనా కాలంలో అంతర్జాతీయంగా పలు దేశాల్లో తగు మేరకు పొగాకు ఉత్పత్తి లేక గత ఏడాది మంచి ధరలు లభించాయన్నారు.



ఈ ఏడాది అంతర్జాతీయంగా పలు దేశాల్లో పొగాకును ఉత్పత్తి చేశారన్నారు. ఈ ఏడాది పొగాకుకు ఖర్చులు పెరిగిపోయాయని దీనిని దృష్టిలో పెట్టుకుని పొగాకు బయ్యర్స్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. ఈ ఏడాది కూడా పొగాకు కు తగు మేరకు ధరలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని, పొగాకు మార్కెట్ ఉంటుందని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ శ్రీధర్‌బాబు తెలిపారు. పొగాకు వేలాన్ని ఆక్షన్ సూపరింటెండెంట్ ఎం.రవికాంత్ పర్యవేక్షించారు. ఈప్రారంభోత్సవ వేలంలో పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు, పొగాకు బోర్డు డైరక్టర్ పొద వరప్రసాదరావు, మాజీ డైరక్టర్ పి.బద్రిరెడ్డి, రైతు కమిటీ అధ్యక్షులు సూరం గురవారెడ్డి, కార్యదర్శి ఎస్.మస్తాన్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ఆళ్ల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, జి.సుబ్రహ్మణ్యం, మేకల కృష్ణారెడ్డి, ఎల్.వెంకటేశ్వర్లు, మండవ వెంకటనారాయణ, కే.పెద్దబ్బాయి, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేకదృష్టిపెట్టాలి: కలెక్టర్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చినఓబులేసులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 237 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

**ఒంగోలు, ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు సాధిస్తారని ప్రము ఖ రచయిత డా.భరద్వాజ రావినూ తల అన్నారు. అల్లూరు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన వాగ్దేవి చారిటబుల్ ట్రస్టు హైదరాబాదు పదవతరగతి విద్యార్థులకు పాడ్, పెన్నులు పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సభకు అల్లూరు హెచ్ యం సుబ్బారావు అధ్యక్షత వహించగా విశ్రాంత బ్యాంకుమేనేజరు జెట్టి రాజశేఖరరెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పదవతరగతి విద్యార్థులు యాభై మందికి వాగ్దేవి చారిటబుల్ ట్రస్టు వారు ప్యాడ్లు, స్కేలు, పెన్ను బహుకరించారు. కె.శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

# 12న వైఎస్సార్‌పార్టీ ఆధ్వర్యంలో యువతపోరు

**- యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 12న ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుల, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవాం ఒంగోలు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమానికి యువకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేయకపోవడంతో తల్లిదండ్రులు కడవడు ఏడుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు,



యువత భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెపార్టీ చేస్తున్న ఆందోళనతో కూటమి ప్రభుత్వానికి కళ్లు తెరుచుకుంటాయని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. యువత మంచి భవిష్యత్తు కోసం ఉన్నత చదువులు చదువుకునేలా దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డితో పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహకాలు కల్పించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్, వసతులు కల్పించడం లేదన్నారు. వైఎస్ హయాంలో నుండి ఏపీలో 12 మెడికల్ తెస్తే ప్రస్తుత ప్రభుత్వం



అటువంటివి ఏవి అవసరం లేదని కేంద్రానికి లేఖ రాయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో డాక్టర్ల అవసరం ఉంది కాబట్టి మెడికల్ విద్యార్థులను కాపాడాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన వాగ్ధానం మేరకు నిరుద్యోగులకు కల్పిస్తామన్న రూ.3వేలు భృతి ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మా నాయకుడు జగన్ హయాంలో అప్పులు చేస్తే శ్రీలంకగా మారుతుందన్నారు. ప్రస్తుతం అదే అప్పులు చంద్రబాబునాయుడు పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారని బూచేపల్లి ఎద్దేవ చేశారు. లక్ష కోట్లు ఎమయ్యాయి, ఎవరి జేబుల్లోకి వెళ్లాయి అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించింది వైఎస్సార్, పూర్తి చేసేది మేమే, నీళ్లు ఇచ్చేది మేమే అని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను మేము అడుగుతుంది ప్రజల సమస్యలపై మరింతగా పోరాటం చేయవచ్చని అంతే కాని మరొక దాని కోసం కాదని అన్నారు. కేవలం టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు పని చేయమని చంద్రబాబు చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ హయాంలో గాని, జగన్ హయాంలో గాని కులం, లేదు, మతం లేదు, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వారికే దక్కుతుందని బూచేపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కే.ఆదెన్న, వైసీపీ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కుప్పం ప్రసాద్, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ బన్ని, వైసీపీ నాయకులు కేవీ రమణారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు శ్రీకాంత్, పలువురు మహిళ నాయకురాళ్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలచన కోటలో ప్రజా చైతన్య యాత్ర



**మద్దిపాడు, మార్చి 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కొలచనకోట గ్రామంలో సోమవారం రాత్రి ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాం మాట్లాడుతూ మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలన్నారు. ఎస్టీ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రజలందరిని ఐక్యం చేసి వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొన్ని దీర్ఘకాలిక సమస్యలు ఉంటాయని, మరికొన్ని వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలు ఉంటాయని చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయిస్తారని ఆ నిధులు మన అభివృద్ధికి కేటాయించాల్సి ఉండగా ఆ విధంగా జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు ఉన్నారు.

## యువతకు ప్రోత్సాహకాలు అందించిన ఘనత వైఎస్‌దే

- నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి ఎక్కడా..?
- అప్పు తెచ్చిన లక్షల కోట్లు ఏమయ్యాయి చంద్రబాబు - మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**మార్కాపురం, మార్చి 10, ప్రభాతవార్త**
యువత భవిష్యత్తు కోసం ఉన్నత చదువుల కోసం అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబీకులదేనని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు రూ.3వేలు భృతిని ఇస్తామని నమ్మబలికిన చంద్రబాబు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ వసతి దీవెనలను విస్మరించిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ప్రాజెక్టుకు జీవం పోసినది కూడా రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. అభివృద్ధి కోసం తమ నాయకుడు అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని విమర్శలు చేసిన చంద్రబాబు, తాను అధికారంలోకి వచ్చాక 10 నెలల కాలంలోనే లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఈ కోట్లు ఏమయ్యాయని, ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీని ప్రైవేటు పరం చేసే ఉద్దేశంలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని, తాజాగా మార్కాపురం పర్యటన సమయంలో మెడికల్ కాలేజీ ఊసే ఎత్తలేదని అన్నారు. మెడికల్ కాలేజీ అని ప్రైవేటు పరం చేసే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ ప్రయత్నాన్ని తక్షణమే విరమించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫీజు పోరు గోడ పత్రికను ఆవిష్కరించారు. దగా పడ్డ విద్యార్థులను ఆదుకునేందుకు మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం కాకుండా ఆపేందుకు ఈనెల 12న ఒంగోలులో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత ముఖ్యంగా విద్యార్థి లోకం ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, ఇందిరా విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమాన్‌రెడ్డిలతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు ఫాంపాండ్ల సద్వినియోగపర్చుకోవాలి



**తాళ్లూరు, మార్చి 10, ప్రభాతవార్త**
రైతులు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా అందిస్తున్న పలు రకాల పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా డ్వామా కార్యాలయం విజిలెన్స్ అధికారిణి పాకాల ఝాన్సీ రాణి అన్నారు. సోమవారం మండలంలోని మల్కాపురం, దోసకాయల పాడు గ్రామాల పరిధిలో పంట కుంట పనులు చేస్తున్న ప్రాంతాన్ని ఆమె స్థానిక అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి మండల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆకస్మిక తనిఖీ చేయాలనే సందేశాలను ఆయా జిల్లా పీడీలకు సీఆర్డీఏ అధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో గ్రామాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో భాగంగా ఆమె మల్కాపురం, దోసకాయలపాడు గ్రామాల పరిదిలో పంట కుంట పనులను పరిశీలించారు. ఇక్కడ పనులకు వచ్చిన కూలీల హాజరును, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వేసిన హాజరు మస్టర్ తనిఖీ చేశారు. ఉపాధి పనుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఆమె సూచించారు. పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా చేయాలన్నారు. అలాగే రైతులు పంట కుంటల పథకాలను సద్వినియోగపర్చుకోవాలని, రైతులకు అవగాహన కల్పించి పంట కుంటను ఎక్కువ తవ్వుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా కార్యాలయం సూపరింటెండెంట్ వెంకట స్వామి, ఏపీవో బి.మురళి, ఈసీ గురుబాబు, టెక్నికల్ అసిస్టెంట్‌లు రమేష్, కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఝాన్సన్, ఎం.సుజాత పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



**జరుగుమల్లి, మార్చి 10, ప్రభాతవార్త**
కామేపల్లి గ్రామంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారి డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎవర్నెస్ ఫండ్ ఆర్థిక సహాయంతో అవార్డు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ వి.బాల శివకుమార్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్ ఎంవీ సత్య ప్రకాష్, ఏపీఎం జయరాజ్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ డి.సూర్య ప్రకాష్, పోటు పెద్దబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దబాబు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రిజర్వు బ్యాంకు వారికి అవార్డు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలో లావాదేవీలు సక్రమంగా జరపాలని నామినేషన్ ఖచ్చితంగా చేయించుకోవాలని చెప్పారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఏపీఎం మాట్లాడుతూ పొదుపు గ్రూపు మహిళలందరూ ఖచ్చితంగా సామాజిక భద్రత పథకాలలో చేరాలని కోరారు. ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ బ్యాంకు ఖాతా రకాలు వివిధ రకాల రుణాలు గురించి తీసుకున్న ద్వారా రుణాల, పంట రుణాలు గాను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవార్డు సంస్థ ప్రతినిధులు కే.జాషువా, ఆర్.మదన్, బి.పీటర్, వై.నాగమణి, ఎం.అశోక్, స్వాంతన సంస్థ డైరెక్టర్ ఆర్జే కుమార్, గ్రామ రైతులు, గ్రూపు మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**యర్రగొండపాలెం,మార్చి10,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడెంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశానుసారం టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు నిమ్మల ఈదన్న ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డుల పంపిణీ పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం,మార్చి10,ప్రభాతవార్త**
ఈనెల 12వ తేదిన ఒంగోలులో జరిగే యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు, నిరుద్యోగయువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం యువత పోరు కార్యక్రమం పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికి 10నెలలు పూర్తి కావస్తున్న రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితిలేక ఉద్యోగాలు కల్పన లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసగించారు.విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్,విద్యాదీవెన,వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లాకేంద్రాలలో ఈనెల 12న యువత పోరు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి,ముసలరెడ్డి, దొంత కిరణ్‌గౌడ్,చేదూరి విజయభాస్కర్,ఆర్ అరుణాబాయి.తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**యర్రగొండపాలెం,మార్చి10,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ప్రతిష్టి జరిగి 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యా నాయకులు సూరె వెంకట ప్రసాద్,గోళ్ళ వెంకట సుబ్బారావు,కమిటి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**సంతనూతలపాడు, మార్చి 10, ప్రభాతవార్త**
పేద వర్గాల విద్యాసేవకు కట్టుబడిన మహోన్నత మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని ప్రతి ఒక్కరూ ఆమెను ఆద్శంగా తీసుకోవాలని సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.హరిణి కోరారు. జిల్లా ప్రధానన్యాయమూర్తి ఏ.భారతి ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలోని పలు గ్రామాల్లో దివ్యాంగులపై సర్వే చేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ టీం ముగింపు కార్యాక్రమంలో భాగంగా సోమవారం నాడు సంతనూతలపాడు ప్రభుత్వ హాస్పిటల్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతిలో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సభా సంచాలకుడిగా సీహెచ్‌ఓ ఆర్.ప్రసాద్ వ్యవహరించగా, ప్యానెల్ న్యాయవాది, జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ హరిణి మాట్లాడుతూ ఎన్నో అననుకూల పరిస్థితులను ఎదిరించి పేద వర్గాల విద్యార్థులకు విద్యా బోధన చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. జిల్లా లోక్ అదాలత్ కోర్టు వారు ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ టీం ద్వారా మండలంలోని అనేక గ్రామాల్లో దివ్యాంగులపై సర్వే నిర్వహించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. పారా లీగల్ వాలంటీర్ పి.సతీష్ మాట్లాడుతూ జిల్లా కోర్టు వారి ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమానికి వైద్యశాఖకు చెందిన ఏఎన్ఎంలు ఎంతో తోడ్పాటుగా నిలిచారని అన్నారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఎద్దు విజయ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్న ప్రతి వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఎంతో తోడ్పాటుగా నిలిచారని అన్నారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఎద్దు విజయ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్న ప్రతి వైద్యులు, నర్సులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఎంతో అభినందనీయులని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పమిడి హరిణిని మొదట ఈ సందర్భంగా సత్కరించారు. ఇందుకు సహకరించిన ఏఎన్ఎం, ఆశా వర్కర్లను కూడా ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు జే.నాగరాజు, డాక్టర్ ప్రశాంతరెడ్డి, పీహెచ్ ఏఎన్ఎం వీరమ్మ,ఎన్.సలోమి, ఏఎన్ఎం డి.భాగ్యలక్ష్మి,కే.కృష్ణవేణి,హెల్త్ సూపర్‌వైజర్ బి.కృష్ణ, ఆశా వర్కర్లు టి.సుజాత, శ్రీలక్ష్మి, ఏ.భ్రమరాంబ, డి.మాధవి, ఆర్.లక్ష్మి, బి.సులోచన, ఆర్.మణి రత్నకుమార్, స్టాఫ్ నర్సు టి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కుల కోసం పోరాడిన నేతలను ఆదర్శంగా తీసుకోవాలి



**సంతనూతలపాడు, మార్చి 10, ప్రభాతవార్త**
మహిళా హక్కుల కోసం పోరాటాలు చేసిన వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి వెల్లడించారు. సంతనూతలపాడులోని సుందరయ్య భవన్లో ఆదివారం రాత్రి జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐద్వా నాయకురాలు కే.బుజ్జి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి మాట్లాడుతూ సమాజంలో మహిళలు పలు విధాలుగా దోపిడీలకు, మోసాలు, హింసకు గురవుతున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాలతి ఈ సందర్భంగా కోరారు. అంబేద్కర్‌చే రచించబడిన భారత రాజ్యాంగం మహిళలకు అనేక హక్కులు కల్పించారని వాటిని నేడున్న ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయకపోగా నీరు గారుస్తున్నారని ఆమె ఆరోపించారు. ఐద్వా మహిళలు సమస్యలు పరిష్కారం కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హింసకు వ్యతిరేకంగా సారాయికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిందని మహిళలు ఐక్యంగా ఉంటే మన సమస్యలను తేలికగా పరిష్కారం చేసుకోగలమని ఆమె అన్నారు. జేవీవీ నాయకులు కోదాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు చదువుకోవాలని చదువు మహిళల అభివృద్ధికి చైతన్యానికి తోడ్పడుతుందని తెలిపారు.మహిళలు చదువుకుంటే మూఢచారాలకు దూరంగా ఉంటారని అన్ని రంగాల్లో అభివృద్ధి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి.శేషమ్మ, కే.లక్ష్మి పాల్గొన్నారు.

# రూ.280 లు ధర పలికిన పొగాకు



**సంతనూతలపాడు, మార్చి 10, ప్రభాతవార్త**
2024-25 పొగాకు ఆక్షన్ ప్రారంభంలో సంతనూతలపాడు మండల పరిధిలోని ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు కిలో ఒక్కంటికి రూ.280లు ధర పలికింది. వేలం కేంద్రాన్ని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్, ఐఏఎస్ అధికారి అద్దంకి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. మొదట వేలం కేంద్రంలో జరిగిన ప్రారంభ పూజల్లో పొగాకు బోర్డు ఈడి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. చిలంకూరుకు చెందిన 18 పొగాకు బేళ్లను మొదటి రోజు వేలానికి బోర్డు వారు అనుమతించారు. 18 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగాయి. అన్ని పొగాకు చెక్కులకు పొగాకు కిలో ఒక్కంటికి అత్యధిక ధర రూ.280లు లభించాయి. ఈ సందర్భంగా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత ఏడాది పొగాకు వేలంప్రారంభంలో పొగాకు కిలో ఒక్కంటికి రూ.230లు ప్రారంభ దశగా నిర్ణయించగా నేడు దీనిని 280రూపాయలకు పెంచినట్లు తెలిపారు. పొగాకు డిమాండ్‌ను బట్టి ధరలు వస్తాయన్నారు. గతంలో కరోనా కాలంలో అంతర్జాతీయంగా పలు దేశాల్లో తగు మేరకు పొగాకు ఉత్పత్తి లేక గత ఏడాది మంచి ధరలు లభించాయన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయంగా పలు దేశాల్లో పొగాకును ఉత్పత్తి చేశారన్నారు. ఈ ఏడాది పొగాకుకు ఖర్చులు పెరిగిపోయాయని దీనిని దృష్టిలో పెట్టుకుని పొగాకు బయ్యర్స్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. ఈ ఏడాది కూడా పొగాకు కు తగు మేరకు ధరలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని, పొగాకు మార్కెట్ ఉంటుందని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ శ్రీధర్‌బాబు తెలిపారు. పొగాకు వేలాన్ని ఆక్షన్ సూపరింటెండెంట్ ఎం.రవికాంత్ పర్యవేక్షించారు. ఈప్రారంభోత్సవ వేలంలో పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు, పొగాకు బోర్డు డైరక్టర్ పొద వరప్రసాదరావు, మాజీ డైరక్టర్ పి.బద్రిరెడ్డి, రైతు కమిటీ అధ్యక్షులు సూరం గురవారెడ్డి, కార్యదర్శి ఎన్.మస్తాన్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ఆళ్ల సుబ్బారావు, వి.వెంకటేశ్వరర్లు, జి.సుబ్రహ్మణ్యం, మేకల కృష్ణారెడ్డి,ఎల్.వెంకటేశ్వర్లు, మండవవెంకటనారాయణ, కే.పెద్దబ్బాయి, వి.ప్రసాద్ పాల్గొన్నారు.

# రూ.4 కోట్లతో రైతు సంక్షేమ భవన్



**సంతనూతలపాడు, మార్చి 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఒంగోలు-1వ పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నాడు నాలుగు కోట్ల రూపాయలు వ్యయంగా గల రైతు సంక్షేమ భవన్, పొగాకు బోర్డు కార్యాలయాలకు గుంటూకు పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని వేలం నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు, పొగాకు బోర్డు డైరక్టర్ పొద వరప్రసాదరావు, మాజీ డైరక్టర్ పి.బద్రిరెడ్డి, రైతు కమిటీ అధ్యక్షులు సూరం గురవారెడ్డి,కార్యద్శి ఎన్.మస్తాన్‌రెడ్డి, రైతు కమిటీ నాయకులు ఆళ్లసుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, ఎం.కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆళ్ల రవి, కరిచేటి సుబ్బారావు, ఎల్.వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వరరావు, ఎం.వెంకటనారాయణ, ఎం.ప్రసాద్,వరహాల చౌదరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు




**రాచర్ల (కొమరోలు), మార్చి 10, ప్రభాతవార్త**
కొమరోలు పోలీస్‌స్టేషన్ ఎస్సైగా జె నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీరు గుంటూరు జిల్లా నుండి బదిలీపై ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు కొమరోలుకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు నాయక్ బదిలీపై ఒంగోలుకు వెళ్ళిన విషయం విధితమే ఈ సందర్భంగా ఎస్సై జె నాగరాజు మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# ప్రజలకు అందని బియ్యం

- బియ్యం బదులు డబ్బులు తీసుకోవాలని డీలరు, వాహన ఎండియు ఒత్తిడి



**యర్రగొండపాలెంరూరల్, మార్చి 10, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలంలో రేషన్ పంపినీ జరుగుతుంది. ఇంటింటికి దేవుడెరుగు వీధిలోకి కూడా రేషన్ బండ్లు రావడం లేదు. సంకలో సంచి చేతిలో రేషన్ కార్డుతో కార్డుదారులు రేషన్ బండి కోసం వీధులలో తిరిగే పరిస్థితి దాపురించిందని కార్డుదారులు లబోదిబోమంటున్నారు. అదిగో బండి..ఇదిగో బండి.. అంటూ కార్డుదారులు ఒకరికి ఒకరు చెప్పుకునే పరిస్థితి నెలకొంది. రేషన్ బండి ఏరోజు ఏ వీధిలోకి వస్తుందో తెలియని పరిస్థితి యర్రగొండపాలెం పట్టణంలో దాపురించిందని లబ్దిదారులు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో కుయ్ కుయ్ అంటూ వీధి వీధి తిరిగి రేషన్ అందించిన వాహనాలు నూతన ప్రభుత్వంలో నూతన డీలర్ల పెత్తనంతో ఎండియు వాహనాలు మూగపోయాయని చెప్పక తప్పదు. డీలరు తన రేషన్ షాపులో దించుకునే రేషన్ బియ్యం ఎండియు వాహనం ద్వారా ఇంటింటికి కాకపోయినా వీధి వీధికి అయినా అమ్మకం జరపాలి, కానీ డీలరు తన దుకాణంలో దించుకున్న సరుకును ఎండియుకు ఇవ్వకుండగా అతని దగ్గర మిషన్ తీసుకొని తానే అమ్మకం జరుపుకుంటున్నారు. దానికి ప్రతిఫలంగా ఎండియు వాహన ఆపరేటర్‌కు రోజువారీ కూలి అందిస్తున్నట్లు ఎండియూలు వాపోతున్నారు.

### ఎండియూలపై బెదిరింపులకు దిగుతున్న రేషన్ డీలర్లు :

ఎండియూలు తమ దగ్గర ఉన్న మిషన్లు డీలర్లకు ఇవ్వకపోతే ప్రభుత్వం మాదంటూ వారిపై బెదిరింపులకు దిగుతున్నారని,తప్పని పరిస్థితుల్లో డీలరు చెప్పినట్లే వినక తప్పదని రేషన్ వాహనదారులు చెబుతున్నారు. ప్రభుత్వం వారిది గనుక వారు చెప్పినట్లు వినక తప్పని పరిస్థితి దాపురించిందని గత ప్రభుత్వంలో మాకు ఇచ్చిన ఒప్పంధం గడువు 2027తో ముగుస్తుందని, గడువు పూర్తి అయితే వాహనం మా స్వంతమవుతుందని తప్పని పరిస్థితుల్లో డీలరుతో కుమ్మక్కు కాక తప్పదని ఎండియూ వాహన ఆపరేటర్లు చెబుతుండడం గమనార్హం. కార్డుదారుడికి వీధిలో వాహనం పెట్టి అక్కడి వీధుల వారికి సమాచారం అందిస్తున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఇది అమలు జరగడం లేదు. తూతూ మంత్రంగా బియ్యం, పంచదార అందించి సర్వర్ పనిచేయడం లేదని అక్కడి నుంచి ఉడాయిస్తున్నారు. దాంతో కొందరు రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్ళి బియ్యం తెచ్చుకుంటున్నారు. కొందరు డీలర్లు బియ్యం అయిపోయాయంటూ డబ్బులు తీసుకోమని ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఇక గ్రామాలలో అయితే వాహనాలను పక్కన పెట్టేసి డీలరు, ఎండియూ ఆపరేటర్ కుమ్మక్కై డీలరు దుకాణంలోనే అమ్మకం జరుపుతున్నారు. ఇక గ్రామాల్లో రేషన్ బియ్యం ఊసే లేకుండగా కార్డుదారుల దగ్గర వేలిముద్రలు తీసుకొని డబ్బులను అందిస్తుండడం తెలిసిందే.

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ రాధాకృష్ణ వివరణ :

బియ్యం పంపిణీపై ఎన్ఫోర్స్‌మెంట్ డిటి రాధాకృష్ణను వార్త ప్రతినిధి వివరణ కోరగా చెప్పేదేముంది సార్.. బియ్యం సంగతి జగమెరిగిన సత్యమేనని, అధికారిగా పలు వత్తిడులకు లోనవుతున్నానని, నా శక్తికి మించి ఇక్కడ పనిచేస్తున్నానని, త్వరలో రేషన్ వాహనం ఇంటింటికి వెళ్ళి బియ్యం అందించేందుకు ప్రయత్నాలు సల్పుతున్నానని తెలిపారు.

# పాఠశాలకు మినరల్ వాటర్ అందిస్తా



**సీఎస్‌పురం, మార్చి10, ప్రభాతవార్త**
కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి సోదరుడు సుధాకర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో జనవరి నెల నుంచి నిరంతరాయంగా మినరల్ వాటర్ అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, ప్రధానోపాధ్యాయులు వాగినేని తిరుపతయ్య, స్కూల్ చైర్మన్ మూరంమస్తాన్‌రెడ్డి,పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,మాజీ ఎంపీటీసీ మూరం కాశీరెడ్డి,ముత్యాల నరేష్‌రెడ్డి, ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను సన్మానించిన దోర్నాల వైసీపీ నాయకులు



**పెద్దదోర్నాల, మార్చి 10,ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికిహాజరయ్యేందుకు సోమవారం విచ్చేసిన యర్రగొండపాలెం వైసీపీ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్‌ను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించిన పెద్దదోర్నాల వైసీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, వైఎస్సార్ టీయుసీ అధ్యక్షులు షేక్ షేక్షావలి, వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు వెన్న వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తాటిపర్తి



**పెద్దదోర్నాల, మార్చి 10, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం పడమటి బొమ్మలాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వినుకొండ యేసులు కుమారుడి వివాహ మహోత్సవంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మలాపురం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు జాబ్ మేళా



**పెద్దదోర్నాల,మార్చి 10, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పాదర్తి గోపిచంద్ ఆధ్వర్యంలో 16న యర్రగొండపాలెం అంబేద్కర్ ఆడిటోరియంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ తెలిపారు. పదో తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతీ యువకులు వారి అర్హతలు నైపుణ్యాన్ని బట్టి ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు పొందాలని సూచించారు. వెనుకబడిన పెద్దదోర్నాల మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నాం

- పశుపోషకులు సద్వినియోగం చేసుకోండి - వైద్యాధికారి దేవిరెడ్డి హరిబాబు



**రాచర్ల, మార్చి 10, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని రాచర్ల పశువైద్యాధికారి దేవిరెడ్డి హరిబాబు సోమవారం తెలిపారు. జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమం సందర్భంగా ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. తమ సిబ్బంది గ్రామాలలోని పశుపోషకులు ఇళ్ళ వద్దకే వచ్చి టీకాలు వేయడం జరుగుతుందని పశుపోషకులు ఈ విషయం గమనించాలని ఆయన తెలిపారు.

### పశువుల్లో గాలికుంటు వ్యాధి లక్షణాలు :



ఎక్కువ జ్వరం రావడం, నోటి నుండి చొంగ కారడం, నోటిలో మరియు గెట్టల మధ్య పుండ్లు ఏర్పడడం వ్యాధి సోకినా పశువుల్లో పునరుత్పత్తి సామర్థ్యం కోల్పోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం, వ్యాధి సోకిన పశువుల దూడలు పాలు త్రాగడం వలన చనిపోతాయని తెలిపారు. దీని నివారణకు ఒకటి నాలుగు నెలల వయసుపైబడిన అన్ని పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలన్నారు. సంవత్సరానికి రెండుపర్యాయాలు ఆరునెలలు టీకాలు వేయించాలని తెలిపారు. బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణకు కూడా టీకా ఇస్తున్నామన్నారు. దీని వ్యాధి లక్షణాలు : వ్యాధి నిరోధక పశువులు ఆడవి మూడవ త్రైమాసికం చూడిలో ఇసుకపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు బ్రూ సెల్లోసిస్ టీకాలు ఎనిమిది నెలల్లోపు ఉండే అన్ని ఆడ పశువులకు తప్పకుండా వేయించాలన్నారు. వ్యాధి బారీన పడిన పశువులను పూర్తిగా ఖననం చేయాలని తెలిపారు. కాబట్టి పశుపోషకులు ఈ విషయాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఇడుపులపాడు టీడీపి నాయకులు



**మార్టూరు, మార్చి 10, ప్రభాతవార్త**
అమెరికా పర్యటన ముగించుకుని నియోజక వర్గానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఇడుపులపాడు టీడీపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెండు లైన్ల రహదారిగా నిర్మాణానికి నిధులు ఇవ్వండి

**- టీడీపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



**దొనకొండ,మార్చి 10,ప్రభాతవార్త**

దర్శి నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన వెంకటాచలంపల్లి దొనకొండ రెండు లైన్ల రహదారిగా నిర్మాణానికి నిధులు ఇవ్వండి. టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సీఎం చంద్రబాబుకు వినతి సానుకూల స్పందన.!!! దర్శి నియోజకవర్గ అభివృద్ధిలో మరో మైలురాయి!! మార్కాపురం పర్యటనకు శనివారం విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకొని దర్శి నియోజకవర్గంలో సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. ముఖ్యంగా వెంకటాచలం పల్లి గ్ని దొనకొండ రహదారి చాలా అవసరమని ఈ రోడ్డును సింగల్ లైన్ డబల్ లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. సుమారు 12 కిలోమీటర్లు పొడవున్న ఈ రోడ్డు అభివృద్ధికి 50 కోట్లు నిధులు అవసరం అవుతాయని ప్రాథమిక అంచనాలు అధికారులు వేశారని డాక్టర్ లక్ష్మీ సీఎం గారికి తెలిపారు. దొనకొండకు దర్శి మండలాలను చేరుకునేందుకు ప్రజలకు ఈ రోడ్డు అభివృద్ధి ద్వారా సాధ్యమవుతుందని ఆమె వివరించారు. అంతేకాక విజయవాడ, పొదిలి, వినుకొండ వంటి ప్రధాన పట్టణాలకు చేరుకునేందుకు కూడా ఈ రహదారి అవసరమని ఆమె వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు అని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి అభివృద్ధిలో వెంకటాచలం పల్లి గ్ని దొనకొండ రెండు లైన్ల రహదారి ఒక మలుపు రాయి. ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అన్నదాన ప్రభువు శ్రీకాశిరెడ్డి నాయన



**దొనకొండ,మార్చి 10,ప్రభాతవార్త**

జ్యోతి క్షేత్రములోని శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు అన్నదానం నిర్వహించే వసతి సముదాయాలను భక్తుల వసతి సముదాయాలను ఫారెస్ట్ అధికారులు కూల్చివేస్తున్నారు. ఇంతకు జ్యోతిక్షేత్రం శ్రీ కాశీనాయన ఆశ్రమంపై ఇంత కక్ష్య సాధింపు ఎందుకో...కాశిరెడ్డి నాయన అన్నదానం చేయడం తప్పా..కాశిరెడ్డి నాయన అంటే ఈ కలియుగంలో ప్రత్యక్ష దైవం. కాశిరెడ్డి నాయన ఆశ్రమం అంటే నిరుపేదలకు పిల్లలు లేని తల్లిదండ్రులకు పిల్లలు ఉండి అన్నం పెట్టని తల్లిదండ్రులకు అనాధలకు నిర్భాగ్యులకు కడుపునిండా అన్నం పెట్టే ఒక దేవాలయం. గత 30 సంవత్సరముల నుండి జ్యోతి క్షేత్రములో అన్నదానం జరుగుతున్నది. అక్కడి వసతి సదుపాయాలు భక్తులు మరియు ప్రజా ప్రతినిధులు నిర్మించినవే. అక్కడ వసతి సదుపాయాలు నిర్మించేటప్పుడు ఈ ఫారెస్ట్ అధికారులకు కనబడలేదా? గత 30 సంవత్సరాలు నుండి లేని ఇబ్బంది ఇప్పుడు ఈ ఫారెస్ట్ అధికారులకు ఎందుకు వచ్చింది? ఇంటి నుండి పోయిన ఇంటి పెద్దలు తల్లిదండ్రులు ఎక్కడైనా కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో మాత్రమే దొరుకుతారు. ఎందుకంటే కాశి నాయన ఆశ్రమంలో ఇంత ప్రశాంతత ఇంత అన్నం దొరుకుతుందని. ఇంటి నుంచి వెళ్లిపోయిన ఎవరైనా ముందు కాసిరెడ్డి నాయన ఆశ్రమం లో వెతికినా దొరకని పక్షములో తర్వాతనే పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇస్తారు. జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డినాయనఆశ్రమమును కాపాడండి. ఈ విషయం మనప్రధాన మంత్రికి చేరేలా తీసుకువెళ్లండి .

### వెంకటేశ్వరస్వామి నామాల నిర్మాణానికి శంకుస్థాపన



**బల్లికురవ, మార్చి 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బల్లికురవలో గ్రామ వేవత పోలేరమ్మ ఆలయానికి సమీపంలో శ్రీ వెంకటేశ్వరస్వామి నామాలైన శంకు, చక్ర, నామాల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. వేద పండితులు సుబ్బాచార్యులు ఆధ్వర్యంలో గ్రామస్తులు సమిష్టి సహకారంతో ఈ నిర్మాణం కొనసాగనుంది.

## రసాయనిక వ్యవసాయం వద్దు.. ప్రకృతి వ్యవసాయం ముద్దు

**- జాయిన్ కూప్ ప్రతినిధి ప్రతిమ**



**బల్లికురవ, మార్చి 10, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత వేగవంతంగా అభివృద్ధి చేయడంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తన ప్రత్యేకతను చాటుకోవాలని జాయిన్ కూప్ ప్రతినిధి ప్రతిమ అన్నారు. సోమవారం ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం, రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన నిర్వహించారు. మండల కేంద్రమైన బల్లికురవతో పాటు నక్కబొక్కలపాడు, చెన్నుపల్లి గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం నిర్వహిస్తున్న పావులూరి దానరావు, నాగరాజు, మువ్వ ఆంజనేయులు నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను ఈ బృందం సందర్శించింది. గ్రామ ఐక్య సంఘాల సమావేశంలో ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయాన్ని అజెండగా పెట్టి అన్నదాతలకు అవగాహన కల్పించడం ద్వారా మరింత వేగవంతంగా ప్రకృతి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయా గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాల సందర్శన ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల స్వీయ అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ మాట్లాడుతూ కృతి వ్యవసాయ విధానం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని, పురుగుమందు అవశేషాలు లేని ఆహార పదార్థాలను పండించడం ద్వారా అనేక రకాల వ్యాధుల భారి నుండి మానవులను రక్షించుకోవచ్చు అన్నారు. జీవ వైవిధ్యత పెంపొందుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని, తద్వారా రైతు ఆదాయం మెరుగుపడటంతో పాటు పెట్టుబడులను కూడా నియంత్రించుకోవచ్చని అన్నారు. రైతులంతా రసాయనిక వ్యవసాయ విధానానికి స్వస్తి చెప్పి, ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవలంబించడం ద్వారా మానవ సమాజానికి మేలు చేసిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ రాష్ట్ర ప్రతినిధి సౌమ్య, అడిషనల్ డీపీఎం మోహన్, ఏ.చందన దుర్గ, మాస్టర్ ట్రైనర్ అప్పారావు, యూనిట్ ఇన్‌ఛార్జీలు కల్పన, నాగాంజలి, నాగరాజు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి వితరణ



**బల్లికురవ, మార్చి 10, ప్రభాతవార్త**

మండలంలోని వల్లాపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలోని 165 మంది విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బాదం రామకృష్ణారెడ్డి విద్యార్థులపై మమకారంతో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చింతలరామకృష్ణ, వి.సావిత్రి, పి.వీరాంజనేయులు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## బల్లికురవ వాసికి గౌరవ డాక్టరేట్



**బల్లికురవ, మార్చి 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బల్లికురవకు చెందిన బొంత రాజీవ్ కు ఊటీలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ కేటగిరిలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. రాజీవ్ గత 11 సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో సుధీర్ ఫౌండేషన్ స్థాపించి 125 మంది అనాథ పేద విద్యార్థులకు నర్సరీ నుండి ఇంటర్మీడియట్, వరకు విద్యాబోధన చేయించడంతో పాటు సోషల్ సర్వీస్, స్వచ్ఛంద సేవ నిర్వహిస్తున్నారు. రాజీవ్ సేవలకు గుర్తింపుగా సోమవారం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. రాజీవ్ తండ్రి బొంత కోర్నేలు ఫారెస్టు గార్డుగా బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజీవ్‌కు అభినందనలు తెలియజేశారు.

### ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ చేయూతతో పాఠశాలకు అదనపు సౌకర్యాలు



**బల్లికురవ, మార్చి 10, ప్రభాతవార్త**

ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మండలంలోని కొమ్మినేని వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదనపు హంగులు సమకూరాయి. డైరక్టర్ జేవీ మోహన్‌రావు, పీజీఎన్ఎఫ్ ప్రతినిధి కే.పవన్ కుమార్‌ల చొరవతో రూ.3లక్షల రూపాయలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ రూమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పవన్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తనకు వస్తున్న జీతంలో రూ.30శాతం పాఠశాల్లోని సమస్యలను తీర్చడానికి కేటాయిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం ఏ అవసరం వచ్చినా తామున్నామంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఎఫర్ట్ ప్రతినిధులుగా హాజరైన మురళీకృష్ణ లక్ష్మయ్యలు మాట్లాడుతూ త్వరలో పాఠశాల విద్యార్థులకు అవసరమైన సైకిళ్లను కూడా సమకూరుస్తామన్నారు. ఇన్ని సౌకర్యాలు అందుకుంటున్న విద్యార్థులు మంచి ప్రతిభాపాటవాలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో పేరుపొందే ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామాంజనేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీషిర్డీనాగసాయి బాబా మహాక్షేత్ర మందిర్

## వార్షికోత్సవానికి హాజరు కానున్న శ్రీసునీతా మాతాజీ

**మార్టూరు, మార్చి 10, ప్రభాతవార్త**

మండలంలోని ద్రోణాదుల గ్రామంలోని శ్రీషిర్డీనాగసాయి బాబా మహాక్షేత్ర మందిర్ 35వ వార్షికోత్సవం సందర్భంగా యుఎస్ఏకు చెందిన ఎంఆర్ఎస్ లక్ష్మీ రాజశేఖర్ సహాయ సహకారాలతో పూణె నుండి యాంథిటిక్ మహావతార బాబా ధాన్య హీలింగ్ సెంటర్ నుండి సునీతా మాతాజీ ఈనెల 12న బుధవారం 10గంటలకు రానున్నారని, అందరూ పాల్గొని శ్రీసునీతామాతాజీ ఆశీస్సులు పొందాల్సిందిగా శ్రీషిర్డీ నాగసాయి బాబా మందిర కార్యదర్శి చిన్నం చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### "యువతపోరు" గోడపత్రికావిష్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెంరూరల్, మార్చి 10, ప్రభాతవార్త**

మార్చి 12వ తేదీన ఒంగోలులో నిర్వహించే యువతపోరు గోడపత్రికను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించి విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. మీ పిల్లల కోసం చేసే ఈ పోరుబాటలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మాకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలా రెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, సర్పంచ్ అరుణాబాయి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం



**బేస్తవారిపేట, మార్చి 10, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమని బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి అన్నారు. బేస్తవారిపేట పట్టణంలోని ఒంగోలు జాతీయ రహదారిపై సోమవారం ఎస్సై రవీంద్రారెడ్డి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమని అలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి బ్రీతింగ్ ఎనలైజర్‌లతో పరీక్షలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న పలు వాహనదారులను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్త్రీల విజ్ఞానం కోసం పోరాటం చేసిన యోధురాలు సావిత్రిబాయి పూలే



**గిద్దలూరు మార్చి 10, ప్రభాతవార్త**

స్త్రీల విజ్ఞానం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప సామాజిక యోధురాలు సావిత్రిబాయి పూలే అని స్థానిక గ్రంథపాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో యువప్రగతిపథం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతోమందికి విజ్ఞానాన్ని అందించిన దివ్యజ్యోతి ఆమె అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువప్రగతిపథం స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్యక్షులు పగిడి వేణుగోపాల్, విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి, యువ ప్రగతిపథం స్వచ్ఛంధ సేవాసంస్థ సభ్యులు సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, సమీర్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ యువత పోరుకు ఏకం కావాలి

**- గిద్దలూరు వైసిపి సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి**



**గిద్దలూరు మార్చి 10, ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదీన జరుగబోయే వైఎస్సార్సీపి యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులందరూ ఏకం కావాలని మార్కాపురం మాజీ శాసన సభ్యులు, గిద్దలూరు వైఎస్సార్సీపి సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయంలో ఆయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్సీపి యువత పోరు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేస్తున్నామని కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ షేక్ సుమయకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి



**గిద్దలూరు మార్చి 10, ప్రభాతవార్త**

మండంలోని సంజీవరాయునిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుమయ మాస్టర్ ఆఫ్ సర్జరీ (ప్రసూతి గైనకాలజీ) విభాగంలో ఉన్నత చదువులు చదవడానికి వెళ్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం వైద్యురాలు సుమయను ఆమె నేరుగా కలిసి తమ అభినందనలు తెలిపారు. వృత్తిపరంగా ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సుమయ మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డిని పూలమాల, శాలువాతో సత్కరించారు.

### పొదిలి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలు ప్రారంభం



**కొనకనమిట్ల, మార్చి 10, ప్రభాతవార్త**

పొదిలి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం పొగాకు అమ్మకాల ప్రారంభ మయ్యాయి. గుంటూరు కేంద్ర కార్యాలయం నుంచి పరిశీలకులుగా వచ్చిన జే.సురేఖ పొగాకు వేలంను ప్రారంభించారు. ఆముదాలపల్లి, సలకనూతల, కలగొట్ల, వాగుమడుగు తదితర గ్రామాల నుండి ఎంపిక చేసిన 27 బేళ్లను వేలమునకు అనుమతించారు. మొత్తంగా వివిధ కంపెనీలకు చెందిన 9 మంది వ్యాపారులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు. ఆరుగురు వ్యాపారులు పొగాకును కొనుగోలు చేయటం జరిగింది. వేలం ప్రారంభం సందర్భంగా పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయం గుంటూరు నుంచి పరిశీలకులుగా వచ్చి ఆక్షన్ సూపరింటెండెంట్ జే.సురేఖ మాట్లాడుతూ అన్య పదార్థాలు లేకుండా నాణ్యతగా పొగాకు బేళ్లను కట్టుకోవాలన్నారు. మండేలను శుభ్రంగా, ఆవిరి కాకుండా ఉంచుకోవాలని నాణ్యమైన పొగాకు బేళ్లకు మంచి ధర ఉంటుందన్నారు. ఎస్‌జీవో వై.పార్వతి, వేలం నిర్వహణ అధికారి గిరి రాజ్ కుమార్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 పలికింది.

## పొగాకు కొనుగోలు ప్రారంభం

**పొన్నలూరు, మార్చి 10, ప్రభాతవార్త**



2024-25 సంవత్సరం పంట కాలానికి సంబంధించి పొగాకు కొనుగోలు 26వ నెంబర్ వేలం కేంద్రంలో సోమవారం పొగాకు బోర్డు వారు ప్రారంభించారు. మొదటి రోజు మండలంలోని తిమ్మపాలెం గ్రామానికి చెందిన రైతులు 18 బేళ్ళు వేలం కేంద్రానికి తీసుకురాగా 18 బేళ్ళు క్వింటాకు రూ.28000లు వంతున వ్యాపారులు కొనుగోలు చేశారు. పొగాకు వేలం కేంద్రాన్ని వేలం నిర్వహణ అధికారి మేడ కిరణ్, సెక్రటరీ దివి వేణుగోపాల్ పరిశీలించారు.

### శ్రీరంగనాయక స్వామి ఆలయ అభివృద్ధిపై

## అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ముత్తుముల

**- అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని అసెంబ్లీలో ప్రస్థావన**



**గిద్దలూరు ,మార్చి 10, ప్రభాతవార్త**

గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయ అభివృద్ధిపై గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అసెంబ్లీలో గళమెత్తారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్పీకర్ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం ఎంతో ప్రాశస్థ్యం ఉన్న ఆలయమని, ఇక్కడకు వేలాదిమంది భక్తులు వస్తుంటారని, ఆలయ ప్రధాన భవనం 22 - 16యార్డుల విస్తరణలో ఉన్నదని అందులోనే ధార్మిక ఆచారాలు, పూజా విధానాలు, భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకొనుచున్నారని 1897 మార్చి 7వ తేదీన ప్రచురితమైన గెజిట్‌లో ఆలయ ప్రధాన భవనానికి 60 - 40 యార్డుల స్థలం కేటాయించి ఉన్నారన్నారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగటం వలన, భక్తులకు అసౌకర్యంగా ఉన్నదని, ఆలయంలో సౌకర్యాల కల్పనకు సదరు స్థలానికి కొలతలు వేసి మార్కింగ్ వేయాలని అటవీశాఖ అధికారులను ఎన్నిమార్లు కోరిననూ మ్యాప్ లభించలేదని, వాయిదా వేస్తూ వచ్చి ఉన్నారన్నారు. కావున అటవీశాఖ మంత్రి వెంటనే స్పందించి ఎంతో ప్రాశస్థ్యం కలిగిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు చేసుకొనుటకు, భక్తులకు సౌకర్యాలు కల్పించుకొనుటకు అటవీశాఖ వారి ద్వారా అనుమతులు ఇప్పించాలని ఆయన కోరారు.

## 12న వైసీపీ యువత ఫీజు పోరును జయప్రదం చేయండి



**కొనకనమిట్ల, మార్చి 10, ప్రభాతవార్త**

వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే యువత ఫీజు పోరు కార్యక్రమ పోస్టర్‌ను కంభం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం నియోజకవర్గం వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవరెడ్డి నాయకులతో కలిసి సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉడుముల మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలు, ఫీజు పోరుపై పెద్ద ఎత్తున యువత పాల్గొని నిరసన తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపీపీమ మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ మండల అధ్యక్షులు మోరా శంకర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు శిరుగురి కోటేశ్వరరావు, మరవత్తు వెంకటేశ్వరరెడ్డి, మొర రమణారెడ్డి, తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

## 9 మందికి కు.ని ఆపరేషన్‌లు



**కొనకనమిట్ల, మార్చి 10, ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి ఎస్సీ బాలయ్య సోమవారం తెలిపారు. కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి, మర్రిపూడి, కనిగిరి, దొనకొండ మండలాల నుంచి వచ్చిన మహిళలకుఈ ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ప్రోత్సాహక నగదును బ్యాంకు అకౌంట్ నందు జమ చేయడం జరుగుతుందన్నారు. వీరితో పాటు మహిళా వైద్యాధికారి కే.సురేఖ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### నర్సింగ్ విద్యార్థినులు సమాజ సేవలో పాల్గొనడం అభినందనీయం

**- తహశీల్దార్ సుజన్ కుమార్**



**మద్దిపాడు, మార్చి 10, ప్రభాతవార్త**

నర్సింగ్ విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా సమాజ సేవలో పాల్గొనడం అభినందనీయమని మండల తహశీల్దార్ సుజన్ కుమార్ అన్నారు. సోమవారం మండల పీహెచ్‌సీ కేంద్రంలో రిమ్స్ నర్సింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా క్యాంపును ప్రారంభిస్తూ తహశీల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీఓ వర ప్రసాద్, ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ అంటేనే సేవ అని పైగా ఆ విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్తులలో ఆలోచన కలిగే విధంగా వారికి పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఎంపీడీఓ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం మద్దిపాడును ఎంచుకోవడం పట్ల వారిని అభినందించారు. ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించవచ్చని తెలిపారు. పీహెచ్‌సీ డాక్టర్లు శిరీష, వినీలలు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, మద్దిపాడులో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల క్యాంపు ఆఫీసర్‌కు అభినందనలు తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులు చిన్నారులకు, చంటి బిడ్డల తల్లులకు, 16 సంవత్సరాల లోపు విద్యార్థులకు వ్యాక్సిన్ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహిస్తారో తెలుసుకోవాలని అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వ్యక్తుల ఆహారపు అలవాట్ల వలన ఏర్పడే జబ్బులు గురించి అవగాహన పెంచుకోవాలని ఎటువంటి పదార్థాలు వాడితే అనారోగ్యం పాలు కాకుండా ఉంటారో ఉదాహరణంగా గ్రామస్తులకు వివరిస్తే బాగుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రిమ్స్ కళాశాల అధ్యాపకులు వరలక్ష్మీ, ధనలక్ష్మీ, భువనేశ్వరి, అనురాధ, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో మోసం, నయవంచనాలు

**- మాజీ మంత్రి మేరుగ నాగార్జున**



**మద్దిపాడు, మార్చి 10, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో మోసం, వంచనలే ఉంటాయని మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మేరుగ నాగార్జున అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం కార్యకర్తలు, నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని లక్షలాది ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యోగం లేని యువకులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసి రాజకీయం చేశారని, పదవి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలోకి తొక్కారని విమర్శించారు. విద్యార్థులకు ఐదు త్రైమాసికాలుగా ఫీజు రియింబర్స్ మెంట్ డబ్బులు, వసతి దీవెనకు సంబంధించి రూ.4600 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా ఇంత వరకు దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే అందులో ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభమైన దశలో మొత్తం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను రద్దు చేయవద్దని పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి కళాశాలలను నడిపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన విద్యా దీవెన వసతి దీవెన అమ్మ ఒడి వంటి పథకాలను పూర్తిగా ఈ రాష్ట్రంలో ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మరో వైపు రైతులు మద్దతు ధర లేక విలవిల్లాడిపోతున్నారని మిర్చి పంటను వేసిన రైతులకు గతంలో 28 వేల రూపాయలు వరకు ఒక క్వింటాలు ధర వస్తే ప్రస్తుతం చంద్రబాబు ధర విషయంలో కేంద్రం రూ.11000 ఇస్తుందని చెప్పి తప్పుకున్నారు, కానీ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించడంలో జాప్యం చేస్తూ కేంద్రం ఇస్తున్న డబ్బులు ఇస్తామని అంటున్నారని ఎవరి ముక్కులో పెట్టడానికి అ డబ్బులు సరిపోతాయో చెప్పాలని అన్నారు. పత్తి, వరి రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని ఒక పక్క రైతులు విద్యార్థులు, యువకులు ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని ఆ కోణంలోనే రైతులకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు మోమోరాండం ఇచ్చామని, విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరగొట్టిన క్రమంలో వైసీపీ బాధ్యతాయుతంగా ఇది అన్యాయం అంటూ రాష్ట్రం మొత్తం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చామని, ఈనెల 12న యువత పోరు కార్యక్రమం తీసుకొని యువతకు సంబంధించిన పలు విషయాలపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యేబూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలవడానికి తరలిరావాలని సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లే లాగా కార్యక్రమం నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు విద్యార్థులే కాకుండా మోస పోయిన ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందుగా ఆయన యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన వెంట సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షులు వాకా కోటిరెడ్డి, పైనం ప్రభాకర్, పైడిపాటి వెంకటరావు, నాదెండ్ల మహేష్, రామాంజనేయులు, పల్లపాటిఅన్వేష్, దుద్దువినోద్, సురేష్ పాల్గొన్నారు.

## ప్రజలను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**దర్శి, మార్చి 10, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలో ఎన్నెస్పీ కాలనీ ఆవరణలో శ్రీ కనకదుర్గ అమ్మవారి 13వ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. రాత్రి కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో వేంచేసి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలని ఆకర్షించాయి. తొలుత ఉదయం 5గంటల నుంచి భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కనకదుర్గ అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. 9గంటలకు భజన కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం 12గంటలకు అన్నవితరణ చేశారు. అనంతరం సాయంత్రం 6గంటల నుండి వెలమ సంఘం మహిళలచే కోలాటం ప్రదర్శించారు. తదుపరి నరసరావుపేట కోకిల ఆర్కెస్ట్రాకు చెందిన పాటకచ్చేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన జనసేన ఇన్‌ఛార్జీ వరికూటి నాగరాజు

**దర్శి, మార్చి 10, ప్రభాతవార్త**




దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణని సోమవారం పొదిలిలో రోడ్డులో ఉన్న తన కార్యాలయంలో జనసేన నాయకులు, కనిగిరినియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జీ వరికూటి నాగరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై డీఎస్పీతో మాట్లాడటం జరిగింది. జనసైనికులకు అండగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్ అందజేత

**దర్శి,మార్చి 10, ప్రభాతవార్త**



స్థానిక బాలికోన్నత పాఠశాలలో మానవత డైరక్టర్, హైస్కూల్ హెచ్ఎం ఖాదర్ మస్తాన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విచ్చేసిన వక్తలు విద్యార్థినీలు పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో అత్యధిక మార్కులు ఎలా సాధించాలో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. తదుపరి మెటీరియల్‌తో పాటుగా ప్రీ ఫైనల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు రాజకేశవరెడ్డి ఇవ్వగా, చింతా తిరుపతిరెడ్డి ఫైనల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించే వారికి రూ.3వేలు, రూ.2500లు, రూ.2వేలు చొప్పున ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి గొర్రెపాటి వేణు, డైరక్టర్స్ పి.రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జే.సుశీలమ్మ, సీహెచ్ తిరుపతిరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థుల పరీక్ష మెటీరియల్ బహుకరణ

**దర్శి మార్చి 10, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నేడు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మానవత సంస్థ అధ్యక్షులు దేవతి వరప్రసాద్ విద్యార్థులకు నగదు బహుమానం అందజేశారు. అధిక మార్కులు సాధించే విద్యార్థులకు నగదు బహుమానం అందజేయగలనని తిరుపతిరెడ్డి వాగ్ధానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, వేణురాజు, కేశవరెడ్డి, సుశీల, సుబ్బారెడ్డి, కబీర్ పాల్గొన్నారు.

## ప్రకృతి సాగులో పండించిన కూరగాయాల సంత

**ముండ్లమూరు, మార్చి 10, ప్రభాతవార్త**



ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయాల సంతను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రభుత్వ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ శాఖలో పని చేస్తున్న మాస్టర్ ట్రైనర్స్, యూనిట్ ఇన్‌ఛార్జీలు, ఐసీఆర్పీలు ప్రతి ఒక్కరూ వారి వారి సొంత పొలంలో 0.20 సెంట్లు భూమిలో ఆకు కూరలు, తీగజాతి దుంప జాతి కూరగాయాలు పండించడం జరుగుతుంది. వారు వేసిన ఏటీఎం మోడల్ కూరగాయాల పంటల సాగులో ఎలాంటి ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయాలు, ఘనజీవామృతం, జీవామృతం పిచికారి చేసి కూరగాయాలను పండిస్తారు. వారు పండించిన కూరగాయాలను ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంత ఏర్పాటు చేసి ఉద్యోగులకు, రైతులకు అమ్మటం జరుగుతుంది. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జీలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకు కూరలు, కూరగాయాలు తినడం వల్ల ఎలాంటి రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చుని అన్నారు. ప్రతి మహిళ, ప్రతి ఉద్యోగి తమతమ ఇంటి పెరటిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి కూరగాయాలు, ఆకు కూరలు పండించుకుంటే ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు ఎం.కోటయ్య, ఎం.వేణుగోపాల్, డీఎంఎంటి నరేష్, ఐసీఆర్పీలు బి.పేరయ్య చౌదరి, బి.వాణి, చంద్రలీల, వి.ఆశోక్ కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు నివాళులు

**చీమకుర్తి, మార్చి 10, ప్రభాతవార్త**



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే పుణ్యతిథి కార్యక్రమంలో ఉన్నతంగా ఎదగాలని జేవీపీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు కోరారు. చీమకుర్తి యూటీఎఫ్ కార్యాలయం నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, చదువుల తల్లి, మంచి రచయిత ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మా జ్యోతీరావ్ పూలే గారి సతీమణి శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతిని సోమవారం సందర్భంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా ప్రజాకవి పిన్నికి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సభలో ముఖ్య అతిథులు సీనియర్ బీసీ నాయకులు ఉప్పుతోల నారాయణ, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొల్లిపు రాఘవరావు, బీసీ సీనియర్ నాయకులు తెలమేకల గాంధీ, మల్లి లక్ష్మీనారాయణ ఆమె గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అణగారిన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు మద్దాలి రాఘవరావు, యుటిఎఫ్ నాయకులు చల్ల శ్రీనివాసరావు, నల్లమోటు హరి ప్రసాదరావు, మున్నెం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ భాష, మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, వైఎస్ భారతి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పాటిబండ్ల రాజ సులోచన, టీడీపీ నాయకులు దొంతు సోమయ్య, పసుపులేటి వెంకట్రావు, పరాల రంగా, గొడుగుల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - 12న జరగనున్న ధర్నాను జయప్రదం చేయండి

**చీరాల టౌన్, మార్చి10, ప్రభాతవార్త**

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ బొగిగల జైసన్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌లో వైసీపీ నేతలు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి మేరుగ నాగార్జున పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ సూచనలతో ఇదయుల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫీజు పోరు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాను వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇచ్చిన ప్రతి హామీకి గతంలో వైసీపీ కట్టుబడి ఆ రీతిగా పని చేసే అందరికి సంక్షేమ పథకాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే జరిగిన ఎన్నికలలో అధికారం కోసం సీఎం చంద్రబాబు ప్రజలకు అనేక హామీలను చెప్పి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అన్ని రంగాల ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు పేరుతో విద్యా వ్యవస్థ అభివృద్ధి చేశారని అయితే చంద్రబాబు మాత్రం పేద విద్యార్థులపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టి వారు చదువుకోకూడదని కుట్రలు చేస్తున్నారు అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన నిలిపివేసి డిగ్రీ, ఇంజనీరింగ్ డాక్టర్ చదువులను నీరు గార్చేలా చెత్త బుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారు అన్నారు. యువతకు నిరుద్యోగ భృతిని ఇస్తామని హామీఇచ్చిన కూటమి ప్రభుత్వం రూ.7200 కోట్లు ఖర్చు అవుతుందని ఉద్దేశంతోనే ఆ పథకం ను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం ఆధీనంలోనే మెడికల్ కళాశాలలను నడపాలన్నారు. ఇలాంటి అనేక అంశాలపై ఈనెల 12న ఏర్పాటు చేయనున్న ధర్నాను అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యాతం మేరి బాబు, కావూరి రమణారావు, గవిని శ్రీనివాసరావు, కొడూరి ప్రసాద్, వాసిమళ్ళ వాసు బాబు, సంగుల జాన్, చిరంజీవి, పలువురు పాల్గొన్నారు.

## మహిళకు ఆర్థిక సాయం

**చీరాల, మార్చి 10, ప్రభాతవార్త**



చీరాల మండలం వాడరేవు గ్రామంలో నివాసం ఉంటునటువంటి ఏరిపిల్లి రమణమ్మ ఇటీవల కాలంలో ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుంది.ఏ విధమైన తిండి తినలేక తిన్నది వాంతులు అవుతూ అనారోగ్యంతో మంచాన పడి ఉండటం వల్ల ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఉన్న డబ్బులన్నీ అయిపోయి మందులు తీసుకోవటానికి కూడా డబ్బులు లేక గతనెలలో ముందులు కూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారి కుటుంబం గురించి గోగు శివ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారి దృష్టికి తీసుకురాగా అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ సభ్యులు అందరూ కలిసి వారికి మందుల ఖర్చు నిమిత్తం రూ.5వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో కొండపాటూఉ అనిల్ కుమార్, కొండపాటూరు గోపి, గోగు శివ, షేక్ అప్జల్, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి బాధితురాలికి మందుల నిమిత్తం రూ.5వేలు అందించినందుకు అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పదో తరగతి చదువు పదిలం

**చీరాల, మార్చి 10, ప్రభాతవార్త**



జీవితంలో ఉన్నత స్థితికి చేరడానికి పదో తరగతి చదువు ఎంతో ముఖ్యమని అటువంటి విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 17వ తేదీ నుండి జరగబోవు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న సందర్భంగా సోమవారం ఏపీ మోడల్ స్కూల్ చీరాల నందు కృతి ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని ఆమె భర్త పట్టు ప్రదీప్‌ల సహాయ సహకారాలతో ఎస్ఎంసీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు, ఎస్ఎంసీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్సిల్, పెన్,సార్నర్, ఎరైజర్ వంటి పరీక్షా సామాగ్రిని అందించారు .ఈ సందర్భంగా కృతి ఫైండేషన్ చైర్మన్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థితికి చేరడానికి విద్యార్థినీ, విద్యార్థులకు పదో తరగతి చదువు పదిలంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, రానున్న పరీక్షలలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష భాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బట్టు ప్రదీప్, దగ్గుబాటి ఆంబాబు, పలువురు ఎస్ఎంసీ సైభ్యులు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సుల్తానా, మహేష్, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు హేమచంద్ర శ్రీనివాస్, ఆనంద్, సువార్త, శివ లీల, దివ్యభారతి, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఘన సన్మానం

**వేటపాలెం, మార్చి 10, ప్రభాతవార్త**



మండలంలోని పందిళ్ళపల్లి హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖరరావు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు నేటి కుటుంబ, సమాజం, వివిధ రంగాల అభివృద్ధిలో మహిళల పాత్ర, గొప్పతనాన్ని గురించి, ఇంకా చట్ట సభలలో మహిళలకు మరిన్ని సట్లు కేటాయించినట్లయితే పురుషులు కంటే ధీటుగా రాణిస్తారని అన్నారు. ఇంకా నేటి సమాజంలో పని ప్రదేశంలో కుటుంబంలో విద్యను అభ్యసించే విద్యాసంస్థలలో మహిళల పట్ల అనేక వివక్షతలు, దాడులు కొనసాగుతున్నాయని, వాటిని అరట్టాలంటే మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు మరింత కట్టుదిట్టంగా ప్రభుత్వాలు అమలు పరచాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, కమిటీ సభ్యులు పిచ్చుక ఝాన్సీ రాణి, రొండా శివపార్వతి, గద్దె ఉషారాణి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినీలను, మహిళా నాన్ టీచింగ్ స్టాఫ్‌ను బొకేలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థినీలు తమ టీచర్లపై పూల వాన కురిపించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, వీఎల్ నరసింహం, ఎద్దు రత్నం, తోట వెంకటేశ్వర్లు, కొండపి హరీష్ పాల్గొని అభినందనలు తెలిపారు.

## సావిత్రి బాయి పూలే 28వ వర్ధంతి వేడుక

**చీరాల, మార్చి 10, ప్రభాతవార్త**




చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమ కారాణి సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా చీరాల కేజీఎం బాలికల పాఠశాల యందు 10వ తరగతి చదువుతున్న బాలికలకు రూ.5వేలు విలువ గల పరీక్ష ప్యాడ్స్,పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, బిస్కెట్ ప్యాకెట్లు ప్రధానోపాధ్యాయులు తవ్వ కృష్ణమోహన్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, దారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, దరియా సాహెబ్, డీవీ సురేష్, రామబ్రహ్మం, శివాంజనేయప్రసాద్, డాక్టర్ బాబు రావు, వీరాంజనేయులు, ఉపాధ్యాయులు హైమావతి, శ్రీదేవి, ప్రభాకరరావు, కృష్ణారెడ్డి, జయ చంద్రబాబు, బాలికలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి - లక్ష్మీ నరసయ్య

**చీరాల టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్పీ ఎస్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ పోతుకట్ల గ్రామానికి చెందిన కోట చైతన్యను అదే గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన వ్యక్తులు అవమానించి కించపరిచే మాటలతో హింసించడంతో మనస్థాపానికి గురై పురుగు మందు తాగి గత సంవత్సరం నవంబర్ నెలలో చనిపోయిందని చనిపోయే క్రమంలో గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో పోలీసులకు ఇచ్చిన మరణం వాంగ్మూలంలో తను ఎవరు వల్ల చనిపోతున్నాను అనే వివరాలును క్షుణ్ణంగా చెప్పినప్పటికి పర్చూరు పోలీసు స్టేషన్‌లో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయకుండా అప్పటి నుంచి కాలయాపన చేస్తూ తాత్కాలికంగా కేసులు నమోదు చేశారని బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్య తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని సరైన విచారణ చేపట్టాలని ఆయన అన్నారు. బాధితులకు న్యాయం జరగని పక్షాన భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకుని ఉద్యమానికి సిద్ధమవుతామని ఆయన అన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం, బాపట్ల పట్టణ అధ్యక్షులు తాళ్లూరి రాజేష్ మాదిగ, పాగాలా జాన్‌తో పాటు వెంకటేష్, పందిల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో సత్తా చాటుతున్న గాయత్రి

**వేటపాలెం, మార్చి 10, ప్రభాతవార్త**



ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ ఒంగోలులోని మినీ స్టేడియంలో ఈనెల 9న ఆదివారం నిర్వహించారు. ఈపోటీల నందు వేటపాలెం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని గాయత్రి సెలెక్ట్ అయినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఫణి సత్యనారాయణ ఎలియజేశారు. గాయత్రి మార్చ్ నెలలో కడపులోని పులివెందులలో జరగనున్న సబ్ జూనియర్స్ టోర్నమెర్‌కు సెలెక్ట్ అయినందుకు స్కూల్ డీలు కోటేశ్వరమ్మ, శ్రావణి, అధ్యాపక బృందం విద్యార్థులు గాయత్రికి అభినందనలు తెలిపారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రాష్ట్ర యూనిట్‌గా జరగాలి

### - ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్

**ఒంగోలు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రాష్ట్ర యూనిట్‌గా జనాభా దామాషా ప్రకారం జరగాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకై 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమించగా 1996లో అప్పటి టిడిపి ప్రభుత్వం రామచంద్రరాజు కమీషన్ సిఫార్సుల ప్రకారం అమలు చేసిందని, తదుపరి కొన్ని శక్తులు అడ్డుకోవడం చూశామని, 2007లో ఉషామెహరా కమీషన్ సిఫార్సులు ఆమోద ముద్ర వేశాక ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. గత ఏడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఆ ప్రకారం రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేసుకోవచ్చున్నారు. గతంలో కమీషన్ సిపార్సులు జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజరే ్వషన్ వర్గీకరణ అమలు చేయాలని నిర్దేశించాయని, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమీషన్ ఎదుట అదే విషయాన్ని ప్రస్తావించి వినతి పత్రాలు సమర్పించామన్నారు. జిల్లా యూనిట్‌గా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఆమోద యోగ్యం కాదని, తెలంగాణలో మాదిరి రాష్ట్ర యూనిట్‌గా అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న కార్యదర్శి అరవిందరెడ్డి

**పామూరు, మార్చి 10, ప్రభాతవార్త**



పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని 18 వార్డుల్లో గల వివిధ వీధుల్లో పారిశుధ్య మెరుగుకు పంచాయతీ కార్యదర్శి అరవిందరెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. ముఖ్యంగా ఆక్రమణలతో కాలువలు కుచించుకుపోయి మురుగునీరు నిల్వ ఉంటూ దుర్గంధం వెదజల్లుతున్న ప్రాంతాల్లో జేసీబీల సహాయంతో మురుగునీటిని తొలగిస్తూ ఆయా ప్రాంతాల్లో ప్రజలకు సౌలభ్యం కలిగిస్తున్నారు. సీఎస్‌పురం రోడ్డు, పేట, పాత స్టేట్‌బ్యాంకు లైన్లలో సోమవారం నాడు ఎస్కేలేటర్ సాయంతో పూడికతీత పనులు చేపట్టారు. దుకాణ యజమానులతో చర్చించి ఆక్రమించుకున్న స్థలాలను ఖాళీ చేయించి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలించి ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లకుండా చూస్తున్నారు. ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆరవిందరెడ్డి తెలిపారు. పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా తమ సమస్యను తెలిపినచో ప్రాధాన్యతను బట్టి ఆ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని అరవిందరెడ్డి తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణి, సిబ్బంది నవీన్, ఇర్రి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**పామూరు, మార్చి 10, ప్రభాతవార్త**



చాలీచాలని వేతనాలతో కడు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 17న జరుపు తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సైటీయు జిల్లా కార్యదర్శి కొమ్మల పాటి మాల్యాద్రి తెలిపారు. చాలీచాలని జీతాలతో ప్రస్తుతం ఇబ్బడిముబ్బడిగా పెరిగిన నిత్యవసర సరుకులతో అర్ధాకలితో గడుపుతున్నారని అన్నారు. కనీస వేతన చట్టం అమలుకు ప్రభుత్వాలు ఎన్నో పర్యాయాలు సంప్రదింపులు జరిపినప్పటికి ఎలక్షన్ ముందు నాయకుల హామీలు గుప్పించడం తప్ప అధికారం చేపట్టాక ఆ ఊసే ఎత్తక పేదల కడుపులు కొడుతున్నారని విమర్శలు గుప్పించారు. సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని, టెండరు విధానాన్ని రుద్దు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి భీమా సౌకర్యం కల్పించి, గుర్తింపు కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని మాల్యాద్రి కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, మూడు నెలల పెండింగ్ వేతనాలు మంజూరు చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, పలు రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈవోపీఆర్డీ జీవీ అరవిందరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచూరి ప్రకాశం, మాలకొండయ్య, కొండమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ

**కనిగిరి, మార్చి 10, ప్రభాతవార్త**




రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన వైసీపీ నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన నిధులను విడుదల చేయాలని, నిరుద్యోగులకు నెల రూ.3వేలు భృతి అందజేయాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 12న ఒంగోలులో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు దద్దాల నారాయణ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఒకే రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించిన దద్దాల

**కనిగిరి, మార్చి 10, ప్రభాతవార్త**



మహిళా విద్యా ఉద్యమానికి ఆద్యతగా నిలిచిన సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సంధ్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి, మహిళల విద్య కోసం అనేక కష్టాలు ఎదుర్కొన్నామని, ఆమెచేసిన సేవలు ఎప్పటికి గుర్తుంచుకోవాల్సినవని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఒకేరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్‌రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, ఎస్‌విఎస్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైనికల్ వెల్ఫేర్‌కి లక్ష రూపాయల విరాళం

### - చీరాల వెలుగు మండల ఏపీఎంను అభినందించిన జాయింట్ కలెక్టర్ జైన్

**చీరాల టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**




బాపట్ల జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి లక్ష రూపాయలు విరాళం అందజేసిన చీరాల స్వయం సహాయక సంఘాలసభ్యులు, చీరాల వెలుగు ఏపీఎం కే.మధుసూదన్‌రావును సత్కరించి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎం కే.మధుసూదన్‌రావు మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ బాపట్ల జిల్లా ఐబీ విభాగం డిసెంబర్ ఏడున సాయుధ దళాల జెండా దినోత్సవంను పురస్కరించుకుని జవాన్లు, నావికుల, వైమానిక సిబ్బంది వారిపై ఆధారపడిన కుటుంబాలు, పునరావాసం కోసం స్వయం సహాయక బృందం సభ్యుల నుండి విరాళాలు సభ్యులకు రూ.10 చొప్పున సేకరించాలని ఆదేశం ఇవ్వగా దీనిలో భాగంగా చీరాల మండలంలో 56 గ్రామ సంఘాలు, 1949 స్వయం సహాయక సంఘాల సభ్యులు ఒక్కొక్క సభ్యురాలు 10 రూపాయలు చొప్పున గ్రూపు సభ్యులు వంద రూపాయల చొప్పున జిల్లా సైనిక్ వెల్ఫేర్ వారికి లక్ష రూపాయలు వసూళ్లు చేసి వారికి అందించడం జరిగిందని సహకరించిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రతి ఒక్కరు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - షేక్ జిలాని

**చీరాల టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని డిమాండ్ చేశారు. సోమవారం చీరాల మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది గడుస్తున్నప్పటికి అర్హులైన పేదలను ప్రభుత్వం గుర్తించలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు.

11-3Pg5.qxd:11-3Pg5.qxd 01/01/01 6:48 AM Page 1



# సిరియాలో ముదిరిన అంతర్యుద్ధం

## 48 గంటల్లో 745 ప్రతీకార హత్యలు, వీధుల్లో ఎటుచూసినా శవాలే..



**డమాస్కస్, మార్చి 10:** సిరియాలో అంతర్యుద్ధం తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు చోటుచేసుకొన్నాయి. చాలా ప్రాంతాల్లోని మైనారిటీలైన అలావైట్లను అణచివేసే దిశగా ఈ దాడులు జరుగుతున్నాయి. గురువారం అసత్ మద్దతుదారులపై హెచ్‌టిఎస్ ప్రభుత్వానికి అనుకూల సాయుధులు దాడులు చేయడంతో ఘర్షణలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అసద్ మద్దతుదారులను వెతికి మరీ చంపుతున్నట్లు ఓ బాధితుతు వెల్లడించాడు. వీధుల్లో శవాలు పడి ఉన్నాయని మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బనియాస్ అనే ప్రాంతంలో రోహిబ్ కమెల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి బాత్రూమ్‌లో దాక్కొని ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఈ విషయాన్ని అతడే ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాడు. 'మా పొరుగు వారిపై సాయుధ మిలిటెంట్లు దాడులు చేస్తుండటంతో మేము లైట్లు ఆర్పేసి దాకొన్నాము. వీధుల్లో మృతదేహాలున్నాయి. ఈ పిల్లలు ఏం తప్పు చేశారు. అసద్ పాలన అంతం కావడానికి వీరు కూడా మద్దతు పలికారు' అని కమెల్ వెల్లడించాడు. ఇక సమీర్ హైదర్ అనే బాధితుడు మాట్లాడుతూ తన ఇంటిలోకి సాయుధులు చొచ్చుకొచ్చి తన ఇద్దరు సోదరులు, అల్లుడిని హత్య చేసినట్లు వెల్లడించాడు. వాస్తవానికి అతడు అలావైట్ వర్గానికి చెందినా సుదీర్ఘ కాలంగా అసద్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాడు. దాదాపు పదేళ్ల జైలులో గడిపాడు. ఇక రేవు నగరమైన లటాకియాలో పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం అధిపతి యాసిర్ సబౌహ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతడి ఇంటి ఎదుటే మృతదేహాన్ని పడేశారు. ఈ తీర ప్రాంత నగరంలో అలావైట్లు అత్యధికంగా ఉంటారు. ప్రస్తుతం అక్కడే అత్యధిక హింస చోటుచేసుకుంటోంది. మొత్తంగా మార్చి 6నుంచి ఈ హింసలో 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది.

మరోవైపు దేశంలో తాజాగా చెలరేగిన హింసపై దర్యాప్తు చేస్తామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్‌షారా ఓ విడియో సందేశంలో పేర్కొన్నారు. అదే సమయంలో అసద్ వర్గానికి చెందినవారు, విదేశీ శక్తుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ప్రస్తుతం తాము సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నామన్నారు. సరికొత్త ముప్పును తాము ఎదుర్కొంటున్నామన్నారు. తమ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా లాగుతున్నారన్నారు.

సిరియాలో అలావైట్లు మతపరమైన మైనారిటీలు దేశ జనాభాలో వారు 12 శాతం ఉంటారు. వారి మూలాలు షియా ముస్లింలలో ఉన్నాయి. అయితే వారి విశ్వాసాలు, పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చారిత్రకంగా చూస్తే అలావైట్లు సిరియా తీర ప్రాంతంలో ఉంటారు. అదీ లటాకియా, టార్టస్‌లలో అధికంగా ఉంటారు. సిరియాను ఐదుదశాబ్దాలపాటు పాలించిన అసద్ కుటుంబం అలావైట్ల వర్గానికి చెందినదే. గత డిసెంబరు వరకు వారిదే ఆధిపత్యం. అసద్ పాలనలో అలావైట్లు కీలక స్థానాల్లో కొనసాగారు. సైన్యంలో, ప్రభుత్వంలో వారిదే పైచేయి.

## భారత్‌తో దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకుంటాం

### కెనడా ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న మార్క్‌కార్నీ



**ఒట్టావా, మార్చి 10:** కెనడా అధికార లిబరల్ పార్టీ నూతన నేతగా ఎన్నికైన మార్క్ కార్నీ భారత్–కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తానని పేర్కొన్నారు. న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి.

దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయ దేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## ప్రపంచ వ్యాప్తంగా నిలిచిపోయిన 'ఎక్స్' సేవలు

**వాషింగ్టన్, మార్చి 10:** అమెరికన్ టైకూన్ స్పేస్ ఎక్స్ అధినేతెలాన్ మస్క్ అధీనంలోని ప్రముఖ సోషల్‌మీడియా ఎక్స్ మాజీ ట్విట్టర్ పదేపదే సతాయిస్తోంది. సాంకేతిక లోపాలు పెరిగిపోయాయి. ఏదో ఒక సమస్యతో యూజర్లను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎక్స్ సేవల్లో అంతరాయం ఏర్పడటం లాగిన్ కాకపోవడం ట్వీట్స్ మాయం కావడం వంటి సమస్యలు తలెత్తిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఎక్స్‌లో ఇలాంటి సమస్యే తలెత్తింది. సోమవారం మధ్యాహ్నం ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్ సేవలు నిలిచిపోయాయి. సైట్‌ఓపెన్ కావడం లేదు. లాగిన్ అయినా యాక్సెస్ చేయలేక యూజర్లు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో వరుసగా పోస్టులు పెడుతున్నారు. సుమారు అర్ధగంటనుంచి ఎక్స్ సేవలు స్తంభించిపోయాయని చెపుతున్నారు. ఎక్స్ సైట్‌ఓపెన్‌చేస్తే స్క్రీన్‌పై సంథింగ్ వెంట్ రాంగ్ ప్లీజ్ ట్రై అగైన్ అని సందేశం వస్తోందని యూజర్ల వాపోయారు. డౌన్ డిటెక్టర్ నివేదిక ప్రకారం భారత్‌లో రెండువేలమంది అమెరికాలో 18వేల మంది యుకెలో పదివేలమంది ఈ సమస్యను ఎదుర్కొన్నారు. ఎక్స్ అంతరాయానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. చాలా మంది యూజర్లు సర్వర్ డౌన్ అయినట్లు ఫిర్యాదుచేసారు. ఈ అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు ఒకింత గందరగోళానికి లోనయ్యారు.

## గంగా జలాలు స్నానానికి అనువైనవే..

### పార్లమెంటులో సిపిసిబి నివేదిక



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభమేళా గంగానది నీరు స్నానానికి యోగ్యంగా ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన నివేదికను కేంద్రం పార్లమెంట్‌లోప్రవేశపెట్టింది. 2023 నుంచి 2025వరకూ గంగానది నీటి శుభ్రతకోసం రూ.7421కోట్లుకేటాయించామని కేంద్రం ప్రకటించింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపి ఆనంద్ భదౌరియా కాంగ్రెస్ ఎంపి కె సుధాకర్‌చేసిన ప్రశ్నలకు కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇచ్చారు. సిపిసిబి రిపోర్టు ప్రకారం పిహెచ్ వాల్యూ, డిజాల్వ్‌డ్ ఆక్సిజన్ బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్, ఫీకల్ కోలిఫామ్ పరిమితులకు తగినట్లుగానే ఉందని తెలిపారు. అన్ని విలువల అమృతస్నానం చేసేందుకు అనుకూలంగా ఉందన్నారు. డివో, బిఇడి, ఎఫ్‌సీద్వారా నీటి నాణ్యత తెలుస్తుందనిచెప్పారు. కేంద్ర కాలుష్యనివారణబోర్డు గతనెల 3వ తేదీ ఇచ్చిన నివేదికలో ప్రయాగరాజ్‌లోని నీటి నాణ్యతపై సందేహాలు వ్యక్తంచేసింది. నీటిలో మలశాతం ఎక్కువగా ఉందని, దీనివల్ల మహాకుంభ్‌నీరు స్నానానికి అనువైనదిగా లేదని జాతీయ గ్రీన్‌ట్రిబ్యునల్‌కు సిపిసిబి చెప్పింది. అయితే ప్రయాగరాజ్ నీటి నాణ్యతపై మళ్లీ ఈనెల 28వ తేదీ కొత్త నివేదికను అందించారు. ఆ నివేదిక ప్రకారం త్రివేణి సంగమ నీరు స్నానానికి అనువుగా ఉన్నట్లు సిపిసిబి పేర్కొంది. వేరువేరు తేదీల్లో వేరువేరుప్రాంతాలనుంచి సేకరించిన శాంపిళ్లద్వారా డేటాను విశ్లేషించామని చెప్పింది. ప్రయాగరాజ్‌లోని శృంగవర్‌పుర్ ఘాట్‌నుంచి దీనాఘాట్ వరకూ వారానికి రెండుసార్లు శాంపిళ్లు సేకరించారు. త్రివేణి సంగమ ప్రాంతంనుంచి కూడా నీటిని టెస్టింగ్‌కోసం సేకరించారు. జనవరి 12నుంచి పర్యవేక్షణ చేసారు. అమృత్ స్నానాలు చేసిన రోజుల్లో నీటిని పరీక్షించారు. ప్రయా గరాజ్‌లో ఏర్పాటుచేసిన 10 సీవేజి ట్రీట్‌మెం ట్‌ప్లాంట్ల డేటాను కూడా మానిటర్ చేసారు. మహాకుంభ్‌లో వృధా నీటిని ట్రీట్ చేసేందుకు యుపి సర్కారు పది సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాం ట్లను ఏర్పాటు చేసింది. ఇక 21 డ్రైనేజీ ప్రదేశాలవద్ద నీటిని ట్రీట్ చేసింది. ఇందుకోసం ఏడు జియోట్యూబ్‌లుఅమర్చింది. నీటిశుభ్రతకోసం అడ్వాన్స్ స్థాయి ఆక్సిడేషన్ టెక్నిక్‌లను వాడినట్లు అధికారులు తెలిపారు.



### నన్ను మాటలతో మానసికంగా వేధించారు

#### కోర్టులో డిఆర్‌ఐ అధికారులపై సినీ నటి రన్యారావు

**బెంగళూరు, మార్చి 10:** డిఆర్‌ఐ అధికారుల కస్టడీలో ఉన్న సినీనటి రన్యారావు అధికారులు తనను మాటలతో బెదిరించారని తనను కొట్టలేదని కోర్టులో తెలిపారు. దాంతో తాను మానసికంగా ఎంతో వేదనకు లోనయినట్లు చెప్పారు. దుబాయ్‌నుంచి బంగారు బిస్కెట్లను అక్రమంగా తీసుకువస్తు నటిరన్యారావు బెంగళూరులో దొరికిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈకేసుకు సంబంధించి బెంగళూరు కోర్టులో విచారణ జరిగింది. కస్టడీలో ఆమెను ఏరకంగానూ వేధింపులకు గురిచేయలేదని దర్యాప్తు అధికారి తెలిపారు. మేం అడిగిన ఏ ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వడంలేదు. మౌనంగా ఉండిపోతోంది. ఆధారాలు చూపించి ప్రశ్నించినా ఆమె బదులివ్వడంలేదు. ఆమె కోర్టుకు రాగానే ఏంమాట్లాడాలో తన న్యాయవాదులుసూచించారని, ఇక మా దర్యాప్తుప్రక్రియ మొత్తం మేం రికార్డుచేసామని తెలిపారు. రన్య వాదనలపై స్పందించిన కోర్టు మీ న్యాయవాదితో మాట్లాడేందుకు మీకు 30 నిమిషాల సమయం ఇచ్చాం. ఆవేధింపుల విషయం వారికి ఎందుకు చెప్పలేదు ఆ అంశంపై వారు పిటిషన్ ఎందుకువేయ లేదన్నారు. దర్యాప్తునకు తాను పూర్తిగా సహకరిస్తున్నానని కానీ వారు మాత్రం నన్ను పేపర్లపై సంతకంచేయమని ఒత్తిడిచేస్తున్నారని వారు నా ఇంటిని ఎందుకు మ్యాపింగ్ చేస్తున్నారని ఆ అవసరం ఏముంది. నన్ను గుర్తుతెలీనిప్రాంతానికి తీసుకెళ్లి వారు చెప్పినట్లు పాటించమంటున్నారు. ప్రామిస్‌చేసి చెపుతున్నా వారు ఇలాగే తనతో ప్రవర్తించారని చెప్పారు. మీకు ఏమైనా ఆందోళనలు ఉంటే మీ లాయర్లతో చెప్పి పిటిషన్లు వేయండి దర్యాప్తుప్రక్రియ అంతా విడియోలో రికార్డు అయింది. ఈ ఆరోపణలను డిఆర్‌ఐ తరపు న్యాయవాది తోసిపుచ్చారు. ఇక విచారణ అనంతరం ఆమెకు 14 రోజుల జ్యుడిషియల్‌కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది.

## పన్నులు తగ్గించాలని పదేపదే కోరవద్దు..

### సంక్షేమం అమలుకు నిధులు ఎంతో అవసరం

#### కేంద్ర మంత్రి గడ్కరీ చురకలు



**న్యూఢిల్లీ, మార్చి 10:** పన్ను తగ్గింపులు కోరవద్దనికేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కార్లపరిశ్రమకు విజ్ఞప్తిచేసారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న రోడ్డురవాణా హైవేశాఖల మంత్రి గడ్కరీ మాట్లాడుతూ పేదలకోసం సంక్షేమపథకాలను అమలుచేసేందుకు ప్రభుత్వానికి నిధులు అవసరమన్నారు. భారత్‌లో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు తొమ్మిదిశాతానికి తగ్గుతుందని చెప్పారు. జీఎస్టీ ఇతర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేయవద్దన్నారు. ఇది నిరంతరప్రక్రియ అని పన్నులు తగ్గిస్తే మరింత డిమాండ్ చేస్తారాన్నరు. ఇది మానవ మనస్తత్వం అన్నారు. తాము పన్నులను తగ్గించాలని అనుకుంటున్నామని, కానీ పన్నులు లేకుండా ప్రభుత్వం సంక్షేమపథకాలను అమలు చేయలేదన్నారు. ధనవంతుల నుంచి పన్నులు తీసుకుని పేదలకు ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ దార్శనికత అని ప్రభుత్వానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు 16–16శాతంగా ఉందని రాబోయే రెండేళ్లలోపు లాజిస్టిక్స్ ఖర్చు 9 శాతానికి తగ్గుతుందని హామీ ఇచ్చారు. దాంతో అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత పోటీతత్వాన్ని కలిగి ఉంటామన్నారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8శాతం ఉండగా అమెరికా యూరోపియన్ దేశాల్లో ఇది 12 శాతం ఉందని నితిన్ గడ్కరీపేర్కొన్నారు. నాణ్యత పరంగా రాజీపడకుండా భారత పరిశ్రమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాల్సి న అవసరం ఉందని నొక్కి చెప్పారు. మూలధన పెట్టుబడిని పెంచడం ద్వారా భారత దేశం మరిన్ని ఉద్యోగాలను సృష్టించబోతోందన్నారు. మీరంతా సంపద సృష్టికర్తలు మాత్రమే కాదు ఉద్యోగ సృష్టికర్తలు. ఈ స్వర్ణ యుగాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు. భారత్‌ను అభివృద్ది చెందిన దేశంగా మార్చేందుకు దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి న అవసరాన్ని గడ్కరీ నొక్కిచెప్పారు.



### గుల్మార్గ్ ఫ్యాషన్‌షోపై దద్దరిల్లిన జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ

**శ్రీనగర్, మార్చి 10:** జమ్ముకాశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో ఈనెల 7న జరిగిన ఫ్యాషన్‌షోపై వివాదం చెలరేగింది. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసంలో ఈకార్యక్రమం జరగడంపై విమర్శలు వచ్చాయి. సోమవారంజమ్ముకాశ్మీర్‌అసెంబ్లీని ఈ ఫ్యాషన్‌షో అంశం కుదిపేసింది. అధికార నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, స్వతంత్ర సభ్యులు ఈ అంశాన్ని సభలో లేవనెత్తారు. అశ్లీల కార్యక్రమాన్ని కండించారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసిందని ఆరోపించారు. ముస్లింప్రజలు రంజాన్ ఉపవాసాలు పాటిస్తున్నపుడు అలాంటి కార్యక్రమం ఎలా జరిగిందో దర్యాప్తుచేయాలని డిమాండ్ చేసారు. ఫ్యాషన్‌షోపై వివాదం అనవసరమైన అంశమని బిజెపి సభ్యులు వాదించారు. అన్నివర్గాలప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని కోరారు. దీనితో సభలో గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో సీఎం ఒమర్ అబ్దుల్లా సభలో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించిందని తెలిపారు. గుల్మార్గ్‌లో జరిగిన ప్రైవేటు కార్యక్రమం ప్రజల మనోభావాలను దెబ్బతీసింది.

ఇలాంటి కార్య క్రమాలు ఏ సంమయంలో కూడా జరక్కూడదని ఈ ఫ్యాషన్‌షోతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, నిర్వాహకులు కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, ఇది ఒక హోటల్‌లో నిర్వహించిన ప్రైవేట్‌షో. నిబంధనలు ఉల్లంఘించినవారిపై పోలీసులు చర్యలు తీసుకుంటాయని సభలో వివరణ ఇచ్చారు.

### వ్యాన్ లారీ ఢీ:

## ఏడుగురు మృతి, 14 మందికి గాయాలు

**భోపాల్, మార్చి 10:** రాష్ట్రంలోని సిధి జిల్లాలో సోమవారం తెల్లవారుఝామున ఈ సంఘటన చోటుచేసుకుంది. తెల్లవారుజామున 2.30 గంటలకు సిది బహ్రి హైవేపై ఉప్నీ పెట్రోల్‌పంప్ సమీపంలో మైహర్‌వైపు వెళుతున్న వ్యాన్‌ను సిధినుంచి బహ్రీ వేపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో వాన్‌లో ఉన్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 14 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిలో తొమ్మిదిమందిపరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్సకోసం రేవా ఆసుపత్రికి తంలించారు. వారిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దాంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 8కి పెరిగింది. మిగతా క్షతగాత్రులు సిధి జిల్లా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున గాయపడిన వారికి రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందించారు.



## లలిత్‌మోడీకి వనువాతు పౌరసత్వం రద్దు

**పోర్టువిల్లా(వనువాతు), మార్చి 10:** ప్రపంచంలోనే అత్యంత క్యాష్‌రిచ్‌లీగ్ అయిన ఐపిఎల్ వ్యవస్థాపకుడు మాజీ ఛైర్మన్ లలిత్‌మోడీ పసిఫిక్ ద్వీపదేశం అయిన వనువాతుకు మకాం మార్చేస్తున్నారన్నది తెలిసిందే. ఇందుకోసం ఆదేశానికి చెందిన గోల్డెన్ పాస్‌పోర్టును తీసుకున్నారు. కాగా ఆయనకు జారీచేసిన పౌరసత్వాన్ని రద్దు చేయాలని వనువాతు ప్రధాని జోథం నపాట్ పౌరసత్వ కమిషన్‌ను ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుపరంగా నిర్వహించిన ఇంటర్‌పోల్‌స్క్రీనింగ్‌లతోసహా అన్ని ప్రామాణికనేపథ్య తనిఖీల్లో లలిత్‌మోడీపై ఎటువంటి నేరారోపణలులేవని తేలింది. అయితే 24 గంటల్లో ఆయనపై హెచ్చరిక నోటీసు జారీచేయాలని భారత అధికారులు ఇంటర్‌పోల్‌కు రెండుసార్లు అభ్యర్థనలు చేసారని మాకు తెలిసిందని అయితే తగిన ఆధారాలు లేనందువల్ల వారి అభ్యర్థనలను ఇంటర్‌పోల్ తిరస్కరించిందని చెప్పారు. వనువాతు పౌరసత్వం పొందాలంటే చట్టబద్ధమైన కారణాలుండాలని, స్వదేశంలో దర్యాప్తును తప్పించుకోడానికి ఆతడు వనువాతు పౌరసత్వం అడుగుతున్నట్లు తెలుస్తోందని, ఆతడు చూపించిన కారణం చటబద్ధంగా లేకపోవడంతో లలిత్‌పౌరసత్వం రద్దు చేయాలని నిర్ణయించుకున్నామని వనువాతు ప్రధాని అన్నారు. వనువాతు పౌరసత్వం వస్తే తన భారత పాస్‌పోర్టును అప్పగించేందుకు లండన్‌లోని రాయబార కార్యాలయంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్నాడు. దీనిపై విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందిస్తూ నిబంధనలప్రకారం అధికారులు పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఆతడిపై ఉన్న కేసును చట్టప్రకారం కొనసాగిస్తామని తెలిపింది. లలిత్‌మోడీ ఐపిఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాదిరూపాయలు దుర్వినియోగంచేసాడని ఆతడిపై ఆరోపణలు ఉన్నాయి.

దీనితో భారత అధికారులకు దొర క్కుండా గత 15 ఏళ్లుగా లండన్‌లో తలదా చుకున్నాడు. ఆతడిని తిరిగి స్వదేశానికి రప్పిం చేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. లలిత్‌పసిఫిక్ ద్వీపదేశం అయిన వనువాతుకు మకాం మార్చ దానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోందని, ఆదేశంలో వ్యాపారసంస్థను రిజిస్టరుచేసుకుని దేశం బయటినుంచి ఆదాయాన్ని పొందినా ఎలాంటి ఇబ్బంది ఉండదని అలాగే గిఫ్ట్, ఎస్టేట్ ట్యాక్స్‌లు లేవని అంతేకాకుండా ఆదేశం క్రిప్టో హబ్‌గా అభివృద్ధిచెందుతున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగా వచ్చే ఆదాయంతో సంబంధం లేకుండాదేనిపైనా అక్కడ ఆదాయపు పన్ను ఉండదు. దీర్ఘకాలిక లాభాలపైనా పన్ను ఉండదు. స్టాక్స్, రియల్‌ఎస్టేట్ వంటి వ్యాపారాలకు ఈ దేశం ఎంతో అనుకూలమని తెలుస్తోంది.

## ఇద్దరు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించిన రష్యా



**మాస్కో, మార్చి 10:** రష్యా, బ్రిటన్ దేశాలమధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. గూఢచర్యం ఆరోపణలపై ఇద్దరు దౌత్యవేత్తలను తమదేశం నుంచి బహిష్కరిస్తున్నట్లు రష్యా ప్రకటించింది. రెండువారాల్లోగా తమ దేశంవీడి వెళ్లిపోవాలని పేర్కొంది. మరోపక్క అమెరికాతో సంబంధాలను బలోపేతంచేసుకోడానికి చర్చలు ప్రారంభించిన రష్యా మరోవైపు ఐరోపాతో విభేదాలు కూడా ఎదుర్కొంటున్నది. ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ అధికారులు మాత్రం ఈ ఇద్దరు దౌత్యవేత్తలు తప్పుడు సమాచారం ఇచ్చి రష్యాలోకి ప్రవేశించారని చెపుతున్నారు. వీరు గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. వారు రష్యా భద్రతకు ప్రమాదకరంగా పరిణమించారని ఈనక్రమంలో తమ విదేశాంగశాఖ బ్రిటన్ దౌత్యకార్యాలయానికి సమన్లు పంపించినట్లు తెలిపింది. మరోవైపు ఈపరిణామాలపై తక్షణమే స్పందించేందుకు బ్రిటన్ కార్యాలయం నిరాకరించింది. గతంలో కూడా ఈ దేశ దౌత్యవేత్తలపై మాస్కో ఇటువంటి ఆరోపణలే చేసింది. నాడు వీటిని లండన్ ఖండించింది. అమెరికాతో చర్చలు మొదలుపెట్టిన తర్వాత రష్యా బహిష్కరించిన పశ్చిమదేశాలకు చెందిన తొలి దౌత్యవేత్తలు కూడా వీరే. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధం ఆరంభం కాగానే చాలా పాశ్చాత్య దేశాల్లో మాస్కో దూతలు బహిష్కరణలకు గురయ్యారు. దీనితో ఆయా దేశాల్లో రష్యా దౌత్యకార్యాలయ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపించింది.

## ఎయిర్‌పోర్టుల్లో నిలిచిన విమానసర్వీసులు



**బెర్లిన్, మార్చి 10:** జర్మనీలోని విమానాశ్రయాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికసంఘాలు ఒకరోజు సమ్మెకు పిలుపు ఇవ్వడంతో ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ సహా ప్రధాన నగరాల్లోని ఎయిర్‌పోర్టుల్లో విమానసర్వీసులన్నీ నిలిచిపోయాయి. వేలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొత్తంగా ఐదు లక్షలమంది ప్రయాణీకులపై ఈ ప్రభావం పడనున్నట్లు అంచనా. ఒక్క ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్ పోర్టునుంచే 1116 విమానసర్వీసులు నడుస్తుండగా వీటిలో 1054 సర్వీసులు రద్దయ్యాయని సంస్థ ప్రకటించింది. బెర్లిన్‌నుంచి నడిచే విమానాలన్నీ రద్దయ్యాయి. హాంబర్గ్‌లోనూ అదే పరిస్థితి. విమానసర్వీసులు రద్దయినట్లు కోలోన్ ఎయిర్‌పోర్టు ప్రకటించగా సమ్మెకారణంగా విమానసర్వీసుల సంఖ్య భారీగా తగ్గినట్లు మ్యూనిచ్ విమానాశ్రయ అధికారులు ప్రయాణీకులకు తెలిపారు. మొత్తంగా 3400 విమానసర్వీసులు రద్దయ్యే అవకాశం ఉందని జర్మనీ ఎయిర్‌పోర్టు ఆపరేటర్స్ అసోసియేషన్ అంచనావేసింది. సుమారు ఐదు లక్షలమందిప్రయాణీకులపై ఈప్రభావం పడుతుందని వెల్లడించింది. తమకు వేతనాలు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తుండగా పనిప్రదేశంలో షరతులు సహా అదనపు సమయానికి ఎక్కువ మొత్తం బోనస్ ఇవ్వాలని కోరుతూ విమానాశ్రయాల్లో పనిచేసే సిబ్బంది కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే వారి డిమాండ్లను పరిష్కరించలేమంటూ ఆయా యాజమాన్యాలు చేతులెత్తేస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవల జరిపిన చర్చలు విఫలం కావడంతో ఉద్యోగ కార్మిక సంఘాలు ఒకరోజు సమ్మెకు దిగాయి. ఈ నెల చివరిలో మరోసారి చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది.


## జెలెన్‌స్కీకి కనీస కృతజ్ఞత లేదు: డొనాల్డ్ ట్రంప్




**వాషింగ్టన్, మార్చి 10:** తమ దేశం నుంచి వందల బిలియన్ల డాలర్లు తీసుకొన్నా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి కృతజ్ఞత లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చాక్లెట్ లాక్కొన్నంత తేలిగ్గా అమెరికా నుంచి సొమ్మును జెలెన్‌స్కీ తీసుకొన్నట్లు అభివర్ణించారు. 'అతను (ఉక్రెయిన్ అధ్యక్షుడు) పసిబిడ్డ నుంచి చాక్లెట్ లాక్కొన్నంత తేలిగ్గా బైడెన్ సర్కారు నుంచి సొమ్ములు తీసుకొన్నారు. ఇక రష్యా విషయంలో అత్యంత కఠినంగా ఉన్న అధ్యక్షుడిని నేను. దాని పైప్‌లైన్ ఆపి ఆంక్షలు విధించాను. జావెలిన్ క్షిపణులు అందజేశాను. కానీ, పుతిన్‌తో కూడా మంచి సంబంధాలున్నాయి. రష్యా విషయంలో నన్ను మించి కఠినంగా ఎవరూ లేరు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

మరోవైపు ఉక్రెయిన్ వీలైనంత తొందరగా యుద్ధం ముగించాలన్న ఒత్తిళ్లు డోజ్ సారథి మస్క్ వైపు నుంచి కూడా పెరిగాయి. తాజాగా తాను స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలను నిలిపేస్తే కీవ్ సేనలు కుప్పకూలుతాయని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో ఉక్రెయిన్ ఓటమి అనివార్యమని వ్యాఖ్యానించారు. వాస్తవికతతో ఆలోచించేవారు, అర్థం చేసుకునేవారు ఎవరైనా ఈ యుద్ధాన్ని ఆపాలని కోరుకుంటారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ట్రంప్ తాజా కామెంట్లు రావడం గమనార్హం. ఇటీవల ఖనిజాల ఒప్పందం కోసం అమెరికా లోని శ్వేతసౌధానికి వచ్చిన జెలెన్‌స్కీ అక్కడ వాగ్వాదం జరగడంతో సంతకాలు చేయకుండానే వెళ్లిపోయారు. ఆ తర్వాత అమెరికా నుంచి కీవ్‌కు సైనిక, ఇంటెలిజెన్స్ సాయాలు నిలిచిపోయాయి. మరోవైపు ఇదే అదునుగా రష్యా దాడులను తీవ్రతరం చేసింది. ఇక ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్న సమయంలో రష్యా గ్యాస్ పైప్‌లైన్‌పై ఆంక్షలు విధించారు. వాస్తవానికి దీని నుంచి ఐరోపాలోని జర్మనీకి గ్యాస్ సరఫరా అవుతుంది.

## చత్తీస్‌గఢ్ మాజీ సిఎం కుమారుడి నివాసంలో ఇడి సోదాలు!



### మనీలాండరింగ్ కేసు..

**చత్తీస్‌గఢ్, మార్చి 10:** చత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య నివాసంలో సోమవారం ఇడి సోదాలు నిర్వహించింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈ తనిఖీలు జరిగాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. మొత్తం 15 ప్రాంగణాల్లో సోదాలు జరిగాయి. వాటిలో భిలాయి ప్రాంతంలో ఉన్న చైతన్య భగేల్ నివాసం కూడా ఉంది. ఈ తనిఖీల నేపథ్యంలో భగేల్ కార్యాలయం నుంచి స్పందన వచ్చింది. 'ఏడు సంవత్సరాలు నడిచిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేసింది. కానీ ఇప్పుడు ఇడి అతిథులు వచ్చి భగేల్ నివాసంలో తనిఖీలు చేశారు. అని మండిపడింది. చత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. మద్యం సిండికేట్‌కు రూ.రెండువేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఇడి గతంలో పేర్కొంది. దర్యాప్తులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు వ్యాపారవేత్తలను అరెస్టుచేసింది.

11-3Pg6exHMNWJQE.qxd:11-3Pg6exHMNWJQE.qxd 01/01/01 9:04 AM Page 1



# మల్లవల్లి పారిశ్రామికవాడకు మహర్దశ

## రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తాం : యార్లగడ్డ

**గన్నవరం(కృష్ణా), మార్చి 10, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా సాగుతుంది. వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడగా, గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన కృష్ణాజిల్లా గన్నవరంలో నియోజకవర్గం మల్లవల్లిలోని ఏపిఐఐసి మోడల్ ఇండస్ట్రియల్‌పార్క్ కు మహర్దశపట్టనుంది. గత ఐదేళ్ళుగా ఇక్కడ పరిశ్రమల ఏర్పాటు నిలిచిపోగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వ సహకారంతో పరిశ్రమలు తరలివస్తున్నాయి. 2016లో అప్పటి టిడిపి ప్రభుత్వం మల్లవల్లిలోని 1467 ఎకరాల విస్తీర్ణంలో ఏపిఐఐసి ఆధ్వర య్యంలో మోడల్ పారిశ్రామికవాడ ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామికవేత్తలకు ఎకరం రూ.16.50లక్షల చొప్పున కేటాయించింది. ఇందులో మెగాఫుడ్‌పార్క్‌కు 100 ఎకరాలు కేటాయించగా, 2019 వసంవత్సరానికి ముందే అప్పటి టిడిపి ప్రభుత్వం 405 పరిశ్రమలకు భూములు కేటాయించింది. ఇందులో కొన్ని పరిశ్రమలు ఏర్పాటు కాగా 2019లో ఎన్నికలు రావటం ఈలోగా ప్రభుత్వం మారటంతో వైసిపి ప్రభుత్వం ఇక్కడ భూముల ధరలను దారుణంగా పెంచి భూములు పొందిన పారిశ్రామికవేత్తలు ఎకరానికి రూ.80లక్షలు చొప్పున చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో కొత్త పరిశ్రమల ఏర్పాటు ఆగిపోయింది. అప్పటికే ప్రారంభించిన కొన్ని పరిశ్రమలు తూతూ మంత్రంగా నడుపుతూ కాలక్షేపం చేస్తూ వచ్చారు. ఇందులో అశోక్‌లేల్యాండ్ బస్సు బాడీబిల్డింగ్ యూనిట్‌కు 75ఎకరాలు కేటాయించగా, 2018 మార్చిలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మల్లవల్లిలో లేల్యాండ్ యూనిట్‌కు శంకుస్థాపన చేసారు. ఈయూనిట్ నిర్మాణం పూర్తయి ట్రయిల్‌రన్ అనంతరం బహిరంగమార్కెట్‌లోకి ఉత్పత్తులను విడుదల చేసే సమయానికి ప్రభుత్వం మారటంతోపాటు అప్పటి వైసిపి ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక లేల్యాండ్ పరిశ్రమ ఉత్పత్తిని నిలిపివేసింది. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ళపాటు లేల్యాండ్ యూనిట్ మూతపడింది. గత ఏడాది జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధిపై అందరికీ ఆశలు చిగురించాయి. ఇక్కడ పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అయితే సుమారు 30వేల మందికి ఉద్యోగాలు లభించటంతోపాటు, మరో 10వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈపారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మల్లవల్లిలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులను తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సమస్యలను సియం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళటంతోపాటు, ఇక్కడ భూములు పొందిన పారిశ్రామికవేత్తలతో పలుదఫాలు సమావేశం అయిన ఆయన మల్లవల్లి పారిశ్రామికవాడలో సమస్యలు పరిష్కరించటంతోపాటు అండగా ఉంటామని స్పష్టమైన హామీ ఇస్తూ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా భూముల ధరలు తగ్గించాలన్న డిమాండ్ రావటంతో ముఖ్యమంత్రితో చర్చించిన యార్లగడ్డ భూముల ధరలు తగ్గించేలా కృషిచేసారు. ఈమేరకు 2024అక్టోబర్‌లో పాత ధరకే భూములు కేటాయిస్తూ జివో జారీచేసారు. భూముల ధరలు తగ్గించటంతో పారిశ్రామికవేత్తల రాక ప్రారంభమైంది. అదేవిధంగా ఇక్కడ ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, నీటివసతి, అంతర్గత రహదారుల నిర్మాణం, 24గంటలు నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించటం పై దృష్టిసారించి వాటి పరిష్కారానికి యార్లగడ్డ విశేషంగా కృషిచేసారు.

# ‘ఆడుదాం.. ఆంధ్రాలో’ నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ కమిటీ

## - క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** “ఆడుదాం.ఆంధ్రా’ పేరిట జరిగిన నిధుల దుర్వినియోగంపై శాసనసభా కమిటీ దృష్టిలో పెట్టి,విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని యువజన,క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా అంటూ ఆ పార్టీ నేతలు యువత జీవితాలతో ఆడుకున్నారన్నారు..అసెంబ్లీలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ‘ఆడుదాం ఆంధ్రపై చర్చ జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూ. 119.19కోట్లు కేటాయించిందన్నారు.. దానిలో ఖర్చు చేసింది రూ. 119.11 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 47 రోజుల్లో పూర్తిచేశారని చెప్పారు. ఈ మొత్తం నిధులను ఆర్ అండ్ బీ, స్పోర్ట్ శాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా ఖర్చు చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కిట్‌ల కోసం రూ.38.55 కోట్లు, టీషర్ట్‌లు, క్యాప్‌ల కోసం రూ. 34.2 కోట్లు, జిల్లా కలెక్టర్‌లు, స్పోర్ట్స్ అకౌంట్స్‌కు రూ.40.93 కోట్లు డిపాజిట్ చేశారన్నారు. దానిలో రూ.21 కోట్లు ఆఫ్ సైటింగ్ చార్జీల కోసం ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ప్రైజ్ మనీ కోసం రూ.12.21 కోట్లు 41 రోజుల్లోనే ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాశాఖ మంత్రిగా చెబుతున్నా పేద క్రీడాకారుల భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుందని విమర్శించారు. ఈ విషయంపై మాట్లాడాలంటే తనకే సిగ్గుగా ఉందని అన్నారు. ఆడుదాం ఆంధ్రలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 45రోజుల్లోనే విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైతే దోషులు ఉంటారో వారి పేర్లు బయట పెడుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కల్పించుకుని మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రపై కఠినంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు అన్నారు.అంతకు ముందు సభలో ఆడుదాం.ఆంధ్రా చర్చలో మాజీ మంత్రి అఖిల ప్రియ మాట్లాడారు. ‘ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం క్రీడలను ప్రోత్స హించడంలో భాగంగా నిర్వహించాలని అఖిల ప్రియ అన్నారు. ‘ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో గత జగన్ ప్రభుత్వం ఆంధ్రతోనే ఆడుకుందని... కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కాపాడుతుందని చెప్పారు. ఫుట్‌బాల్‌కు, వాలీబాల్‌కు కూడా తేడా తెలియని అప్పటి మంత్రి ఆర్కే రోజా రూ.120 కోట్లతో గేమ్స్ నిర్వహించారని విమర్శించారు. క్రీడాకారులను ఫోకస్ చేయడం ఎక్కడా జరగలేదని చెప్పారు. మిగతా స్కాంలకు ఈ స్కాంకు చాలా తేడా ఉందన్నారు. మిగతా స్కాంల మాదిరి కాకుండా కళ్ల ముందు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇందులో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆడుదాం ఆంధ్ర నిధులను మిస్ యూజ్ చేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా ఫేక్ ఆధార్ కార్డులు తీసుకోని రిజిస్టర్ చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ అన్నారు.పబ్లిసిటీకి రూ.35 కోట్లు స్టిక్కర్‌లకు, సోషల్ మీడియాకు, హోర్డింగ్‌లకు ఖర్చు చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ చెప్పారు. గెలిచిన క్రీడాకారులకు రూ. 12 కోట్లు అకౌంట్లలో వైసీపీ ప్రభుత్వం వేయలేదని గుర్తుచేశారు. విశాఖపట్నంలో క్లోజింగ్ సెర్మనీ పెట్టి ముందు రూ. 2 కోట్లు అని ఆ తర్వాత.. మరో రూ.3 కోట్లు శాంక్షన్ చేసి ప్రైవేటు సెక్యూరిటీని పెట్టారని అన్నారు. విలేజ్ సచివాలయాల్లో 15000 సచివాలయాలు పార్టిసిపేట్ చేస్తే 35 లక్షల మంది చూడటానికి వచ్చారని చెప్పారు. విశాఖపట్నంలో 35 వేల మంది ఆడియన్స్‌తో కార్యక్రమం చేస్తే అప్పటి సీఎం జగన్ రాలేదని ెప్పారు.విశాఖపట్నంలో పార్టిసిపేట్ చేసిన వారు ఎంత మందిని ప్రశ్నించారు. ఆ వివరాలపై సంబంధిత అధికారులను ‘ూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అడిగితే.. ఆ వివరాలు డిలీట్ చేశారని చెప్పారని అన్నారు. రూ.400 కోట్ల రూపాయలు దీనిలో స్కాం జరిగిందని తెలిపారు. దీనికోసం జిల్లాల నిధులను కూడా ఈ కార్యక్రమానికి వాడారని తెలుస్తోందని అఖిల ప్రియ అన్నారు. పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడారు. ‘ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం పెట్టి క్రీడాకారులను అపహస్యం చేశారని అన్నారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టేందుకు ఈ కార్యక్రమం తెచ్చారని ఆరోపించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో విజేతలను ప్రకటించి కనీసం లెక్కలు కూడా చూపించలేకపోయారని మండిపడ్డారు. నాణ్యత లేని కిట్లు, క్రీడా పరికరాలు, రవాణా చార్జీలు, భోజన వసతి పేరుతో కోట్లకు పైగా కమీషన్లు దోచుకున్నారని ఆరోపించారు.

# సినిమాలో నటిస్తున్నా..

## ‘ఏ వార్ ఆఫ్ లవ్’ ప్రేమకథా చిత్రంలో నాది లీడ్ రోల్

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికతో ‘మైండ్ బ్లాంక్’

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందని ప్రస్తుతం తాను పొలిటికల్ మైండ్ బ్లాంక్‌లో ఉన్నానని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ పాలిటిక్స్ నుంచి విశ్రాంతి తీసుకొని ఏ వార్ ఆఫ్ లవ్ అనే ప్రేమకథా చిత్రంలో లీడ్ రోల్ పోషించ బోతున్నా నని సంచలన ప్రకటన చేశారు. నా ఒరిజినల్ క్యారక్టర్ అనుగుణంగా కథ ఉండబోతుం దని తెలిపారు. ఎమ్మెల్సీ ఎంపికతో తాను రాజ కీయంగా షాక్‌లో ఉన్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ కుమార్‌కు ఇవ్వాలని తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని ఆయన తెలిపారు. అను కోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని దానిపై రాహుల్ గాంధీని కలిసేం దుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడిం చారు. కుసుమ కుమార్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు చెప్పా నన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నా నన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు. రాజకీయాల్లో ఫైట్ చేస్తానని తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. నాకు సినిమా ఆఫర్ వచ్చింది లవ్‌స్టోరి చిత్రంలో ప్రత్యేక పాత్ర చేస్తున్నాను. ప్రేమికుల ప్రేమను కాపాడే క్యారెక్టర్‌లో కనిపిస్తాను మాఫియాను ఎదిరించి ప్రేమ పెళ్ళిచేసే కథాంశంతో త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. నూతన సంవత్సరం ఉగాదిరోజున సినిమా కథవిని, వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తా నని ఆశాభావం వ్యక్తంచేశారు పిసిసి, ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని నటిస్తాన్న అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు. సిని మాల్లో, రాజకీయాల్లో కొనసాగుతానని రాజకీయాల్లో నన్ను ఎవరు తొక్క లేరని ఆయన ఆత్మవిశ్వాసం వ్యక్తీకరించారు. తాజాగా జగ్గారెడ్డి పోస్టర్‌ను చిత్ర బృందం విడు దల చేసింది. వద్ది రామానుజం చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. జగ్గారెడ్డి సినిమాల్లో ప్రవేశిస్తుండటంతో ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఇండియా క్రికెట్ టీమ్‌కు శుభాకాంక్షలు

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025ను గెలిచిన ఇండియా నక్రికెట్ టీమ్‌కి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ శుభాకాంక్షలు తెఇపారు. విజేతైన ఇండియా క్రికెట్ టీమ్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి, ఆటగాళ్ల ప్రోత్సాహానికి దక్షిణ అమెరికా దేశాలు అనుసరిస్తున్న విధానాలు మనం గమనించాలని.. భారతదేశం లోనూ అలాంటి వాతావరణాన్ని రూపొందించు కోవాలని కేంద్ర ప్రభుత్వానికి నారా యణ సూచిం చారు. ఆటగాళ్లను చిన్నప్పటి నుంచే ప్రోత్సహిస్తూ.. మెరుగైన సదుపాయాలు అంది స్తూ.. అంత ర్జాతీయ స్థాయిలో ప్రభావం చూపేలా చేయడం ఎంతైనా అవసరమని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



మంత్రికి ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

# ఖాద్రీశుని బ్రహ్మోత్సవాల్లో మంత్రి లోకేష్

## - స్వామివారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ

**కదిరి, మార్చి 10 ప్రభాతవార్త** కదిరిః శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి వారి బ్రహ్మోత్స వాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ పాల్గొన్నారు. ఇలపై వెలసిన మహా విష్ణువు ప్రతిరూపం కదిరి శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్స వాలు ఈ నెల 9వ తేదీన అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. 15 రోజులపాటు వైభవంగా సాగనున్నాయి. బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం జరిగిన స్వామివారి కల్యాణ మహోత్స వంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమ ర్పించారు. కల్యాణ మహో త్స వాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సు లు పొందారు. ఈ సందర్భంగా వేదపండితులు వసంత వల్లభుడికి మంత్రి నారాలోకేష్‌తో సంకల్పం చేయించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అంతకుముందు శ్రీఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని పార్టీశ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు సత్యసాయి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్ కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కదిరి వస్తుండగా పార్టీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ప్రతి గ్రామానా ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. దారి పొడవునా బాణసంచా కాల్చుతూ తమ అభిమానం చాటుకున్నారు. కాన్వాయ్ ను ఆపి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు స్వామివారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి లోకేష్.

## తెలుగు రాష్ట్రాల నుండి తిరిగే ప్రత్యేక రైళ్లు మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మార్చి 10,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల డిమాండ్ మేరకు మూడు నెలల పాటు పొడిగించారు. దానాపూర్-బెంగళూరు-దానాపూర్‌ల మధ్య తిరిగే సర్వీసులను మే 29వరకు, భువనేశ్వర్-చర్లపల్లి-భువనేశ్వర్‌ల మధ్య తిరిగేప సర్వీసులను ఈ నెల 25వరకు పొడిగించారు.



# యువత పోరుతో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

## వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** యువత పోరు పేరుతో నిర్వహించే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 12వ తేదీన నిర్వహించేఈ కార్యక్రమంపై సోమవారం ఉదయం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన పార్టీ, విద్యార్థి, యువజన విభాగం నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 13 యూనివర్శిటీల నుండి విద్యార్థి నాయకులు, విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నఈ కార్యక్రమంలో సజ్జల మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాడాలని అన్నారు. దీనిలో భాగంగా మంగళవారం అన్ని యూనివర్శిటీల లోపలగానీ, బయటగానీ పోస్టర్‌ను ఆవిష్కరణ, 12న ర్యాలీలు చేపట్టాలని సూచించారు. నిరుద్యోగులను, యువతను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రభుత్వ వైఖరిని నిలదీయడమే ప్రధాన అంశంగా ఉండాలని తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ వైసిపి శ్రేణులు కలెక్టర్లకు వినతిత్రాలు సమర్పించాలని తెలిపారు. ఎక్కువమంది విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వైసిపి ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం లోపాలను ఎత్తిచూపాలని అన్నారు. దీనికి ఇబ్బందులు ఎదురైతే రాష్ట్రస్థాయి నాయకత్వం సహాయ సహకారాలు తీసుకోవాలని విద్యార్థి, యువజన విభాగాల నాయకులకు సూచించారు.

# దాతల సహకారంతో ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ కార్యాలయాల నిర్మాణం

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా కలెక్టరేట్ కార్యాలయాలను నిర్మిస్తామని రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.సోమవారం శాసనసభలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ల కార్యాలయాల నిర్మాణంపై సభ్యులు కూన రవికుమార్, బోనెల విజయచంద్ర, పల్లె సింధూర రెడ్డి, ప్రశాంతిరెడ్డి అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టరేట్లు నిర్మించాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. అలాగే అవసరమైన చోట రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, తాహశీల్దార్ కార్యాలయాలు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నందున దాతల సహాయంతో నిర్మాణాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఇప్పటికే డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణంరాజు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణం కోసం ఒక ప్రతిపాదనతో ముందుకు వచ్చారని చెప్పారు. కబ్జా చేసిన భూమిని వెనక్కి తీసుకొని, దాంట్లో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మిద్దామని, ఇందకయ్యే ఖర్చులో సగం దాతల నుండి సేకరించి సగం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ప్రతిపాదన తీసుకొచ్చారని చెప్పారు. అలాగే మిగిలిన చోట్ల కూడా దాతల సహాయంతో కలెక్టరేట్ల కార్యాలయాల నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు.

అయితే దాతల నుండి నిధులు ఎలా సేకరించాలి, ఎలా ఖర్చు పెట్టాలనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో వారి పార్టీ కార్యాలయాలను కట్టకోవాలనే తపన తప్ప కొత్త కలెక్టరేట్ల కార్యాలయాలు కట్టాలన్న ఆలోచన చేయలేదన్నారు. వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న ఆందోళనల నుండి ప్రజల దృష్టిని మరల్చించేందుకు అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని విమర్శించారు. జిల్లాల విభజనలో గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న లోపాలను సరిచేస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# పదవులు రాలేదని ఆందోళన చెందొద్దు

## - టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్

**విజయవాడ మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దని టీడీపీ జాతీయ కార్యదర్శి,ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు .మీడియాతో సోమవారం మంత్రి నారా లోకేశ్ ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ ఎమ్మెల్సీలు గా బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాం. బలహీనవర్గాల పై టీడీపీకి ఉన్న చిత్తశుద్ధిని మరోసారి చాటామన్నారు ఇక యువ మహిళలను ప్రోత్స హించాలని గ్రీష్మకు అవకాశం ఇచ్చామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు పార్టీ కోసం కష్టపడిన వారందరికీ పదవులు వస్తాయి అని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. పదవులు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దు అని సూచించారు. ఇక టీచర్ల సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించాం. అంగన్వాడీలకు సంబంధించిన 4 సమస్యల పరిష్కరించామని పేర్కొన్నారు మంత్రి నారా లోకేశ్ కాగా అసెంబ్లీ కమిటీ హాల్ నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కావలి గ్రీష్మ, బీటీ నాయుడు బీడా రవిచంద్ర ఈ కార్యక్రమంలో మంత్రుల నారాలోకేశ్ అచ్చెన్నాయుడు కొల్లు రవీంద్ర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఆ కోటాలో పదవి పొందేందుకు చాలా మంది నేతలు ప్రయత్నాలు సాగించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ని విన్నవించుకున్నారు. అయితే ఉన్నది ఐదు సీట్లు మాత్రమే అందులో జనసేన, బీజేపీకి చెరో సీటు కేటాయించిన తర్వాత మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. టీడీపీ దీంతో కొన్ని ప్రాంతాల్లో ఆందోళన జరిగినట్టు తెలుస్తోంది. టికెట్ ఆశించి భంగపడిన నేతలు కొందరు అసహనం వ్యక్తం చేస్తుండగా మరికొందరు మాత్రం పార్టీ అధినేతపై నమ్మకాన్ని ప్రకటించారు.ఈ పరిస్థితుల్లో నారా లోకేష్ వారందరితో మాట్లాడారు.ఏపీకి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సి న రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఏపీలో ఇక అలాంటి పరిస్థితులు ఉండబోవన్నారు.

## ఎదురెదురుగా రెండు బైకులు ఢీ ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం

**గుండాల, మార్చి 10, ప్రభాతవార్త :** ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయి మరో వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లిన సంఘటన గుండాల మండలం పాచిల్ల గ్రామ రెవెన్యూ శివారులో చోటు చేసుకుంది. గుండాల మండలం వస్తా కొండూ రుమహేష్( 30) వస్తా కొండూరు నుంచి గుండాల వైపు వస్తుం డగా వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి శంకర్ వంగాలవైపు పాచిల్ల లో ఎదురెదురుగా బైకులు ఢీకొన్నాయి.

# తెలంగాణ మోడల్‌ను మోడీ ఆచరిస్తే దేశం అభివృద్ధి

## రాష్ట్రానికి అన్యాయం చేసింది బిఆర్ఎస్‌యే

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి



**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తెలంగాణ మోడల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆచరిస్తే దేశం శీఘ్రంగా అభివృద్ధి చెందుతోందని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి హితవు చెప్పారు. ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పదకొండు వేల కోట్లు 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠ శాలల నిర్మాణం కోసం పాలనా పరమైన అనుమతులు ఇచ్చారని వివరించారు. ఒక్కొక్క పాఠశాలకు 200 కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేస్తున్నారని, 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేసానతరని ఆయన తెలిపారు.4 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువు కునేలా పాఠశాలలు ఉండబోతున్నాయని మల్లు రవి తెలిపారు. కులం, మతం తో సంబంధం లేకుండా ఉన్నత చదువులు పేద వర్గాల ప్రజలకు దక్కే అవకాశం దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు విప్లవాత్మక నిర్ణయం చేశారని కొనియాడారు. ఒక్కొక్క పాఠశాలకు30 కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్ కి విడుదల చేసి పెట్టారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఎంపీలందరం అభినందిస్తున్నాం. తెలంగాణ మోడల్‌ను దేశంలో మోడీ తీసుకొస్తే దేశ ప్రజ లకు మేలు జరుగుతుంది. సామాజిక న్యాయం, సమా నత్వం వంటి మూల సూత్రాలను తెలంగాణలో అమలు చేసాం బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సిఎంరేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు, దానికి భిన్నంగా మాట్లాడటానికి కేటీఆర్ కి సిగ్గు ఉండాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని హోదాలో మోడీ హైదరాబాద్ వస్తే కేసీఆర్ కలవలేదు అని ఆయన ఆవేదన చెందారు. కేంద్రంతో సఖ్యతతో ఉండకుండా తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని ఆయన అన్నారు. కెసిఆర్, కేటీఆర్ వరి వేస్తే ఉరి రైతులను భయభ్రాంతులకు గురిచేశారని మల్లురవి దుయ్యబట్టారు. కేటీఆర్,కేసీఆర్ తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల విజ్ఞత, ఆత్మగౌరవాన్ని అవమాన పరిచినట్టు భావిస్తున్నానని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఏ రకంగా కేసీఆర్ స్థాయికి సరిపోరు అని ఆయన నిల దీశారు.



## రాజన్న సేవలో రవాణా మంత్రి పొన్నం

వేములవాడ, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఈవో వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించిన మంత్రి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులున్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దుష్ప్రచారాలను మానుకోవాలి : ఎంపి చామల కిరణ్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి భారతదేశం క్రికెట్ గెలవడం ఇష్టం లేదని దుష్ప్రచారం చేయడం మానుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు చెప్పారు. బాధ్యతగల కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డిని చూస్తుంటే, ఆయన సహచర ఎంపి బండి సంజయ్‌లా మాట్లాడుతూ, ప్రవర్తిస్తూ అదేవిధంగా మాట్లాడుతూ వారి బాటలో నడుస్తున్నట్టు కనబడుతున్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఆదివారం భారతదేశం కప్పు గెలిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ట్యాంక్‌బండ్‌పై కూడా చాలామంది యువత చేరి అక్కడ కూడా విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్న విషయాన్ని మనం చూశామని, ఐతే దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో శాంతిభద్రతలు అదుపు తప్పకుండా కంట్రోల్ చేయడానికి పోలీసులు తీసుకున్న చర్యను తప్పుపడుతూ కిషన్‌రెడ్డి భావోద్వేగాలు రెచ్చగొట్టడానికి పూనుకొన్నారని కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి క్రికెట్ గెలవడమే కాదు వచ్చే ఒలంపిక్ ఆటల్లో తెలంగాణతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల క్రీడాకారులు రాణించాలని వారికి శాస్త్రీయంగా కోచింగ్ ఇవ్వాలనే లక్ష్యంతో ఉందని ఆయన వివరించారు. కిషన్‌రెడ్డి అంటే మా ఎంపిలందరికీ చాలా గౌరవమన్నారు. ఆయన వక్రీకరణలను చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## ఎన్‌డిపిఎస్ కేసుల్లో శిక్షపడే వాటిలో ఎక్సైజ్ శాఖ ముందడుగు

### ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాహసన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఎన్‌డిపిఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ సైకో థెరపిక్ సబ్‌స్టాన్స్) కేసుల్లో కన్విక్షన్ రేటింగ్‌లో అధికంగా ఉందని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాహసన్ రెడ్డి అన్నారు. ఎన్‌డిపిఎస్ కేసుల్లో నింది తులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్న ఐదుగురు ఎక్సైజ్ అధికారులను నాంపల్లిలోని కార్యాలయంలో ఆయన అభినందించి వారికి క్యాష్ రివార్డులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుకున్న కేసులను పకడ్బందీగా పంచనామాలు, చార్జిషీట్‌ను వేసినప్పుడే శిక్షలు పడతాయని, అప్పుడే నేరస్తులకు నేరాలకు పాల్పడవద్దనే భయం పుట్టుకు వస్తుందన్నారు. ఈ క్యాష్ అవార్డులను అందు కున్న వారిలో కొత్తగూడెం డీటీఎఫ్ సీఐ కరంచంద్, కరీంనగర్ సీఐ కే. నాగేశ్వర్‌రావు, జగిత్యాల ఎస్‌హెచ్‌ఓ సర్వేశ్, అలేరు ఎస్‌హెచ్‌ఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్ సృజన ఉన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి ఉన్నారు.

## ఇంటర్ ఇంగ్లీష్ పేపర్-2కు 97 శాతం విద్యార్థులు హాజరు

### మాల్‌ప్రాక్టీస్ కేసులు నిల్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన సెకండియర్ ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకి ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాకుండా జరిగినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఈ నెల 5న మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కాగా.. 6న సెకండియర్ పరీ క్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకి రాష్ట్రంలో 97.09 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సెకండియర్ పరీక్షలకి 4,46,992 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,33,963 మంది హాజరయ్యారు. మరో 13,029 మంది(2.91శాతం) పరీక్షలకు హాజరు కాలేదు. సోమవారం జరిగిన పరీక్షలకి సెట్ సి పేపర్‌ను ఎంపిక చేశారు. ఇంటర్ బోర్డు నుంచి అబ్జర్వర్స్‌ను నిజామాబాద్, వరంగల్, సిరిసిల్ల, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాలకు పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

### పంజాగుట్టలో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు

## మాజీ డిసిపి రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు.. తీర్పు వాయిదా



**హైదరాబాద్, మార్చి 10, ప్రభాత వార్త:** కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులపై నమోదైన కేసుకు సంబంధించి హైకోర్టులో సోమవారం జరిగిన విచారణలో సుధీర్ఘంగా వాదనలు జరిగాయి. మాజీ డిసిపి రాధాకిషన్ రావు ముందస్తు బెయిల్‌పైనే ఈ వాదనలు జరగడం గమనార్హం. తమపై అక్రమంగా నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని హరీష్ రావుతో పాటు రాధా కిషన్ రావులు ఇప్పటికే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై ఓవైపు విచారణ సాగుతుండగానే ఇదే కేసుకు సంబంధించి రాధాకిషన్ రావు ముందస్తు బె యిల్‌పై అటు పిపి ఇటు డిఫెన్స్ న్యాయవాది మధ్య సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నాం వరకు వాడివేడిగా వాదనలు జరిగాయి. ఈ కేసులో రాధాకిషన్ రావుకు ముందస్తు బెయిల్ ఇవ్వరాదని పిపి వాదించారు. ఈ కేసులో రాధాకిషన్ రావుతో పాటు హరీష్ రావులు కుట్రదారులుగా ఆయన తెలిపారు. ఈ కేసులో రాధాకిషన్ రావును విచారించాల్సి వుందని ఆయన తెలిపారు. అయితే పిపి వాదనలతో డిఫెన్స్ న్యాయవాది విబేధించారు. ఈ కేసు కేవలం కుట్రతో కూడుకున్నదని, అవాస్తవాల ఆధారంగా నమోదయ్యిందని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనల విన్న తరువాత న్యాయమూర్తి రాధాకిషన్ రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును వా యిదా వేశారు. కాగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో గత ఏడాది మార్చి నెలలో నమోదైన కేసులో రాధాకిషన్ రావు పది నెలల పాటు జైల్లో వుండి ఇటీవలే బెయిల్‌పై విడుదలవడం తెలిసిందే. ఓవైపు ఆ కేసు విచారణలో వుండగానే తాజాగా మరో కేసు ఆయనపై నమోదవడం గమనార్హం.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను తక్షణమే పరిశీలించాలి

### రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలన్నారు. అర్హతగల లబ్ధిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలని, వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని హెచ్చరించారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీంతో సమయంతో పాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్ధిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుని ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారని, వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలన్నారు. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

## ఒకే గొడుగు కిందికి వ్యవసాయ సంస్థలు

### వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటి వరకూ వేర్వేరుగా ఉన్న వ్యవసాయ సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకు రానున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సంస్థల బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హైద రాబాద్ సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఏర్పడ్డ వ్యవసాయ సంస్థలు, కార్పోరేషన్లు, మారుతున్న రైతుల, ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి వాటిని నిర్వహించే విధంగా బాధ్యత తీసుకొంటేనే అవి మనుగడ సాగించగలవన్నారు. అదేవిధంగా ఒకే కార్యకలాపాల్ని నిర్వహించే సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాల్సి ఉందని తెలిపారు. తదనుగుణంగా సదరు సంస్థలన్నింటిని రానున్న నెలలలో వారు నిర్వహించే కార్యకలాపాల మీద మరియు సంస్థల ఆర్థికస్థితి గురించి నివేదిక అందిన వెంటనే ఆయా సంస్థల బలోపేతానికి లేదా విలీనానికి సంబంధించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
గత దశాబ్ద కాలంగా ఆడిట్ జరగని రూరల్ ఇరిగేషన్ కోపరేటివ్ సొసైటికి వచ్చే 15 రోజుల్లో ఆడిట్ చేయించి సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు అన్నిటినీ త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే నమోదు కాబడిన ఎఫ్‌పిఒల పటిష్టత కోసం, శిక్షణ కార్యక్రమలు రూపొందించాలన్నారు. ఆగ్రోస్ సంస్థ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ముందుకు తీసుకెళ్ళే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. రైతులకు మరింత సమర్ధవంతంగా సేవలు అందించడమే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### మెగా లోక్‌అదాలత్ ద్వారా 4,961 సైబర్ బాధితులకు

## రూ. 43.3 కోట్ల అందజేత

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మెగా లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరగాళ్ల బారినపడి భారీగా నగదు పోగొట్టుకున్న 4961 మంది బాధితులకు 43.3 కోట్ల రూపాయలను అందించినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.
గత ఏడాది ఫిబ్రవరి నెలలో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 21,722 మంది బాధితులకు 191.21 కోట్ల రూపాయలను అందించినట్లు ఆమె తెలిపారు. ఈసారి జరిగిన మెగా లోక్ అదాలత్‌లో సైబరాబాద్‌లో 1331 కేసులకు సంబంధించిన బాధితులకు 9.26 కోట్ల రూపాయలు, రాచకొండలో 747 కసులకు సంబంధించిన బాధితులకు 9.8 కోట్ల రూపాయలు, హైదరాబాద్‌లో 510 కేసులకు సంబంధించిన బాధితులకు 12.36 కోట్ల రూపాయలు, నిజామాబాద్‌లో 250 కేసులకు సంబంధించిన బాధితులకు 1.9 కోట్ల రూపాయలు, కొత్తగూడెంలో 210 కేసులకు సంబంధించిన బాధితులకు 50 లక్షల రూపాయలు, సంగారెడ్డిలో 163 కేసులకు సంబంధించిన బాధితులకు 75 లక్షల రూపాయలు అందజేసినట్లు ఆమె తెలిపారు.

## ఉమెన్ హెల్ప్‌లైన్ కాల్‌సెంటర్‌ను తనిఖీ చేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నడుస్తున్న ఉమెన్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్‌ను సోమవారం మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయల్ 181 ద్వారా కాల్ సెంటర్‌కు వచ్చిన కాల్‌ను మంత్రి స్వయంగా లిఫ్ట్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన భర్త తనను వేధిస్తున్నాడని, దేవర కొండ నుంచి కాల్ చేయగా వెంటనే స్పందించిన మంత్రి తగిన సాయం చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మీ వద్దకు చేరుకుని సాయం చేస్తారని ఆమె బాధితురాలికి భరోసా ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదును స్థానిక కాల్ సెంటర్ పంపి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.

## సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ వర్ణించారు. సోమవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ అభ్య ర్థులకు బీఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు సామాజిక కోణంపై మాట్లాడుతూ కులగణన చేసినా ఎస్సీ వర్గీకరణ చేపట్టినా, పార్టీ, ప్రభుత్వ, చట్టసభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పదవులు ఇచ్చినా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. మొదట వచ్చిన ఎమ్మెల్సీలలో బిసిలకు రెండు ఒక మైనార్టీకి ఇచ్చామని వివరించారు. తర్వాత రెండు రాజ్యసభ సీట్లు వస్తే ఒక సీటు యువ బిసి నేత అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చామని ఆయన తెలిపారు.
ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీలు అవకాశాలు వస్తే ఒక సీటు పొత్తు ధర్మంలో సిపిఐకి ఇచ్చాము. వారు కూడా అక్కడ బిసి అభ్యర్థి కి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మూడు ఎమ్మెల్సీల కోసం అవకాశం రావడంతో ఒకటి ఎస్టీ, మరొకటి ఎస్సీ మూడోది బిసి మహిళకు ఇచ్చామని చెప్పారు. ముఖ్య మంత్రిరెడ్డికి అవకాశంవస్తే పిసిసిగా నాకు ఒక బిసి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఏ అవకాశం వచ్చినా బిసిలకు ఎస్సీ, ఎస్టీలకు ప్రముఖ స్థానం ఇస్తూ కాంగ్రెస్ మంచి అవకాశాలు కల్పిస్తుంది. అందుకే దేశంలో ఎక్కడా లేని విదంగా కుల ఘనన చేసి 56 శాతం బిసిలు ఉన్నారని తేల్చి చెప్పాము. అసెంబ్లీ లో బిల్లు పెట్టి తీర్మానం చేసి దేశవ్యాప్తంగా బిసి కులఘనన అయ్యేలా పోరాటం చేస్తాం, సామాజిక న్యాయానికి తెలంగాణ ప్రభుత్వం రోల్‌మోడల్‌గా ఉంటుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉంటుందని ఆయన చెప్పారు.

## సిఎం సహా మంత్రులు, సలహాదారులు ఐటి చెల్లింపులు సొంతంగా చేయాలి

### ప్రభుత్వ ఖజానాపై భారం ఆపాలి

### ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహా మంత్రులు కేబినెట్ హోదా కలిగిన సలహాదారులు, కార్పొరేషన్ ఛైర్మన్ల ఆదాయపు పన్ను చెల్లింపు లను సర్కారు తక్షణం నిలిపి వేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఎవరి ఆదాయపు పన్నుల చెల్లింపులు వారే చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి సోమవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం సహా మంత్రులు, కేబినెట్ హోదా కలిగిన సలహాదారులు, కార్పొరేషన్ ఛైర్మన్లకు ప్రభుత్వం జీత భత్యాలతో పాటు ఇతర అనేకరకాల అలవె న్సులు ఇస్తోందని, అయితే వీటిపై వారు చెల్లిం చాల్సిన ఆదాయపపు పన్నును కూడా ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించడం జరుగు తోందని, ఇది సరైంది కాదని ఆయన తెలిపారు. దీనివల్ల ప్రజలపై భారం పడుతోం దని ఆయన వెల్లడిం చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిఎంకు సంబంధించి యేటా 15 లక్షల 39 111 రూపా యలను ఐటిగా సర్కారు చెల్లిస్తోందని, మంత్రులు సహా ఇతర ప్రముఖుల వివరాలు ఇవ్వడం లేదని, సమాచార హక్కు చట్టం కింద ఇది సరైన విధానం కాదని ఆయన తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో సిఎం సహా మంత్రులు, సలహాదారులు, కార్పొరేషన్ ఛైర్మర్లు తమ ఐటి చెల్లింపులను వారు స్వయంగా చేస్తుండగా తెలంగాణలో మాత్రం దీనికి భిన్నంగా వుందని, ఇది సరైంది కా దని తమ సంస్థ అనేకమార్లు ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన కరువైందని పద్మనాభ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ప్రస్తుత పరిస్థితుల్లో అయినా ఈ విషయంలో ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా చూడాల్సిన బాధ్యత సర్కారుపై వుందని ఆయన గుర్తు చేశారు. దీనిపై వెంటనే ఉత్తర్వులు జారీ చేసి సిఎం సహా మంత్రులు, సలహాదారులు, కార్పొరేషన్ ఛైర్మర్లు తమ ఐటి చెల్లింపులను వారు స్వయంగా జరిపే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

## పాసు పుస్తకాలతో పాత లేఔట్ల కబ్జా

### హైడ్రా ప్రజావాణికి 63 ఫిర్యాదులు

### స్వీకరించిన కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తండ్రులు తమ భూమి అమ్మగా.. తనయులు వచ్చి పాసు పుస్తకాలు తమ పేరిట సృష్టించుకుని పాత లేఔట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేసేస్తున్నారని హైడ్రాకు ఫిర్యాదులందాయి. సోమవారం బుద్ధభవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులు రాగా కమిషనర్ రంగనాథ్ వాటిని స్వీరించి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ముఖ్యంగా పాతలేఔట్ల ఆక్రమణలే ఎక్కువగా ఉన్నాయి. ఇందులో రహదారులు, పార్కులు కూడా ఉన్నాయని.. వీటిని కాపాడాలని పలువురు ఫిర్యాదులందజేశారు. అలాగే మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జా చేస్తున్నారని.. వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారుల నుంచి స్పందన ఉండటంలేదని వాపోయారు. తుర్కయాంజల్ చెరువులోకి వెళ్లే వాన నీటికి అడ్డంగా గోడ కట్టేయడంతో వరద మా కాలనీని ముంచెత్తుతోందని ఏవీనగర్2కు చెందిన నివాసితులు ఫిర్యాదు చేశారు. అలాగే ఘట్కేసర్ మండలం, ప్రతాప్ సింగారంలో మొత్తం 25.17 ఎకరాల్లో 390 ప్లాట్లతో 1989లో లే ఔట్ వేయగా.. అందులో 88 ప్లాట్లు కబ్జాకు గురయ్యాయి. మొత్తం 6.14 ఎకరాల భూమి తనదంటూ ధరణి ద్వారా పాసు పుస్తకాన్ని సృష్టించి కబ్జా చేశారంటూ.. ప్లాట్లు కోల్పోయిన వారు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అలాగే తండ్రి అమ్మగా అతని కుమారుడు ఇప్పుడు కబ్జాచేశారని.. రైతు బందు పథకం కింద డబ్బులు కూడా తీసుకున్నారని వాపోయారు. తాము ఫిర్యాదు చేయగా.. అధికారులు రైతుబందును వాపసు చేయాలని నిర్ణయించారని అయినా కబ్జా నుంచి వైదొలగడం లేదంటూ ఫిర్యాదు చేశారు. అలాగే మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్‌నగర్‌లో 1,200 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేస్తున్నారని.. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆ స్థలాన్ని కేటాయిస్తే మంచి క్రీడామైదానం సమకూరుతుందని దేవేందర్‌నగర్ కాలనీ వీకర్ సెక్షన్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాకు వినతి పత్రం అందజేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీలోని శ్రీరంగాపురంలోని 24వ వార్డులో 1,050 గజాల పార్కు స్థలాన్ని అక్కడి మాజీ ప్రజాప్రతినిధి కబ్జా చేశారని, శ్రీరంగాపురం కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అక్కడ 6 కాలనీలకు వెళ్లే దారిని కూడా కబ్జా చేయడంతో దారిలేకుండా పోయిందని వాపోయారు.




సోమవారం బుద్ధభవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

## మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** మహిళా సంఘాల బ్యాంకు రుణాలకు ప్రభుత్వం వడ్డీలు చెల్లించడం లేదని మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. పెరేడ్‌గ్రౌండ్‌లో మహిళా సభ విజయవంతం కావడంతో హరీశ్‌రావు కళ్లల్లో నిప్పులు పోసుకుంటూ అబద్ధాలు వల్లె వేస్తున్నారని విమర్శించారు. మీ ప్రభుత్వంలో మహిళలకు మీరేం చేయలేదనే విషయం మహిళలందరికీ తెలుసు. వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని, మహిళలు అప్పుల పాలవుతున్నారని, ఆగం అవుతున్నారని హరీశ్‌రావు ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. మీ పాలనలో మీ ఆడబిడ్డ కవిత ఒక్కరే ఎదిగారు. బతుకమ్మ వేడుకలు అయినా, బిసి ఉద్యమం అయినా, మహిళా ఉద్యమమైనా కవితే హైజాక్ చేస్తారు. కవిత తప్ప ఏ ఆడబిడ్డ ముందుకు రావద్దు అన్నదే బిఆర్‌ఎస్ లక్ష్యమన్నారు.
మీరు ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు రూ. 3,485 కోట్లు చెల్లించాల్సి ఉండగా, కేవలం 409 కోట్లు చెల్లించారని ఆమె గుర్తు చేశారు. హరీశ్‌రావు ఆర్థికమంత్రిగా చివరి మూడేళ్లలో మహిళా సంఘాల వడ్డీల కోసం నయా పైస చెల్లించలేదు. మహిళలకు మూడేళ్లు గుండు సున్నా పెట్టి పోయారని మంత్రి ఆరోపించారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా హరీశ్‌రావు వ్యవరిస్తున్నారన్నారు.
నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఆర్థిక చేయూత అందించి మహిళలను ఎన్నో వ్యాపారాల్లో ప్రోత్సహిస్తున్నా మన్నా రు. మహిళలకు ఏం చేయడం లేదని రెచ్చగొట్టడమే మీ పని మహిళల గురించి మీరెంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌వి కుమ్మక్కు రాజకీయాలు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలవి కుమ్మక్కు రాజకీయాలు బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో కుమ్మక్కు రాజకీయాలు స్పష్టం అయ్యాయి అన్నారు. కుమ్మక్కు రాజకీయాలతో బిఆర్ఎస్‌కు ఉన్న అవకాశాన్ని వదులు కుందన్నారు. అభ్యర్థినీ పెడితే ఫిరాయించిన ఎమ్మెల్యేల స్వరూపం బయట పడేది అన్నారు. అనర్హత కేసుకు బలం చేకూర్చేది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని పెడితే ఆ ఎమ్మెల్యేలు తమ వైపే ఉన్నారా లేదా అనేది తెలేది అన్నారు. ఎవరికి వారు సేఫ్ గేమ్ ఆడుతున్నారన్నారు. కమ్యూనిస్టులది తాకట్టు రాజకీయాలు అన్నారు. కాంగ్రెస్‌కు సిపిఐని తాకట్టు పెట్టారు అన్నారు. కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు ఏ రకంగా నడుస్తుంది అర్థం అయిపోయిందని అన్నారు.

## మొక్కజొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో సాగు చేసిన మొక్కజొన్నను కొనేందుకు సర్కారు సిద్ధమవుతోంది. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. వాటి ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. రాష్ట్రంలో యాసంగిలో సాగైన మొక్కజొన్న పంట త్వరలో చేతికి రానుండటంతో అధికారులు ఈ యేడు వాటి కొనుగోళ్లకు చర్యలు చేపట్టారు. ఈయేడు యాసంగిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 7.89 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. తద్వారా ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు, సగటున ఇప్పటి వరకు నమోదైన సాగు విస్తీర్ణం ప్రకారం 21 లక్షల 14 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనాలు ఉన్నాయి.
గత ఏడాది యాసంగిలో 6.45 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఈసారి అంతకంటే 1.44లక్షల ఎకరాలకు పైగా మొక్కజొన్నను సాగు చేసినట్లు వ్యవసాయశాఖ నివేదిక వెల్లడించింది. మొక్కజొన్న సాగులో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా 1,09,288 ఎకరాలతో అగ్రస్థానంలో ఉండగా, ఆ తరువాత వరుసగా నిర్మల్‌లో 1,05,041 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 1,02,321 ఎకరాల్లో సాగు చేశారు. ముందస్తుగా వేసిన కొన్ని ప్రాంతాల్లో మార్కెట్లకు వస్తున్న మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2,300 వరకు ధర పలుకుతుందని రైతులు చెబుతున్నారు.

## నేడు కొండపర్తిలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పర్యటన

### ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు, ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పర్యటన జిల్లాలో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలం ఎంపి డిఓలు, తహసీల్దార్లు, ఎంపిలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కెప్టెన్‌గా శుభమన్ గిల్!



శుభమన్ గిల్



బుమ్రా



రోహిత్ శర్మ



విరాట్ కోహ్లీ

## వన్డే, టెస్టు సారధ్యానికి రోహిత్ గుడ్ బై

## కేవలం ఆటగాడిగానే కొనసాగింపు

## ఇక టీమిండియాలో పెను మార్పులు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక మినీ వరల్డ్ కప్ ఛాంపియన్స్ ట్రోఫీని రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా గెలుచుకుంది. ఇక ఈ టోర్నీ తర్వాత భారత్ క్రికెట్‌లో పెను మార్పులు జరిగే అవకాశం ఉంది. టోర్నీ ముగిసిన తర్వాత వన్డే, టెస్టు జట్ల కెప్టెన్సీకి వీడ్కోలు పలికి కేవలం ఆటగాడిగానే రోహిత్ కొనసాగనున్నట్లు తెలుస్తోంది. రోహిత్ భారత్ క్రికెట్ చరిత్రలో విజయవంతమైన నాయకుల్లో ఒకడిగా పేరు తెచ్చుకున్నాడు. అన్ని ఐసిసి టోర్నీల్లో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లిన తొలి కెప్టెన్‌గా రోహిత్ ప్రపంచ రికార్డు సాధించాడు. మూడేళ్లలో నాలుగు ఐసిసి టోర్నీల్లో భారత్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లిన ఘనత రోహిత్ సొంతం. 2023 వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్, 2023 వన్డే ప్రపంచ కప్, 2024 టి20 ప్రపంచ కప్, ఇప్పుడు ఛాంపియన్స్ టోర్నీని కూడా కైవసం చేసుకుని చరిత్ర సృష్టించాడు. ఇక 2027 వన్డే ప్రపంచ కప్, వచ్చే వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ సీజన్ కోసం జట్టు సన్నాహకాల్లో భాగంగా రోహిత్ కెప్టెన్సీని వదులుకోనున్నట్లు సమాచారం. భవిష్యత్తు ప్రణాళికల గురించి తెలియజేయాలని ఇప్పటికే రోహిత్‌కు చెప్పడం జరిగిందని రిటైర్‌మెంట్ పూర్తిగా అతని నిర్ణయమని బిసిసిఐ వర్గాలు చెబుతున్నాయి.

ఐతే రోహిత్ కెప్టెన్సీని కొనసాగించాలనే చర్చ కూడా జరుగుతోందని తెలిపాయి. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత ఘోర పరాభవం తర్వాత జరిగిన సమీక్షలోనే రోహిత్ భవిష్యత్తుపై చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ విషయంలో మాత్రం మేనేజ్‌మెంట్ మార్పు వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే వరల్డ్‌కప్ నాటికి జట్టును సిద్ధం చేసుకునే విషయంపై ఇప్పటికే చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, ప్రధాన కోచ్ గంభీర్‌తో చర్చలు కూడా జరిగినట్లు పేర్కొన్నాయి. రోహిత్ కెప్టెన్‌గా వైదొలిగితే మాత్రం టీమ్ ఇండియా తదుపరి నాయకుడు ఎవరనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతానికి వైస్ కెప్టెన్‌గా ఉన్న శుభమన్ గిల్‌కే నాయకత్వ పగ్గాలు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా పోటీలో ఉన్నప్పటికీ ఫిట్‌నెస్ సమస్యలు, వయస్సు అడ్డంకిగా మారనున్నాయి.

అటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంశం కూడా చర్చకు రాగా అతడితో కూడా యాజమాన్యం మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే, కోహ్లీ భవిష్యత్తుకు ఇప్పట్లో ఢోకా లేనట్లే అనిపిస్తోందని బిసిసిఐ వర్గాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన నేపథ్యంలో సెంట్రల్ కాంట్రాక్ట్‌ల విషయంలోనూ బిసిసిఐ చర్యలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మూడు ఫార్మాట్లలో నాణ్యమైన క్రికెట్ ఆడే వారికి ఎ ప్లస్ గ్రేడ్‌ను బిసిసిఐ కేటాయిస్తుంది. ప్రస్తుతం ఎ ప్లస్ గ్రేడ్ జాబితాలో రోహిత్, విరాట్, బుమ్రా, జడేజాలు ఉన్నారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పేశారు. ఇప్పుడు వన్డేలకు కూడా వీరు రిటైర్‌మెంట్ ఇస్తే గ్రేడింగ్‌లో మార్పులు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అటు కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్‌ల గ్రేడ్లను పెంచే ఆలోచనలో బిసిసిఐ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సెంట్రల్ కాంట్రాక్టును పోగుట్టుకున్న శ్రేయస్ అయ్యర్ తిరిగి కాంట్రాక్టు పొందే అవకాశం ఉంది.



## ఆసియా ఛాంపియన్‌గా భారత్


### ఆతిధ్య ఇరాన్‌పై 32-25 తేడాతో గెలుపు

### మహిళా కబడ్డీ జట్టుకు ఐదోసారి టైటిల్

**న్యూఢిల్లీ:** ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత మహిళల కబడ్డీ జట్టు తమకు తిరుగులేదని మరోసారి నిరూపించుకుంది. ఇరాన్‌లో జరిగిన మహిళల ఆసియా కబడ్డీ ఆరో చాంపియన్‌షిప్‌లో టీమిండియా టైటిలును నిలబెట్టుకుంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత జరిగిన ఈ మెగా ఈవెంట్లో భారత జట్టు లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి సెమీఫైనల్‌కు చేరింది. సెమీఫైనల్లో, ఆ తర్వాత ఫైనల్లోనూ జైత్రయాత్ర కొనసాగించి ఐదోసారి ఆసియా చాంపియన్‌గా నిలిచింది. ఈ టైటిల్ పోరులో భారత జట్టు 32-25 పాయింట్లతో తేడాతో ఆతిథ్య ఇరాన్ జట్టును ఓడించింది. అంతకు ముందు సెమీఫైనల్లో భారత్ 56-18 పాయింట్ల తేడాతో నేపాల్ జట్టుపై ఘన విజయం అందుకుంది. లీగ్ దశలో తొలి మ్యాచ్‌లో టీమిండియా 64-23 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై, రెండో మ్యాచ్‌లో 76-21 పాయింట్లతో థాయ్‌లాండ్ జట్టుపై, మూడో మ్యాచ్‌లో 73-19 పాయింట్లతో మలేసియా జట్టుపై గెలుపొందాయి. మొత్తం ఏడు జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఎ లో భారత్, బంగ్లాదేశ్, మలేసియా, థాయ్‌లాండ్ జట్లు, గ్రూప్ బిలో ఇరాన్, ఇరాక్, నేపాల్ జట్లు ఉన్నాయి. గ్రూప్ బిలోని నాలుగో జట్టు చైనీస్ తైపీ చివరి నిమిషంలో ఈ టోర్నీ నుంచి వైదొలిగింది. ఆసియా చాంపియన్ షిప్ నెగ్గిన భారత జట్టుకు సోనాలి విష్ణు షింగేట్ కెప్టెన్‌గా, పుష్ప రాణా వైస్ కెప్టెన్‌గా వ్యవహ రించారు. జాతీయ చాంపియన్‌షిప్‌లో ఇండియన్ రైల్వేస్ తరఫున ఆడిన సోనాలి గోల్డెన్ రెయిడ్‌తో తన జట్టును విజేతగా నిలిపింది. పూజా కజిలా, నిధి శర్మ, పూజా నర్వాల్, ఆమ్రపాలి గలాండె, నేహాదక్ష్, సంజూదేవి, జ్యోతి ఠాకూర్, సాక్షి శర్మ, భావనదేవి, రీతూ మిగతా సభ్యులుగాఉన్నారు. కాగా 2005లో హైదరాబాద్‌లో తొలిసారి ఆసియా చాంపియన్‌షిప్ నిర్వహించగా, అందులో భారత జట్టు విజేతగా అవతరించింది. అనంతరం 2007లో టెహ్రాన్ (ఇరాన్)లో జరిగిన రెండో ఆసియా చాంపియన్‌షిప్‌లో, 2008లో మదురై (భారత్)లో జరిగిన మూడో ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత మహిళాజట్టు టైటిల్ నిలబెట్టుకుంది. 2008 తర్వాత ఎనిమిదేళ్లకు మళ్లీ ఆసియా చాంపియన్‌షిప్ జరిగింది.

ఇండియన్ వెల్స్ ఎటిపిలో..

## జోకోవిచ్‌కు చుక్కెదురు



**న్యూఢిల్లీ:** ఇండియన్ వెల్స్ ఎటిపి-1000 మాస్టర్స్ టోర్నమెంట్లో సెర్బియా టెన్నిస్‌స్టార్ నొవాక్ జొకోవిచ్‌కు చుక్కెదురైంది. 24 గ్రాండ్ స్లామ్‌లు గెలిచిన ప్రపంచ మాజీ నంబర్ వన్ జొకోవిచ్ ఈటోర్నీలో రెండో రౌండ్లోనే ఇంటిబాట పట్టాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో ఆరో సీడ్ జొకోవిచ్ 2-6, 6-3, 1-6తో లక్కీ లూజర్ బొటిక్ వాన్ డి జాండ్‌షుల్ప్ (నెదర్లాండ్స్) చేతిలో పరాజయం పాలయ్యాడు. వాస్తవానికి జాండ్‌షుల్ప్ క్వాలిఫయింగ్ దశలోనే ఓడిపోయాడు.

అయితే మెయిన్ డ్రాలో ఒక ప్లేయర్ వైదొలడగంతో క్వాలిఫయింగ్ ఓడిపోయిన మెరుగైన ర్యాంకర్ జాండ్‌షుల్ప్‌కు లక్కీ లూజర్ హోదాలో మెయిన్ డ్రాలో ఆడేఅవకాశం కల్పించారు. తొలి రౌండ్‌లో బై దక్కించుకున్న జొకోవిచ్ బరిలోకి దిగిన తొలి పోరులోనే నిష్క్రమించాడు. గతంలో ఐదుసార్లు ఈ టోర్నీలో చాంపియన్‌గా నిలిచిన జొకోవిచ్ ఈసారి అదే జోరు కనబర్చలేకపోయాడు. 37 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. తొలి సెట్లోనే జొకో 14 అనవసర తప్పిదాలకు పాల్పడడంతో తిరిగి కోలుకోలేకపోయాడు. జాండ్‌షుల్ప్ బేస్‌లైన్‌తో పాటు నెట్ గేమ్‌తో అదరగొడితే జొకో మ్యాచ్ ఆద్యాంతం తడబడ్డాడు. ఓవరాల్‌గా జాండ్‌షుల్ప్ 4 ఏస్లు సంధించగా, జొకో ఒక్క ఏస్ కూడా కొట్టలేకపోయాడు. నెదర్లాండ్స్ ప్లేయర్ 4 డబుల్ ఫాల్ట్స్ చేయగా, జొకో 3 డబుల్ ఫాల్ట్‌కు పాల్పడ్డాడు.

## టీమిండియాకు కాసుల వర్షం



### ఇతర జట్లకూ భారీ నగదు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో, టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ గెలుచుకుని చరిత్ర సృష్టించింది. దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించి మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2013 సంవత్సరం తర్వాత అంటే దాదాపు 12 ఏళ్లకు భారత జట్టు ఈ టోర్నమెంట్‌లో తొలిసారి టైటిల్ గెలుచుకుంది. ఈ విధంగా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత టీమిండియాకు ఎన్ని కోట్లు వచ్చాయి, రన్నరప్ న్యూజిలాండ్ ఎన్ని కోట్లతో స్వదేశానికి తిరిగి వెళ్లిందనేది సర్వత్రా ఆసక్తికరమైంది. పాకిస్తాన్, దుబాయ్‌లలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఐసిసి హైబ్రిడ్ మోడల్‌తోపాటు, ప్రైజ్ మనీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక ఫైనల్ మ్యాచ్‌లో టీం ఇండియా ఛాంపియన్స్ ఆఫ్ ఛాంపియన్‌గా నిలిచింది.

ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు 2.24 మిలియన్ యూఎస్ డాలర్లు అంటే దాదాపు 20 కోట్ల రూపాయల బహుమతిని పొందింది. అదే సమయంలో, టైటిల్ మ్యాచ్‌లో ఓడిపోయిన న్యూజిలాండ్ జట్టుకు 1.12 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు 10 కోట్ల రూపాయల బహుమతి లభించింది. ఇక సెమీ ఫైనల్స్‌లో ఓడిపోయిన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి జట్లకు 5 లక్షల 60 వేల అమెరికన్ డాలర్లు అంటే దాదాపు 4.8 కోట్ల రూపాయలు లభించాయి. ఈ రెండు జట్లు ఓటమి తర్వాత ఇంటికి వెళ్లిన సంగతి తెలిసిందే. అదే సమయంలో, గ్రూప్ దశ నుంచి నిష్క్రమించిన జట్లలో, ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు ఒక్కొక్కరికి రూ. 3 కోట్లు, ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1 కోటి చొప్పున అందాయి.

## టాప్స్‌లో టిజి, ఎపిల నుండి 13 మంది అథ్లెట్లకు చోటు



**న్యూఢిల్లీ:** టార్గెట్ ఒలింపిక్స్ పోడియం పథకం (టాప్స్)లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి 13మంది క్రీడాకారు లకు చోటు దక్కింది. కేంద్ర క్రీడాశాఖ ఆధ్వర్యంలో జరిగే టాప్స్‌లో కోర్ బృందంలో 42 మంది, పారాకోర్ గ్రూప్‌లో 52 మంది, డెవలప్‌మెంట్ గ్రూప్‌లో 112 మందికి మొత్తంగా 206 మంది ప్లేయర్లకు చోటు లభించింది. కోర్ గ్రూప్‌లోని క్రీడాకారులకు నెలకు రూ.50 వేలు, డెవలప్‌మెంట్ గ్రూప్ అథ్లెట్లకు నెలకు రూ.25 వేలు చొప్పున ఉపకార వేతనంగా అందనుంది. కోర్ గ్రూప్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి షట్లర్లు సింధు, సాత్విక్ సాయిరాజ్, పుల్లెల గాయత్రి, ఆర్చర్ ధీరజ్, బాక్సర్ నిఖత్ జరీన్, షూటర్ ఇషా సింగ్, టీటీ ప్లేయర్ శ్రీజ ఉన్నారు. డెవలప్‌మెంట్ గ్రూప్‌లో ఏపీనుంచి ఆర్చర్ జ్యోతిసురేఖ, స్ప్రింటర్ యర్రాజీజ్యోతి, పారా అథ్లెట్ రొంగలి రవి, తెలంగాణ తరఫున అథ్లెట్ నందిని, పారా అథ్లెట్ జీవాంజి దీప్తి, షూటర్ కెనాన్ చినాయ్‌లకు చోటు దక్కింది.

## ఆరంభ లాభాలు ఆవిరి




**ముంబై, మార్చి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫ్యూచర్స్ నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో ఇన్వెస్టర్లు ఆఖర్లో అమ్మకాలకు దిగారు. దీంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ 700 పాయింట్ల మేర పతనం కాగా, నిఫ్టీ 22,500 దిగువకు చేరింది. ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు సూచీలకు దన్నుగా నిలవగా, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను దిగువకు లాగాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. చివరికి సెన్సెక్స్ 217.41 పాయింట్లు నష్టపోయి 74,115.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 77.55 పాయింట్లు నష్టపోయి 22,474.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 38 పైసలు క్షీణించి రూ.87.33గా నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జొమాటో, ఎల్అండ్‌టి, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70.51 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2914 డాలర్ల వద్ద కొనసాగింది.

## 'ప్రమోద్ మిట్టల్' దివాలా

**ముంబై, మార్చి 10:** ఒకప్పుడు ఉక్కు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా ప్రమోద్ మిట్టల్‌కు గొప్ప పేరుండేది. విలాస వంతమైన జీవనశైలికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండే మిట్టల్, సుమారు రూ.24వేల కోట్ల అప్పు తీర్చలేక దివాలా తీశారు. ఒకప్పుడు తన కూతురి పెళ్లికి ఏకంగా రూ.550 కోట్లు ఖర్చు చేసి వార్తల్లో నిలిచిన ఆ వ్యక్తి ఎందుకు ఇంతలా దిగజారిపోయారు. అందుకు గల కారణాలను తెలుసుకుందాం. భారతీయ ఉక్కు దిగ్గజం, ప్రపంచంలోని అతిపెద్ద ఉక్కు మైనింగ్ కంపెనీ ఆర్సెలర్ మిట్టల్ చైర్మన్, దేశంలోని స్టీల్ పరిశ్రమలో ఎన్నో విజయాలు సాధించి 'స్టీల్ మాగ్నెట్'గా పేరు తెచ్చుకున్న లక్ష్మీ మిట్టల్ సోదరుడే ఈ ప్రమోద్ మిట్టల్. మైనింగ్,



మెటల్స్ రంగంలో లక్ష్మీ మిట్టల్ అత్యంత సంపన్నుల్లో ఒకరిగా కొనసాగుతుండగా, ప్రమోద్ అదృష్టం మరో మలుపు తిరిగింది. బిలియనీర్‌గా ఇస్పాత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్‌గా ప్రమోద్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని కొనసాగించారు. 2013లో తన కుమార్తె సృష్టి మిట్టల్ పెళ్లి కోసం రూ.550 కోట్లు వెచ్చించి వార్తల్లో నిలిచారు. స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరిగిన ఈ వివాహ కార్యక్రమంలో రుచికరమైన వంటకాలు, విస్తారమైన అలంకరణలు, హైప్రొఫైల్ అతిథులు పాల్గొన్నారు. బోస్నియా కోక్ ఉత్పత్తిదారు గ్లోబల్ ఇస్పాత్ కోక్స్నా ఇండస్ట్రీస్ లుకావాక్‌చేసిన అప్పులకు హామీదారుగా ప్రమోద్ మిట్టల్ పాత్ర ఉందని అధికారులు తెలిపారు. ఇది దాని ఆర్థిక బాధ్యతలను తీర్చడంలో విఫలమైంది. దాంతో ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఒకరిగా ఉన్న ప్రమోద్ ఆర్థిక సామ్రాజ్యం కుప్పకూలింది. మోసం ఆరోపణలపై 2019లో బోస్నియాలో తనను అరెస్టు చేశారు. రూ.24వేల కోట్లకుపైగా అప్పులతో ప్రమోద్ దివాలా తీసినట్లు 2020లో లండన్ కోర్టు ప్రకటించింది. తుజ్లాలోని కంటోనల్ కోర్టు జిఐకెఐఎల్ నష్టపరిహారంగా దాదాపు 11 మిలియన్ యూరోలను డిపాజిట్ చేయాలని ప్రమోద్‌ను ఆదేశించింది. దాంతో అతని ఆర్థిక కష్టాలు మరింత పెరిగాయి.

## ఎస్ఎంఇ ఐపిఒ నిబంధనలు కఠినతరం..




**న్యూఢిల్లీ, మార్చి 10:** స్టాక్ మార్కెట్లో నిధుల సమీకరణ కోసం క్యూ కడుతున్న స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎస్ఎంఇ) ఐపిఒలకు చెక్‌పెట్టేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నడం బిగించింది. పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది. లాభదాయకత, 20 శాతానికి మించని ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) వంటి పరిమితులను పెట్టింది. రిటైల్ ఇన్వెస్టర్ల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో సెబి ఈ నిబంధనలను తీసుకొచ్చింది. ఇటీవల కాలంలో ఎస్ఎంఇ ఐపిఒల్లో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఉత్సుకత చూపిస్తున్న వేళ సెబి ఈ నిబంధనలను కట్టుదిట్టం చేస్తూ తాజాగా ఓ నోటిఫికేషన్ విడుదలచేసింది. ఎస్ఎంఇ విభాగంలో ఏదైనా కంపెనీ ఐపిఒకు రావాలంటే గడిచిన మూడేళ్లలో కనీసం రెండేళ్లపాటు రూ.కోటి నిర్వహణ లాభాలను సాధించి ఉండాలి. ఈ ఐపిఒల్లో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా షేర్ హోల్డర్లు 20శాతానికి మించి వాటాను విక్రయించడానికి వీల్లేదు. ప్రస్తుత వాటాదారులెవరూ 50శాతానికి మించి వాటాను విక్రయించడానికి అవకాశంలేదు. కనీస వాటా పరిమితికి మించి అదనంగా ఉన్న షేర్ హోల్డింగ్‌కు లాక్-ఇన్ వ్యవధి ఉంటుంది. యేడాది తర్వాత అదనంగా ఉన్న వాటా, రెండేళ్ల తర్వాత మిగిలిన 50శాతం వాటా వదులుకోవడానికి వీలవుతుంది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు షేర్ల అలకేషన్‌కు సంబంధించి మెయిన్ బోర్డు ఐపిఒ నిబంధనలే ఎస్ఎంఇ ఐపిఒలకూ వర్తిస్తాయి. ఎస్ఎంఇ ఐపిఒల సబ్‌స్క్రిప్షన్‌కు కనీసం రెండు లాట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల ను సాధారణ కార్పొరేట్ అవసరాలు పేరు చెప్పి ఎడాపెడా వినియోగించుకోవడానికి లేదు. మొత్తం నిధుల్లో 15శాతం లేదా రూ.10కోట్లు మాత్రమే గరిష్టంగా వినియోగించుకోవడానికి వీలుంది. ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్స్, సంబంధిత పార్టీలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తీసుకున్న రుణాలకు ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను వినియోగించడానికివీల్లేదు. ఎస్ఎంఇ ఐపిఒలకు సంబంధించి ముసాయిదా పత్రాలను 21 రోజుల పాటు అందుబాటులో ఉంచాలి. పత్రికల్లో ప్రచురించాలి. డిహెచ్ఆర్‌పిని సులువుగా యాక్సెస్ చేసేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలి.

## మొబిక్విక్ సిస్టమ్స్ షేర్లు డీలా

**ముంబై, మార్చి 10:** గత ఏడాది ఐపీవోగా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టిన మొబిక్విక్‌సిస్టమ్స్ లిమిటెడ్ షేర్లు ప్రస్తుతం కొనసాగుతున్న మార్కెట్ అస్థిరతల్లో తమ ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి జారుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ కంపెనీ స్టాక్ ధర ఒక్కోటి రూ.285 వద్ద ఉండగా ఐపీవో తర్వాతి కాలంలో గరిష్ఠంగా రూ.698.30కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఒక్కసారి కంపెనీ షేర్ల లిస్టింగ్ రోజుకు వెళితే స్టాక్ ఒక్కోటి తొలిరోజున రూ.442 వద్ద అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. కానీ కొనసాగుతున్న మార్కెట్ కరెక్షన్ సమయంలో మొబిక్విక్ స్టాక్ బేర్స్ చేతిలో నలిగి పోతూ దాని లిస్టింగ్ ధర నుంచి దాదాపు 35 శాతం తక్కువ రేటు వద్ద మార్కెట్లో ట్రేడింగ్ చేస్తోంది. అలాగే స్టాక్ వారం రోజుల కిందట ఒక్కోటి తన జీవితకాల కనిష్ఠమైన రూ.261.30కి చేరుకున్న తర్వాత స్వల్ప రికవరీని నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత మార్కెట్లను పరిశీలిస్తే.. ఈ పతనం ఇంకెన్ని రోజులు ఉంటుందో అనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో కొనసాగుతోంది. రోజువారీ చార్టులో రూ.261 వద్ద స్టాక్ టెక్నికల్‌గా బలమైన మద్దతుతో కొంత బుల్లిష్‌గా కదులుతోందన్నారు. దీని ప్రకారం స్టాక్ ధర సమీప భవిష్యత్తులో రూ.334 స్థాయికి చేరుకోవచ్చని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వాస్తవానికి మొబిక్విక్ ఐపీవో ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ.265-279గా ఉన్న సంగతి తెలిసిందే.

## ఎపి ఒప్పందంతో టాటా పవర్ దూకుడు

**ముంబై, మార్చి 10:** టాటా గ్రూప్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ తాజాగా ఏపీ ప్రభుత్వంతో కీలక పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చు కున్న సంగతి తెలిసిందే. దీనికింద రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో సహకరించ డానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎంవోయూపై సంతకం చేసిందని వెల్లడించటంతో సోమవారం మార్కెట్లో టాటాపవర్ కంపెనీ లిమిటెడ్ షేర్లు 3శాతం మేర లాభపడ్డాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఒక్కోటి బీఎస్ఈలో 3శాతం పెరుగుదలను నమోదు చేయటంతో స్టాక్ ధర ఒక్కోటి రూ.362.85 స్థాయికి చేరుకుంది. అలాగే కంపెనీ మార్కెట్ విలువ రూ.1.14 లక్షల కోట్లకు చేరుకుంది. చార్టులలో ఈ స్టాక్ ఓవర్‌సోల్డ్ లేదా ఓవర్‌బాట్ చూపలేదు. గడచిన ఐదేళ్ల కాలంలో టాటా పవర్ స్టాక్ 807శాతం వృద్ధితో మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. అలాగే గడచిన రెండేళ్లలో స్టాక్ ధర 72శాతం పెరగగా, ఆరు నెలల కాలంలో మార్కెట్ల కరెక్షన్ కారణంగా 19 శాతం క్షీణతను నమోదు చేసింది. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న తాజా అగ్రిమెంట్ పరిశీలిస్తే, టాటా గ్రూప్ సంస్థ ఏపీప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా ఎనర్జీ స్టోరేజ్ పరిష్కారాలతో లేదా లేకుండా సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులతో సహా 7 గిగావాట్ల వరకు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి అవకాశాలను అన్వేషించాలని నిర్ణయించాయి. ఈ మెగా ప్రాజెక్టులో టాటా గ్రూప్ రూ.49 వేల కోట్లను పెట్టుబడిగా పెట్టాలని యోచిస్తోంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీనర్ ఎనర్జీ పాలసీ ప్రవేశపెట్టిన నేపథ్యంలో రాష్ట్రం 160 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పాలసీ ద్వారా మొత్తం రూ.10లక్షల కోట్లు పెట్టుబడులతో పాటు దాదాపు 7.5 లక్షల ఉద్యోగాలు సృష్టి ద్వారా రాష్ట్రానికి మేలు జరగనుంది. తాజా ఒప్పందం ప్రకారం టాటాలకు అవసరమైన పునరుత్పత్తి విద్యుత్ ప్రాజెక్టుల స్థలాల గుర్తింపు, ఫీజిబిలిటీ అధ్యయనాలు అభివృద్ధి పనులను చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టుల అభివృద్ధి క్రమంలో న్యూ అండ్ రీన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవసరమైన సహాయాన్ని అందించనుంది. ఇది స్థలాల గుర్తింపు, సైట్ సదుపాయాల ఏర్పాటు, విద్యుత్ అవకాసం నిర్మాణం వంటి సహాయ చర్యలకు బాధ్యత వహిస్తుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూర్చడంతో పాటు, స్థానిక సామర్థ్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపు, జీవనాధారాలను మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఇంత పెద్ద స్థాయి పునరుత్పత్తి విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి, భారతదేశంలోని పర్యావరణ నిబంధనలకి అనుగుణంగా సుస్థిరమైన, గ్రీన్ ఎనర్జీ వనరుల వినియోగాన్ని పెంచడం కోసం కీలకమైంది.




# వాణిజ్యం

## సుజ్లాన్ ఎనర్జీ ర్యాలీ

**ముంబై, మార్చి 10:** సుజ్లాన్ ఎనర్జీ పెట్టుబడిదారులకు ప్రస్తుతం మార్కెట్లో పెద్ద శుభవార్త వచ్చింది. వరుసగా 6వ రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్లలో సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లు లాభపడ్డాయి. ఈ క్రమంలో సోమవారం ఎన్ఎస్ఈలో స్టాక్ ధర ఒక్కోటి రూ.55.11 వద్ద ప్రారంభమై.. ఇంట్రాడేలో గరిష్ఠంగా రూ.56.69 రేటుకు చేరుకుంది. దీంతో గడచిన 6 ట్రేడింగ్ సెషన్లలో కంపెనీ షేర్లు 14 శాతం మేర లాభాన్ని నమోదు చేశాయి. నిపుణుల అంచనాప్రకారం టెక్నికల్‌గా కంపెనీ షేర్లు 52 రేటు వద్ద బలమైన మద్దతును కలిగి ఉన్నట్లు వెల్లడైంది. అలాగే 5860 స్థాయి వద్ద నిరోధాన్ని కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. టెక్నికల్ నిరోధాన్ని అధిగమిస్తే రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.70మార్కును చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే సపోర్ట్ జోన్ దిగువకు చేరుకుంటే స్టాక్ క్రాష్ కావొచ్చని వారు చెబుతున్నారు. బ్రోకరేజ్ సంస్థ ఇన్వెస్టెక్ రూ.70 స్టాక్ ధరతో స్టాక్‌పై కవరేజ్ ప్రారంభించిన తర్వాత సుజ్లాన్ షేర్లు ర్యాలీ చేయడం ప్రారంభించాయి. విండ్ ఎనర్జీ రంగంలో పునరుజ్జీవనం వల్ల సుజ్లాన్ ఎనర్జీ ప్రయోజనం పొందే అవకాశంఉందని ఇన్వెస్టెక్ విశ్లేషకులు విశ్వసిస్తున్నారు. కంపెనీ ఆర్డర్ బుక్ 5.5 బిజూకి చేరుకుంది మరియు దాని సరఫరా గొలుసు కూడా బాగా ఆప్టిమైజ్ చేయబడింది. సుజ్లాన్ కంపెనీ షేర్లు లాభపడటానికి అసలు కారణం కంపెనీ మూడోసారి జిందాల్ గ్రీన్ విండ్ సంస్థ నుంచి 204.75 మెగా వాట్లకు ఆర్డర్ పొందటమే. వాస్తవానికి ఈ సంస్థ జిందాల్ రెన్యూవబుల్స్‌కి అనుబంధ సంస్థ కావటం గమనార్హం. ఈ భాగస్వామ్యం ఇప్పుడు సుజ్లాన్ అతిపెద్ద వాణిజ్య అండ్ పారిశ్రామిక ఆర్డర్. దీంతో మొత్తం ఆర్డర్ 907.20 మెగావాట్లకు చేరుకుంది. ఇప్పటికే జిందాల్ కంపెనీ ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో కలిగి ఉన్న జిందాల్ స్టీల్ ప్లాంట్లకు అవసరమైన విద్యుత్ తయారీ కోసం రెండు ఆర్డర్లను సుజ్లాన్ దక్కించుకుంది. ప్రస్తుతం సుజ్లాన్ ఆర్డర్ బుక్ గమనిస్తే పెద్ద వాణిజ్యఅండ్ పారిశ్రామిక కస్టమర్లవాటా 59శాతంగా ఉండటం గమనార్హం. ఇది కంపెనీ చరిత్రలో అత్యధికంగా కంపెనీ ఒక ప్రకటనలోవెల్లడించింది. ప్రస్తుతం జిందాల్ కొత్త ఆర్డప్ పరిశీలిస్తే.. సుజ్లాన్ 65 అత్యాధునిక ఎస్144విండ్ టర్బైన్ జనరేటర్‌లను హైబ్రిడ్ లాటిస్ టవర్స్‌తో సరఫరా చేయనున్నట్లు వెల్లడైంది. ఇవి ఒక్కొక్కటి 3.15 ఎండబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంటాయి. ఉత్పత్తి చేయబడిన శక్తిని ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని ఉక్కు కర్మాగారాల్లో క్యాప్టివ్ వినియోగం కోసం ఉపయోగిస్తారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps